www.jagritiweekly.com
సంపుటి : 77 సంచిక : 26 పుటలు : 52

# జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు చైత్ర బహుళ అష్టమి
21-27 ఏప్రిల్ 2025
వెల : ₹20/-




# చరిత్ర చెక్కిన ప్రధానమంత్రి సంగ్రహాలయ

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# 'మహా సూర్య వందనం'

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులో వినూత్న కార్యక్రమం జరిగింది. ఇది గిన్నిస్ రికార్డుల పుస్తకంలోకి ఎక్కింది. 'యోగ– మహా సూర్య వందనం' పేరుతో 108 సూర్య నమస్కారాలు ఈ సందర్భంగా చేశారు. వీటిని రెండు గంటల వ్యవధిలో పూర్తి చేశారు. 20,000 మంది విద్యార్థులతో ఈ అద్భుత కార్యక్రమం జరిగింది. అరకు లోయ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారంతా గిరిజన విద్యార్థులే. పైగా వీరిలో 13,000 మంది బాలికలు కావడం విశేషం. లండన్ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ మేనేజర్ ఏలీస్ రెనాడ్ ఈ కార్యక్రమాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్‌కు అందుకు సంబంధించిన సర్టిఫికెట్ అంద చేశారు. తాను అరకు లోయలో ఉండి కార్యక్రమాన్ని వీక్షించానని, ఇది ప్రపంచంలోనే కొత్త రికార్డు అని ఏలీస్ వెల్లడించారు. అందుకు నిర్వాహకులకు, విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియచేస్తున్నానని చెప్పారు. సూర్య నమస్కార కార్యక్రమాన్ని గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రారంభించారు. జిల్లాలోని ఐదు మండలాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమం కోసం ఐదు నెలల పాటు, నిత్యం వేకువనే 4 గంటలకు లేచి సాధన చేశారు. యోగా ఉపయోగాలను కలెక్టర్ దినేశ్‌కుమార్ తెలియచేశారు. గతంలో తరచు వైద్యం అవసరమైన విద్యార్థులకు యోగా సాధన తరువాత మందుల అవసరం బాగా తగ్గిందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఇంత అద్భుతంగా నిర్వహించినందుకు అందరు అధ్యాపకులను కలెక్టర్ అభినందించారు. కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పతంజలి శ్రీనివాస్ సంప్రదాయ బద్ధంగా శంఖం ఊది కార్యక్రమం ప్రారంభించారు.



# జాగృతి చదువుదాం.. చదివిద్దాం..

**ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..**
**చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో**
**ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.**

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి చెల్లించడానికి ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఒక సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

## రండి..
## జాతీయభావాల వేదిక
## జాగృతి చందాదారులుగా
## చేరుదాం.. చేర్పిద్దాం!




సం.ర చందా మ్యాగ్జిన్ పోస్టు
వెల : రూ.1474/-
https://payit.cc/S32796

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను రిజిస్టర్డ్ పార్సిల్
(మ్యాగజైన్ పోస్టు) ద్వారా అందుకోవడానికి
పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ.850/-
+ మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ.624/-)

**విడి ప్రతి రూ.20/-**

**Jagriti Bank A/c details :**
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

వివరాలకు సంప్రదించండి సర్క్యులేషన్ మేనేజర్ : **040-2756 1453, 99599 97013**

jagritiweekly.com facebook.com Jagriti Telugu Weekly youtube.com/@Jagritity 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | **9959991304** |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

**బ్యాంకు ఖాతా వివరాలు**

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L


– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

**ప**శ్చిమ బెంగాల్ ఓ శాపగ్రస్థ రాష్ట్రం. ఏవో కొన్నేళ్లు తప్ప, బ్రిటిష్ ఇండియాలో, స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఆ రాష్ట్రం నిరంతరం రక్తపాతంతో, అల్లర్లతో కునారిల్లిపోతూనే ఉంది. 1946 నాటి కలకత్తా హత్యాకాండ, 1947 నాటి నవకాలి హత్యలు పునరావృతమవుతూనే ఉన్నాయి. వక్ఫ్ చట్ట సవరణకు నిరసన పేరుతో ప్రస్తుతం అక్కడ జరుగుతున్న అరాచకం దేశ విభజన నాటి ఘోరాలకు కొనసాగింపు మాత్రమే. అందులో జిన్నా మతోన్మాదం సుస్పష్టం. దీనిని సీపీఐ(ఎం), తృణమూల్ కాంగ్రెస్ పెంచి పోషించాయి. దాదాపు యాభయ్ ఏళ్లు రాష్ట్రాన్ని రావణకాష్టంలా మండించడంలో ఆ రెండు పార్టీలు సమాన పాత్ర వహించాయి. కమ్యూనిస్టుల హింసా అరాచకాల నుంచి విముక్తం కావడానికి బెంగాలీలు టీఎంసీని ఆశ్రయించారు. పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డామని త్వరలోనే అర్ధమయింది. జాతీయ భావాలకు నిలయమైన బెంగాల్‌ను దేశ వ్యతిరేక శక్తులతో, అసాంఘిక శక్తులతో, ముస్లిం మతోన్మాదులతో నింపివేసే పనికి ఆ రెండు పార్టీలూ, ముఖ్యమంత్రులూ పోటీ పడ్డారు. మమత వంటి ముఖ్యమంత్రినీ, ఆమె పాలననీ చూడవలసి రావడం ఈ తరం భారతీయుల దౌర్భాగ్యం. ప్రజాస్వామ్యం పేరుతో ఇలాంటి వాళ్లకి కూడా జనం పట్టం కట్టడం పెను విషాదం.

ఏప్రిల్ 11 నుంచి 14 వరకు వక్ఫ్ సవరణలకు నిరసన పేరుతో అట్టుడికినట్టు ఉడికిన ముర్షిదాబాద్ జిల్లా కాస్త సద్దు మణిగింది. కానీ కొన్ని గంటలు కూడా ఆలస్యం చేయకుండా ఏప్రిల్ 14న అదే నిరసన పేరుతో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు అల్లర్లు విస్తరించాయి. కోల్‌కటా శివార్లలోని భాన్‌గర్‌కు, 24 పరగణాల జిల్లాకు వ్యాపించాయి. అంటే దక్షిణ కోల్‌కటా కూడా భగ్గుమంది. ఐఎస్‌ఎఫ్ (ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్) అధ్యక్షుడు, భాన్‌గర్ నియోజక వర్గ శాసనసభ్యుడు నవాజ్ సిద్ధికి రెండో దశ అల్లర్ల పనిని స్వీకరించారు. వక్ఫ్ సవరణకు నిరసన పేరుతో ఐఎస్‌ఎఫ్ పార్టీ కార్యకర్తలు భాన్‌గర్ నుంచి సీల్దా బయలుదేరారు. రాళ్ల దాడులు చేస్తూ వీళ్లు ఊరేగింపు నిర్వహించారు. పోలీసు వాహనాలకు నిప్పుపెట్టారు. బసంతి జాతీయ రహదారి మీద తిష్ట వేసి, రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న

**శాలివాహన 1947 శ్రీ విశ్వావసు చైత్ర బహుళ అష్టమి**

## లోపలి పేజీలలో...




ముఖపత్ర కథనం

**చరిత్ర చెక్కిన ప్రధానమంత్రి సంగ్రహాలయ**

6లో

కథ

**ఎడబాటు**

– వెంకట శివకుమార్ కాకు



20లో

జాతీయం

**వంగభూమిలో వక్ఫ్ మంటలు**



24లో

# జాగృతి

## సంపాదకీయం

# బెంగాల్ దౌర్భాగ్యం

ఈ మూకలను వెళ్లమని చెప్పగానే హింసాకాండకు దిగారు. సీఆర్‌పీఎఫ్, యాంటీ రాయిట్స్ స్పెషలిస్టులను, రాపిడ్ యాక్షన్ ఫోర్సును వెంటనే రంగంలోకి దించవలసి వచ్చింది. వక్ఫ్‌కు నిరసనే కాకుండా మమత మీద ఆరోపణలు చేయడానికి సిద్దికి ఈ సందర్భాన్ని ఉపయోగించుకుంటున్నాడు. పాతికవేల మంది ఉపాధ్యాయులను కోర్టు ఉద్యోగాలను తొలగించిన విషయాన్ని మరుగు పరచడానికి మమతా బెనర్జీ వక్ఫ్ నిరసనలను ఉపయోగించుకుంటున్నదని సిద్దికి కొత్త ఆరోపణ చేశాడు. నిజమే కావచ్చు. మనుగడ కోసం మమత ఎంత నీచానికైనా సిద్ధపడతది.

వక్ఫ్ సవరణలకు నిరసన పేరుతో బెంగాల్ వేదికగా ముస్లిం మతోన్మాదశక్తులు ఐక్యమయ్యే ప్రయత్నం ఆరంభించాయి. ముర్షిదాబాద్‌ను నిన్నటి వరకు అల్లకల్లోలం చేసినది ఎస్‌డీపీఐ. తాజాగా అల్లర్లు ప్రారంభించినది ఐఎస్ఎఫ్. దీని అధ్యక్షుడే సిద్దికి. ఇతడు హుగ్లీ జిల్లా ఫర్‌ఫురా షరీఫ్ ప్రధాన మత గురువు. 2021లో ఈ పార్టీని స్థాపించి, భాన్‌గర్ నుంచి అసెంబ్లీకి వెళ్లాడు. కాంగ్రెస్, సీపీఎం కూటమి ఇతడిని అంటకాగినవే. కానీ మమతను, బీజేపీని ఇతడు ద్వేషిస్తాడు. ఈ పార్టీ ఉద్దేశం ప్రాంతీయవాదంతో కూడిన ముస్లింల ఉద్ధరణే. 2021 ఎన్నికల వేళ బాంబులతో పట్టుబడిన జైరుల్ ముల్లా ఈ పార్టీ కార్యకర్తే.

నకిలీ రైతు ఉద్యమాలతో ఆనాడు, వక్ఫ్ సవరణ వ్యతిరేకత ముసుగుతో ఇప్పుడు భారత వ్యతిరేక మూకలు, ముస్లిం మతోన్మాద శక్తులు ఏకమయ్యే ప్రయత్నాలు తీవ్రం చేశాయి. ఈ రెండింటికీ నడుమ అక్రమ సంబంధం బలంగానే ఉంది. కేరళలో నానా విధ్వంసం సృష్టించి, కేంద్రం దెబ్బకు కుదేలైన ఎస్‌డీపీఐ ఇప్పుడు బెంగాల్, బాంగ్లాదేశ్ సరిహద్దులలో వీరంగం వేస్తున్నది. దీనికి ఐఎస్ఎఫ్ జతకూడింది. ముర్షిదాబాద్ తరహా అల్లర్లు దేశమంతటా వ్యాపించే ప్రమాదం ఉందని కేంద్రం కూడా జాగ్రత్తలు తీసుకున్నది. హైదరాబాద్‌లో అసదుద్దీన్ ఒవైసీ సహా చాలా చోట్ల నిరసనలకు పథకాలు వేశారు. బెంగాల్ తాజా రక్తపాతాన్ని ఖండిస్తే బీజేపీకి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని కాబోలు, బెంగాల్ అరాచకాలకు వ్యతిరేకంగా దేశంలో ఒక్క రాజకీయ పార్టీ కూడా నోరు విప్పడం లేదు. భారత వ్యతిరేకతతో, హిందూ వ్యతిరేకతతో వ్యవహరిస్తున్న ముగ్గురు నలుగురు ముఖ్యమంత్రుల విషయంలో విపక్షాలు అనుసరిస్తున్న వైఖరి దేశానికే మహాద్రోహం.

30 శాతం ఓట్ల కోసం మమత చేస్తున్న విధ్వంసం మాటలకు అందేది కాదు. కోర్టులు గవర్నర్లను అదుపులో పెడతాయి. కొన్ని రాష్ట్రాల అరాచకాలను ఉమ్మడి జాబితా కాపు కాస్తుంది. ఏ రక్షణా లేనిది సాధారణ ప్రజలకే. పోలీసులే గాయపడుతున్న ఉదంతాలు పశ్చిమ బెంగాల్‌లో కోకొల్లలు. ఇక సాధారణ ప్రజల మాటేమిటి? వీరిని ఎవరు రక్షించాలి. సాక్షాత్తు ముఖ్యమంత్రే ముస్లిం మతోన్మాదులకు కొమ్ము కాస్తూ, కేంద్రంతో తేల్చుకోండని ప్రేరేపిస్తున్నది. మతోన్మాదులు వాహనాలపై ఊరేగుతూ వక్ఫ్ సవరణలు అమలు చేస్తే అంతు చూస్తామని బాహాటంగానే హెచ్చరిస్తున్నారు. షాహీన్‌బాగ్‌లాగే ఈ అల్లర్లలో పిల్లలను ఉపయోగించుకుంటున్నారు. హిందువులు వలస పోతున్నారు. అల్లర్లలో చనిపోతున్నదీ, తీవ్రంగా నష్టపోతున్నదీ కూడా హిందువులే. ఇప్పటికైనా అక్కడ ప్రజలు కూడా క్రియాశీలం కావాలి. కొంచెం కటువుగానే ఉన్నా, కళ్లు తెరవాలి. మమతను గద్దె మీద నుంచి విసిరి కొట్టడం అంటే అది బీజేపీకి అనుకూల చర్యగా చూడడం తగదు. అది బెంగాల్‌లో ప్రజాస్వామ్యానికి పునాదిరాయి వేయడమే. వందేమాతరం, జనగణమన వంటి జాతీయ గీతాలకు జన్మనిచ్చిన గడ్డ గౌరవాన్ని నిలబెట్టడమే. ★

21 ఏప్రిల్ 2025, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



40లో

కథ

**బ్లాక్ టీ**

–వెంకట మణి


దరహాసం




| | | |
|---|---|---|
| ఏలికల పాపాలు...అధికారులకు శాపాలు (తెలంగాణ) | - | 14 |
| మతపెద్దల ముసుగులో సంఘ విద్రోహశక్తులు (ఆంధ్రప్రదేశ్) | - | 16 |
| ఆ తాబేళ్లు... ఆ నేల... (ఆధ్యాత్మికం) | - | 18 |
| కార్టూన్ పోటీ ఫలితాలు–2025 | - | 22 |
| వ్యాఖ్యాన వాహిని (మహిళ) | - | 28 |
| ఓబన్న (గళమెత్తిన గతం) | - | 30 |
| యువ, మహిళ భారత్‌కు ఆర్థిక సాధికారతా 'ముద్ర'(రుణబంధం) | - | 32 |
| భారత్‌కు రాణా అప్పగింత.. (దౌత్య విజయం) | - | 34 |
| శరత్ 'కమల్'ను మరువగలమా! (క్రీడ) | - | 43 |
| జాక్, వీడికి చాలానే'క్రాక్!' (సినిమా) | - | 50 |

# చరిత్ర చెక్కిన ప్రధానమం

తీన్‌మూర్తి భవన్ దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున ఉంటుంది. సువిశాలమైన ప్రాంగణంలో, పచ్చని చెట్లు, గుబురుల మధ్య ఉండే ఈ భవనంలోనే 1964లో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ (ఎన్ఎంఎంఎల్)ని ప్రారంభించారు. ప్రథమ ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ జీవిత విశేషాలు, రాజకీయ జీవితం అధ్యయనం చేయడానికి అక్కడ అవకాశం ఉండేది. అందుకే ఇది నిరంతరం దేశదేశాల చరిత్రకారులతో, రాయబారులతో, దేశాధినేతలతో, మేధావులతో నిండి ఉండేది. పాత కట్టడాలను, ఆ మొత్తం ప్రాకారం స్వరూపాన్ని కాస్త కూడా మార్చకుండా, ఆ చరిత్రాత్మక భవంతి స్వరూపం చెక్కుచెదరనివ్వకుండా భారత ప్రధానులందరి గురించి అదే స్థలంలో అధ్యయనం చేసే అవకాశం ఇప్పుడు కల్పించారు. అదే ప్రధానమంత్రి సంగ్రహాలయ. ఆజాదీ కా అమృతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 14, 2022న భారత ప్రధాని ఈ అద్భుత చరిత్ర ఖజానాను జాతికి అంకితం చేశారు. ఇప్పుడు ఢిల్లీలో ఇదొక దర్శనీయ స్థలం. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ప్రధానమంత్రులందరి చరిత్రను, దేశానికి చేసిన సేవను కళ్లకు కట్టేదే ప్రధానమంత్రి సంగ్రహాలయ. ఏ పార్టీ ప్రధాని అయినా దేశానికి చేసిన సేవ





పరిచయ్ చాంబర్

# త్రి సంగ్రహాలయ

కొంత ఉండి తీరుతుంది. ఇది చెప్పడానికి ఉద్దేశించినదే పీఎం సంగ్రహాలయ. ఒక సమష్టి బాధ్యత ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఎలా పరిపుష్టం చేసుకున్నామో వెల్లడించే విజయగాథకు కూడా అద్దం పడుతుంది. మన ప్రధానులంతా వివిధ సామాజిక స్థాయి కుటుంబాల నుంచి వచ్చిన వారే. అయినా వారందరినీ మన ప్రజాస్వామ్య సౌధ ద్వారబంధాలు ఒకే రీతిలో  తెరుచుకుని స్వాగతించాయి. దేశ పురోగతి, సామాజిక సమరసత, ఆర్థిక సాధికారత, శాస్త్రసాంకేతిక రంగాలకు ఊతం వంటి అంశాల మీద ప్రధానులంతా తమవైన పాదముద్రలను వదిలి వెళ్లారు. ఆ ముద్రలే మన స్వాతంత్ర్యానికి నిజమైన అర్థం తీసుకువచ్చాయి.







**75** ఏళ్ల స్వతంత్ర భారత జైత్రయాత్రను ప్రధానమంత్రుల కోణం నుంచి ఆవిష్కరించేదే ప్రధానమంత్రి సంగ్రహాలయ. స్వరాజ్య సమరం తరువాత మనకు దక్కిన భూమి ఎలాంటిది! అదో బక్కచిక్కిన దేశం. బ్రిటిష్ వలస పాలకులు వదిలి పెట్టిన దుర్గంధంతో నిండి ఉన్నది. దానికే మనం దరం కలసి జీవం పోశాం. కరవు కాటకాల నుంచి మిగులు ఆహార ధాన్యాల వరకు ప్రయాణం సాగింది. ఇదంతా ఒక్కొక్క ప్రధాని, ఒక్కొక్క దశలో అకుంఠిత దీక్షతో సాధించినదే. ఆ ప్రస్థానాన్ని మనం నిరంతరం గమనించుకోవాలి. గతాన్ని అధ్యయనం చెయ్యి. అదే భవిష్యత్తును నిర్వచిస్తుంది అంటాడు చైనా తత్త్వవేత్త కన్ఫ్యూషియస్. పూర్వ ప్రభుత్వాల చరిత్రను చదివితే ఎలాంటి సవాళ్లు వస్తాయో ఊహించి, ఎదుర్కొనే సంసిద్ధత వస్తుందంటాడు థామస్ జఫర్సన్.

**నాడు తీన్‌మూర్తి భవన్, నేడు సంగ్రహాలయ**

ఇందుకు సరైన వేదిక తీన్‌మూర్తి ఎస్టేట్. తీన్‌మూర్తి మార్గ్‌లో ఉంది. ఢిల్లీలో ఉన్న ఈ చరిత్రాత్మక భవనమే స్వతంత్ర భారతదేశంలో ప్రథమ ప్రధాని జవాహర్ లాల్ నెహ్రూ నివాసం. దేశానికి ప్రధానమంత్రుల సేవల సంస్మరణ అన్న ఆలోచనకు అంకురం అక్కడే కనిపిస్తుంది. గతంలో నెహ్రూ లైబ్రరీ అండ్ మ్యూజియం అని పిలిచేవారు కూడా. నెహ్రూ మ్యూజియంను యథాతథంగా ఉంచారు. కానీ అవే వస్తువులను అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత ప్రతిభావంతంగా కనిపించే ఏర్పాట్లు చేశారు. తీన్‌మూర్తి చౌక్‌కు ఎదురుగా ఉండే తీన్‌మూర్తి భవన్ లేదా ఎస్టేట్‌లో ఇలాంటి ఒక అద్భుతమైన మ్యూజియంను ఏర్పాటు చేయాలని 2016 నాటి కేంద్ర ప్రభుత్వం యోచించింది. ఈ ప్రణాళిక మొత్తం వ్యయం రూ. 306 కోట్లు. రెండు భాగాలుగా ఉండే ఈ మ్యూజియంలో కొత్త భవనానికి ప్రేరణ నవభారతం సాధించిన అద్భుత పురోగతే. తీన్‌మూర్తి భవన్‌కు సమాంతరంగా వెనకే నిర్మించిన కొత్త భవనం కోసం, అసలు కొత్తగా చేపట్టిన ఏ నిర్మాణం కోసం ఒక్క చెట్టును కూడా బలి చేయలేదు. 2018 అక్టోబర్‌లో కొత్త మ్యూజియం నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఈ మొత్తం వైశాల్యం 15,619 చదరపు మీటర్లు.

మ్యూజియంకు టాగ్‌బిన్ రూపకల్పన చేసింది. ఇది గుర్గావ్ (ఢిల్లీ)కు చెందినదే. ఇంకొన్ని సంస్థల సహాయం కూడా ఈ పనిలో ఆ సంస్థ తీసుకుంది. ''ఈ మ్యూజియం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారయింది. తన్మయ పరిచే ప్రదర్శనలు, ప్రొజెక్షన్ మ్యాపింగ్, వర్చ్యువల్ రియాలిటీ, హెలికాప్టర్ రైడ్  వరకు అద్భుతమైన అనుభూతిని ఇస్తాయి" అన్నారు టాగ్‌బిన్ సీఈఓ, శాస్త్ర సాంకేతిక ప్రధాన సలహాదారు సౌరవ్ భైయిక్. మ్యూజియమ్స్ అండ్ ఎక్స్‌పో (ఎంయూఎస్ఈ) నిర్వహిస్తున్నది.

భారతీయులందరి ఆకాంక్ష ప్రధానమంత్రి సంగ్రహాలయ. అందుకే దీనికి ప్రజాస్వామ్య నిలయంగా పేరు వచ్చింది. స్వతంత్ర భారతదేశంలో ప్రధాని పదవి చేపట్టిన ప్రతివారు దేశాభివృద్ధికి ఎంతో సేవ చేశారు. కీలక పాత్ర పోషించారు. అందుకే ప్రతి ప్రధానమంత్రి సేవను గుర్తు చేస్తూ ఒక మ్యూజియం నిర్మించాలన్న యోచన ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీకి వచ్చింది. కొత్త మ్యూజియం భవనం నెహ్రూ మ్యూజియం ప్రాంగణంలోనే నిర్మించారు. ఈ నిర్ణయం తీసుకునే ముందు ఎంతో చర్చ జరిగింది. నెహ్రూ లైబ్రరీ అండ్ మ్యూజియం భవంతి ఏ మాత్రం ప్రాధాన్యం కోల్పోకుండా కొత్త భవనం




మేకింగ్ ఆఫ్ కానిస్టిట్యూషన్ రూమ్‌లో మోదీ

(బ్లాక్ 2) నిర్మించారు. ఇప్పుడు బ్లాక్ 1 (నెహ్రూ పాత నివాసం, తీన్‌మూర్తి భవన్) కొత్త బ్లాక్ (2) కలిపి ప్రధానమంత్రి సంగ్రహాలయ.



సంగ్రహాలయ కౌన్సిల్ చైర్మన్ నృపేంద్ర మిశ్రా

ఈ మ్యూజియంకు హృదయం అని చెప్పదగిన ఒక నిర్మాణం కొత్త భవనంలో ఉంది. కొన్ని చేతులు అశోక చక్రాన్ని మోస్తున్నట్టు ఉన్న నిర్మాణమది. అశోకచక్రం జాతీయ జెండా మధ్యన ఉంటుంది. ఇక ఆ చేతులన్నీ ఈ ప్రజాస్వామిక దేశం ఔన్నత్యాన్ని కాపాడుతున్న ప్రజానీకానివే. ఇదే మ్యూజియం చిహ్నం కూడా. ఇక్కడ ప్రదర్శించిన కొన్ని వేల ఫోటోలు, వందలాది న్యూస్‌రీళ్లు, ఇతర వస్తువులు రకరకాల మార్గాల ద్వారా సేకరించారు. ప్రసార భారతి, దూరదర్శన్, ఫిలిమ్స్ డివిజన్, సన్సద్ టీవీ, రక్షణ మంత్రిత్వ శాఖ, దేశ విదేశాలలోని మీడియా సంస్థలు, విదేశీ వ్యవహారాల శాఖ అధీనంలో ఉండే తోషాఖానా (బహుమతులు, జ్ఞాపికల విభాగం) వంటివి ఇందుకు సహకరించాయి. ప్రధానులకు విదేశాలలో ఇచ్చిన అనేక బహుమతులు, జ్ఞాపికలు ఇందులో ఉన్నాయి. మన గత ప్రధానులు ఉపయోగించుకున్న వ్యక్తిగత వస్తువులు, పుస్తకాలు కూడా ఇందులో కోకొల్లలు. నెహ్రూ పుస్తకప్రియుడు. పాత భవనంలో ఆయన పుస్తకాలు వేలల్లోనే కనిపిస్తాయి. హోలోగ్రామ్స్, వర్చ్యువల్ రియాలిటీ, అగ్మెంటెడ్ రియాలిటీ, మల్టీ టచ్, మల్టీ మీడియా, ఇంటరాక్టివ్ కియోస్క్‌లు, కంప్యూటర్ కియోస్క్ శిల్పాలు, స్మార్ట్‌ఫోన్ అప్లికేషన్స్, ఇంటరాక్టివ్ స్క్రీన్స్, ఎక్స్‌పెరిమెంటల్ ఇన్‌స్టాలేషన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పద్ధతులతో మన గతాన్ని రమణీయంగా, ప్రేరణ దాయకంగా కళ్లకు కట్టారు.

ప్రధానమంత్రి సంగ్రహాలయ నిర్మాణంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన సలహాలు, చెప్పిన మాటలు ప్రేరణాత్మకంగా నిలిచాయి. ఇంతటి సమున్నత ప్రణాళికలు అమలు చేస్తున్నప్పుడు సృజనకు, ఆకాంక్షకు ఎలాంటి లోటు ఉండరాదని ఆయన చెప్పారు. 'ఇది దేశ వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది కాబట్టి ప్రతి భారతీయుడు తాను కూడా అందులో భాగస్వామిని అన్న అనుభూతి పొందాలి' అని అన్నారని ప్రధానమంత్రి సంగ్రహాలయ కౌన్సిల్ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ఒక సందేశంలో చెప్పారు.

# 'మోదీ భజన కోసం అన్న వాళ్లే

ప్రధానమంత్రి సంగ్రహాలయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడుగా పనిచేశారు, ప్రఖ్యాత పత్రికా రచయిత డాక్టర్ ఎ. సూర్యప్రకాశ్. ప్రస్తుతం కౌన్సిల్ సభ్యుని హోదాలో ఉన్న సూర్యప్రకాశ్‌తో ఢిల్లీలో జరిపిన ముఖాముఖిలోని కొన్ని అంశాలు:

**నమస్తే. బీజేపీ ప్రభుత్వం ఏం చేసినా చరిత్ర కాషాయీకరణ వంటి మాటలు విపక్షాల నుంచి వెల్లువెత్తుతూ ఉంటాయి. సంగ్రహాలయ నిర్మాణం సమయంలో అలాంటి విమర్శలు ఎదుర్కొన్నారా?**

ప్రధానమంత్రి సంగ్రహాలయను తీన్‌మూర్తి ప్రాంగణంలో అంటే, నెహ్రూ మ్యూజియం అండ్ లైబ్రరీ ఆవరణలో ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన వచ్చినప్పుడు యథాప్రకారం మోదీ నిర్ణయం మీద విమర్శలు వెల్లువెత్తాయి. అది ప్రథమ ప్రధాని స్మారకార్థం ఏర్పాటు చేసినది కాబట్టి ఎవరూ తాకరాదన్నదే విమర్శకుల నిశ్చితాభిప్రాయం. ఇంకా విచిత్రంగా ఆ ప్రాంగణంలోనే అందరు ప్రధానుల చరిత్రలు వివరిస్తే, అది నెహ్రూ చరిత్రను, సేవలను చిన్న బుచ్చుతుందన్నంత వరకు వెళ్లారు విమర్శకులు. చాలామంది కాంగ్రెస్ ఎంపీలు ఇలాంటి అర్థం పర్థం లేని ఆరోపణలు చేశారు. పాత భవనాలను, నెహ్రూ స్మారక చిహ్నాలను ఏమీ కదల్చబోమని, అన్నీ యథాతథంగానే ఉంటాయని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు.

**తరువాత అయినా మోదీ సత్యనిష్ఠను గౌరవించారా?**

సంగ్రహాలయను జాతికి అంకితం చేసిన తరువాత విమర్శకుల నోళ్లు మూతపడినాయి. అంతకు ముందు అనేక అనుమానాలు వ్యక్తం



మోదీ జీవిత చిత్రాలు

చరిత్ర పట్ల భారతీయులకు కనీస స్పృహ లేదన్న అవమానకరమైన విమర్శకు సమాధానమే అన్నట్టు ఈ మ్యూజియంను రూపొందించారు. పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో చరిత్రకు కొత్త వైభవం తీసుకురావచ్చునని కూడా ఈ మ్యూజియం చూస్తే అనిపిస్తుంది. దేశ విభజనకు కాస్త ముందు లేదా భారత స్వాతంత్ర్యోద్యమ చివరి ఘట్టాల నుంచి ఈ 75 ఏళ్ల ప్రతి చారిత్రక సందర్భాన్ని ఈ మ్యూజియం అక్షరాలా కళ్లకు కట్టింది. ఈ మ్యూజియం గతాన్ని మాత్రమే మన ముందు సాక్షాత్కరింప చేస్తుందను కుంటే పొరపాటు. వర్తమాన భారత విరాడ్రూపం, భవిష్యత్తులో భారత్ ఎలా ఉండబోతున్నదో రేఖా మాత్రంగాను ఒక చిత్రణ కూడా ఇది కల్పిస్తుంది. అదే ఈ మ్యూజియం ఘనత. రెండు భవనాలలో కలిపి 14 గ్యాలరీలు ఉన్నాయి.

**సారథులు**

నెహ్రూ మ్యూజియం అండ్ మెమోరియల్ లైబ్రరీ సొసైటీకి ప్రధాని మోదీ అధ్యక్షుడు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉపాధ్యక్షులు.

ప్రధానమంత్రి సంగ్రహాలయ ప్రదర్శనలో ఉంచవలసిన చారిత్రక అంశాలపై నిర్ణయం తీసుకోవడానికి ఒక సంఘాన్ని నియమించారు (కంటెంట్ కమిటీ). ఇది రెండేళ్ల పాటు శ్రమించి, ఇందులో చరిత్రకు సంబంధించిన అంశాలను ఎంపిక చేసింది. సభ్యులు: ఎంజే అక్బర్ (ప్రముఖ జర్నలిస్ట్), ప్రసూన్ జోషి (గేయ రచయిత), ప్రొఫెసర్ కపిల్ కపూర్, వినయ్ సహస్రబుద్ధే (భారత సాంస్కృతిక సంబంధాల కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు) డాక్టర్. ఎ. సూర్యప్రకాశ్ (ప్రముఖ జర్నలిస్ట్).

ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్: చైర్మన్– నృపేన్ మిశ్రా, వైస్ చైర్మన్ డాక్టర్ ఎ. సూర్యప్రకాశ్.

**చారిత్రక ఘట్టాల పరంపర**

బ్రిటిష్ వలస వాసనలు వదిలించుకునే క్రమంలో వేసిన తొలి అడుగు మనదైన రాజ్యాంగ నిర్మాణం. స్వతంత్ర భారతదేశం ఎదుర్కొన్న ఒడుదుడుకులు, నేటి విజయాలు, రేపటి స్వప్నాలు ఇందులో దర్శనమిస్తాయి. చారిత్రక ప్రస్థానం ఒక్కటే కాదు, శాస్త్ర సాంకేతిక, రాజ్యాంగ పరిణామాలు కూడా ఇక్కడ కనిపిస్తాయి. వీటి మీద చక్కని సత్యనిష్ఠతో కూడిన వ్యాఖ్యానం కూడా వినిపిస్తుంది, కనిపిస్తుంది.

**ఇండియా ఎట్ ఇండిపెండెన్స్ విభాగం**

చారిత్రక గత తర్కాన్ని అనుసరించి ఇందులో వస్తు ప్రదర్శన సాగింది. లోపలికి ప్రవేశించిన తరువాత సంగ్రహాలయ నమూనాను చూసుకుని ఎడమకు తిరిగితే ఈ విభాగంలోకి ప్రవేశిస్తాం. ఆఖరి బ్రిటిష్ గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్ బాటన్ జూన్ 3, 1947న విభజన ప్రణాళికను (ఇదే మౌంట్‌బాటన్ పథకం) దృశ్యం ఇందులో ప్రదర్శించారు. అదే ఇండియన్ ఇండిపెండెన్స్ యాక్ట్ (1947)కు ఊపిరి పోసింది. పండిత్ నెహ్రూ, సర్దార్ పటేల్, జేబీ కృపలానీ (నాటి కాంగ్రెస్ అధ్యక్షుడు), సర్దార్ బల్దేవ్ సింగ్ (సిక్కుల ప్రతినిధి) ఒక వైపు, ముస్లిం లీగ్ నాయకులు జిన్నా, లియాఖత్ అలీ ఖాన్ ఒకవైపు, మౌంట్‌బాటన్, వీపీ మేనన్ తదితరులు ఇందులో కనిపిస్తారు. ఆ ఫోటోలో కనిపించే తొమ్మిది మంది ఈ దేశాన్ని భారత్– పాకిస్తాన్ అనే రెండు ముక్కలుగా విడదీశారు. అఖండ భారత్ నుదుట విభజన గీతను గీసిన క్షణాన్ని నమోదు చేసిన ఫోటో ఇది. ఇందులో కొన్ని ఫోటోలు మనం గతంలో చూసి ఉంటాం. కానీ చరిత్రను ఒక పద్ధతి ప్రకారం గమనిస్తున్న క్రమంలో వీటిని చూస్తాం, కాబట్టి మళ్లీ వాటిని ఆసక్తిగానే చూస్తాం. కొత్త అనుభూతినే పొందుతాం. విభజన అనే శరాఘాతం తరువాత తగిలిన గదాఘాతాలు శరణార్థుల వెల్లువ, గాంధీ హత్య. ఆ ఫోటోలూ ఇక్కడే కనిపిస్తాయి. 'లైఫ్' మాసపత్రిక ఫోటో జర్నలిస్ట్ మార్గరెట్ బౌర్కీ తీసిన శరణార్థులతో కిక్కిరిసిన రైలు ప్రయాణాలు, కాలినడక బాధల ఫోటోలు మనలని కాస్త కలవర పెడతాయి. ఇందులో బ్రిటిష్ ఇండియా కాలంలో దేశంలో


ఆర్ఎస్ఎస్ సర్‌సంఘచాలక్ మోహన్‌జీతో సంగ్రహాలయలో డా. ఎ.సూర్యప్రకాశ్

# భంగపడ్డారు'

చేసిన మాజీ ప్రధాని కుటుంబీకులు కూడా విమర్శించే సాహసం చేయలేదు. మోదీకి భజన చేయడానికే ఇదంతా అన్నవారూ లేకపోలేదు. కానీ చివరికి నెహ్రూ సేవను తక్కువ చేసి చూపించే ప్రయత్నం, చరిత్రలో నెహ్రూ స్థానాన్ని చిన్న బుచ్చే కుట్ర అన్న విమర్శ మరీ అర్థం లేనిదని వారే గుర్తించవలసి వచ్చింది. అప్పటి దాకా సాగిన నామమాత్రపు నిర్వహణ పోయి, సమర్థమైన నిర్వహణ వచ్చింది. కొద్దికాలం క్రితం అటకెక్కించిన కొన్ని వస్తువులు– ఫోటోలు, వార్తాపత్రికలు, స్మారక చిహ్నాలు– తిరిగి ప్రజల సందర్శనార్థం ఉంచారు.

**సంగ్రహాలయ బాధ్యత తరువాత మీకు కలిగిన అనుభూతి!**

ఇప్పుడు అది ఢిల్లీలోనే దర్శనీయ స్థలం. కానీ విపక్షాల విమర్శలు కొంచెం బాధించాయి. ఎందుకంటే నిజానికి అది కాంగ్రెస్ ప్రధానుల సంగ్రహాలయమే అవుతుంది. ఎందుకంటారా? ఒక్క వాజపేయి, మోదీ తప్ప మిగిలిన వారంతా కాంగ్రెస్ వారే. వారి జీవితంలో ఇంతవరకు జాతికి తెలియని కొన్ని అంశాలు కూడా ఇందులో పొందుపరిచారు. ఇది ప్రధాని మోదీకి చరిత్ర పట్ల ఉన్న గౌరవానికి నిదర్శనం.




బ్లాక్-1

# తీన్‌మూర్తి ప్రాంగణం



ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ లైబ్రరీ (పీఎంఎంఎల్) తీన్‌మూర్తి భవన ప్రాంగణంలో ఉంది. ఇది రాష్ట్రపతి భవన్‌కు దక్షిణ దిశలో ఉంది. ఈ భవనానికి రాబర్ట్ టోర్ రసెల్ రూపకల్పన చేసి 1929-30 ప్రాంతంలో నిర్మించాడు. ఎడ్విన్ ల్యూటెన్స్ ఇంపీరియల్ కేపిటల్ నిర్మాణంలో భాగంగానే దీనిని కూడా నిర్మించారు. ఇది బ్రిటిష్ ఇండియా సర్వ సైన్యాధ్యక్షుని నివాసంగా ఉపయోగించేవారు. 1948 ఆగస్ట్‌లో ఆఖరి శ్వేతజాతి భారత సర్వసైన్యాధ్యక్షుడు ఖాళీ చేసిన తరువాత ఇది ప్రథమ ప్రధాని నెహ్రూ అధికార నివాసంగా మారింది. మే 27,1964, అంటే తన మరణం వరకు నెహ్రూ ఇందులోనే (16 సంవత్సరాలు) నివసించారు. తరువాత ఈ భవంతిని నెహ్రూ స్మారక కేంద్రంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. నెహ్రూ 75వ జయంతికి  నవంబర్ 14, 1964లో నాటి భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తీన్‌మూర్తి భవంతిని జాతికి అంకితం చేసి, నెహ్రూ స్మారక మెమోరియల్‌ను ప్రారంభించారు. తరువాత 1990 వరకు ఇక్కడ అవసరాన్ని బట్టి, పెరిగిన పరిశోధకుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త నిర్మాణాలు చేపట్టారు.


**టికెట్ ధరలు:** **వారమంతా పీఎం సంగ్రహాలయ ఉదయం పది నుంచి సాయంత్రం ఆరు వరకు పని చేస్తుంది. ప్రవేశ రుసుము శని, ఆదివారాలలో రూ. 100/-. మిగిలిన రోజులలో రూ. 50/-. పిల్లలకు రూ. 40/- లోపల కొన్ని చాంబర్లలో ప్రవేశానికి రుసుము ఉంది. లైట్ అండ్ సౌండ్ షోలు రాత్రి 7.30 నుంచి, 8.45 వరకు ఉంటాయి.**



బ్లాక్-2



రాజ్యాంగపరిషత్ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్




లాల్ బహదూర్ శాస్త్రి ఆకాశవాణి ప్రసంగం



నెహ్రూ భౌతికకాయం



ఇందిర హత్యకు గురైన స్థలం



పీవీ గ్యాలరీ

వ్యవసాయం, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో కొన్ని గణాంకాలు చూడవచ్చు. తొలి స్వతంత్ర భారత ప్రధానిగా నెహ్రూ ఎర్రకోట నుంచి ఉపన్యాసం, ఆ కార్యక్రమానికి జనం వెల్లువెత్తడం వంటి చిత్రాలు, న్యూస్‌రీళ్లు కూడా ఇక్కడ కనిపిస్తాయి.

**రాజ్యాంగ దర్శనం**

మేకింగ్ ఆఫ్ కానిస్టిట్యూషన్ రూమ్ పేరుతో ఉన్న చోట రాజ్యాంగ పరిషత్ కార్యకలాపాలకు సంబంధించిన చిత్రాలు ఏర్పాటు చేశారు. భారత రాజ్యాంగ విశేషాలు, ఆదేశిక సూత్రాలు వంటివన్నీ కింది అంతస్తులో ఉంటాయి. కొత్తగా ఆడియో వీడియో పరిజ్ఞానంతో డాక్టర్ అంబేడ్కర్, రాజేంద్రప్రసాద్ వంటి వారి నిలువెత్తు చిత్రాలు అమర్చారు. రాజ్యాంగానికి జరిగిన 106 సవరణలు ఇక్కడ ఉన్నాయి. 42వ అధికరణం సవరణ వంటి కీలక ఘట్టాల పేపర్ క్లిప్పింగులు కూడా ఉంచారు.

**తోషాఖానా**

ఈ అంతస్తులోనే ప్రధానులకు వచ్చిన కానుకలను (తోషాఖానా) ప్రదర్శించారు. నెహ్రూ నుంచి మోదీ వరకు విదేశాలలో అందుకున్న కానుకలు ఇక్కడ కొన్ని చూస్తాం. ఇండోచైనా వార్ రూమ్ అప్పటి ఫోటోలు, పత్రాలు చూడవచ్చు. పై అంతస్తులో నెహ్రూ గ్యాలరీ ఉంది. అక్కడే ఆయన పుస్తకాలు, పడక గది, కొన్ని వ్యక్తిగత వస్తువులు ప్రదర్శించారు. ప్రథమ ప్రధాని నెహ్రూ, డాక్టర్ మన్‌మోహన్ సింగ్, అటల్ బిహారీ వాజపేయి, నరేంద్ర మోదీలకు ఇతర దేశాల పర్యటనలలో గౌరవార్థం ఇచ్చిన జ్ఞాపికలు, బహుమతులు ఇందులో ఉన్నాయి.

**పరిచయ్ చాంబర్**

రెండో భవనంలో ఏర్పాటు చేసిన పరిచయ్ చాంబర్‌లో ప్రధానులందరి– నెహ్రూ నుంచి నరేంద్రుడి వరకు క్లుప్త పరిచయాలు ఇచ్చారు. కేవలం నెల రోజులే ప్రధానిగా పని చేసి, పార్లమెంటుకు కూడా వెళ్లకుండా రాజీనామా ఇచ్చిన చౌధురి చరణ్‌సింగ్ మొదలు, మొత్తం అందరి ప్రధానుల చరిత్ర ఈ భవనంలో అద్భుతంగా ఆవిష్కరించారు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అని అనుకునే ఆస్కారమే లేదు. బ్లాక్ 1లో నెహ్రూ పరిచయం అయిపోయింది. ఇక్కడ లాల్ బహదూర్ శాస్త్రి నుంచి మోదీ వరకు చరిత్ర, సాధించిన విజయాలు నమోదు చేశారు. అత్యవసర పరిస్థితిని (1975) వివరించేందుకు ప్రత్యేక గ్యాలరీ కేటాయించారు. ఇందిర హత్యను కళ్లకు కడుతూ ఆనాటి ఆమె నివాసంలో జరిగిన ఆ సన్నివేశాన్ని ఇక్కడ చిత్రించారు. మొరార్జీ దేశాయ్, రాజీవ్‌గాంధీ, చంద్రశేఖర్, హెచ్‌డి దేవెగౌడ, ఐకే గుజ్రాల్, పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజపేయి, మన్మోహన్‌సింగ్, నరేంద్ర మోదీల వరకు ఇక్కడ వివరాలు కనిపిస్తాయి. వారి గొంతు, వారి హస్తాక్షరి, ఆలోచనలు కూడా మనం చూడవచ్చు. మోదీ జీవిత గాథను హెలిక్స్ పద్ధతిలో వివరించి, ప్రత్యేక ఆకర్షణ తెచ్చారు.

లాల్‌బహదూర్ శాస్త్రి నిరాడంబరత్వాన్ని చిరస్థాయిగా నిలిపే ప్రయత్నం ఇందులో జరిగింది. శాస్త్రీజీ గ్యాలరీలో ఒక రాట్నం కనిపిస్తుంది. అదేమిటో తెలుసా? ఆయన వివాహ వేళ అత్తమామలు ఏదైనా అడగమంటే, ఆ మహనీయుడు కేవలం ఒక చరఖా చాలునన్నారట. అత్తవారు అదే ఇచ్చారు. ఇప్పుడు దానిని మనం ఇక్కడ చూడవచ్చు. మొరార్జీ దేశాయ్ గుజరాత్‌లో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తూ గాంధీ పిలుపు మేరకు ఉద్యమంలో చేరారు. చరణ్‌సింగ్ జమిందారీ విధానానికి బద్ధ వ్యతిరేకి. ఆ అంశం మీద ఆయన రాసిన పుస్తకం ఇక్కడ కనిపిస్తుంది. చంద్రశేఖర్ కన్యాకుమారి నుంచి ఢిల్లీ వరకు 4,260 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. ఆ విషయం ఇక్కడ గుర్తు చేశారు. ఒక చాంబర్‌లో ప్రతి ప్రధాని ఎర్రకోట మీద నుంచి మాట్లాడుతున్న దృశ్యాలు అమర్చారు. ఒకరి తరువాత ఒకరు మన ముందు మాట్లాడుతున్నట్టే ఉంటుంది. నడవాల నిండా 1947 నుంచి నిన్నటి మొన్నటి వరకు సాధించిన విజయాలను గుర్తు చేసే ఫోటోలు ఉన్నాయి. పోలియో వ్యతిరేకోద్యమం, పోలియో



వాజపేయి కలం



భారతరత్న పతకం



చేతి గడియారం




సులోచనాలు

# ప్రత్యేకతలు

ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని:

- తొలినాడు రూపొందించిన రాజ్యాంగ ప్రతులలో ఒకటి ఇక్కడ ఉంది.
- మీ అభిమాన ప్రధానితో కలసి మీరు ఫోటో తీయించుకోవచ్చు.
- మీరు అభిమానించే ప్రధాని మీ పేరుతో రాసే లేఖను కూడా అందుకోవచ్చు.
- ఆగస్ట్ 15 నాడు ఎర్రకోట నుంచి ప్రధానులు చేసిన ప్రసంగాలు వినొచ్చు.
- నెహ్రూ, వాజపేయిల భారతరత్న పతకాలు చూడొచ్చు.
- నెహ్రూ సేకరించిన గ్రంథాలను చూడడం మంచి అనుభవం.
- నెహ్రూ, ఇందిర, మొరార్జీ, చరణ్‌సింగ్, వాజపేయి వ్యక్తిగత వస్తువులు కూడా ఉన్నాయి.



జయప్రకాశ్ నారాయణ్ జైలు (1975) డైరీ










రహిత భారతం, ఆర్యభట్ట ప్రయోగం, కలర్ టీవీ ఆవిష్కారణ, ఏసియన్ గేమ్స్, అణు పరీక్షలు... అన్నీ గుర్తు చేశారు.

టైమ్ మెషీన్ రూమ్ భారతదేశంలో వచ్చిన శాస్త్ర సాంకేతిక పరిణామాలను వివరిస్తుంది. తొమ్మిది లేజర్ ప్రొజెక్టర్లు, ట్రాన్స్‌పోర్టులు ప్రతి ప్రధాని కాలంలో జరిగిన పురోగతిని వివరిస్తాయి. భవిష్యకీ జల్‌కియా భవిష్యత్ భారతం ఎలా ఉండబోతున్నదో తెలియచేస్తుంది. హెలికాప్టర్‌లో కూర్చుని దర్శిస్తున్న అనుభూతి కలుగుతుంది. 6డి ఎఫెక్ట్ కలిగి ఉంటుంది. 3డి సినిమాలు చూస్తేనే మనం పొందే గాఢానుభూతి ఎలా ఉంటుందో తెలుసు. ఇక 6డి అనుభూతి మాటలకు అందేది కాదు. ఓడ మీద వెళుతుంటే సాగర కెరటాల ఆటు పోట్లు, హెలికాప్టర్‌లో వెళు తున్నట్టు కూడా మనకు అనుభూతి కలుగుతుంది. ఓడ కెరటాల మీద ఎగిరి పడినప్పుడు మన మీద చల్లటి తుంపర కూడా పడుతుంది.

ప్రధానమంత్రి సంగ్రహాలయాన్ని దర్శించిన తరువాత పారిస్‌లో సీయిన్ నది ఒడ్డున, లూవ్ రాజప్రాసాదం ప్రాంగణంలోని లూవ్ మ్యూజియం గుర్తుకు వస్తుంది. ఇది ప్రపంచంలోనే అరుదైన మ్యూజియం. పాశ్చాత్య చిత్రకళలో ప్రసిద్ధిగాంచిన ఎన్నో చిత్రాలతో పాటు మోనాలిసా వర్ణచిత్రం కూడా ఇక్కడే ఉంటుంది. అందులోకి వెళ్లిన అనుభూతి కలిగిందని కొందరు సందర్శకులు ఇప్పటికే వ్యాఖ్యానించారు. రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ లోని హెర్మిటేజ్ మ్యూజియం తరహాలో ఉన్నదని ఇంకొందరు అభిప్రాయపడ్డారు. ఇక్కడ ఆరు భవనాలలో దేశ చరిత్రను ప్రదర్శించారు. ప్రధాన మంత్రి సంగ్రహాలయంలో భారత ప్రధానుల జ్ఞాపకాలు, సాంకేతిక పరిజ్ఞానం మనకు అదే స్థాయి అనుభూతిని కలిగిస్తాయి.

**– న్యూఢిల్లీ నుంచి జాగృతి ప్రత్యేక ప్రతినిధులు**



# లవ్ జిహాద్ కేంద్రాలు.. బ్యూటీపార్లర్‌లు..!

**అసలు ఆడవాళ్లకు ఉద్దేశించిన బ్యూటీ పార్లర్‌లలో ముస్లిం కుర్రాళ్లు ఎందుకు పని చేస్తున్నారంటే, అదీ హిందువుల పేర్లు పెట్టుకొని ఎందుకు పనిచేస్తున్నారంటే అక్కడికి వచ్చే యువతులకు మాయ మాటలు చెప్పి, మభ్యపెట్టి, పెళ్లి చేసుకుంటా మని నమ్మించి, నికృష్టమైన 'లవ్‌జిహాద్' ను అమలు చేయడానికి, అలా పెళ్లి చేసుకున్న అమ్మాయిని అంగట్లో సరుకుగా అమ్మివేయడానికి. ఇవి ఎవరో ఊరూ పేరూ లేని దారినపోయే దానయ్య అంటున్న మాటలు కావు. సాక్షాత్తూ శ్రీకృష్ణ జన్మభూమి సంఘర్ష్ న్యాస్ అధ్యక్షుడు, కృష్ణ జన్మభూమి కేసులో కక్షిదారు పండిట్ దినేష్ శర్మ ఫలహారి అన్న మాటలు ఇవి. ఈ మేరకు ఆయన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ఒక లేఖ రాశారు. పరమ పవిత్రమైన మథుర, బృందావనంలో ముస్లిం కుర్రాళ్లు పనిచేస్తున్న బ్యూటీపార్లర్‌లను మూసివేయించాలని డిమాండ్ చేశారు.**

ఆ లేఖలో ఆయన "ఇది కేవలం కాకతాళీయం కాదు. మన హిందూ కుటుంబాలను ముక్కలు ముక్కలు చేసి మన ఆడపడుచులను లక్ష్యంగా భారీ నిధులతో జరుగుతున్న పెద్ద కుట్ర. ముస్లిం కుర్రాళ్లు హిందువుల ముసుగులో మణికట్టుకు కలవా, నుదుటన తిలకం పెట్టుకొని బ్యూటీపార్లర్‌లలో అమాయకులైన అమ్మాయిల నమ్మకాన్ని చూరగొంటున్నారు" అని తెలిపారు.

ఈ పార్లర్‌లు ప్రస్తుతం లవ్ జిహాద్ నియామ కాలకు హాట్‌స్పాట్‌లుగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. సరిగ్గా అక్కడే యువతులను భావోద్వేగ పరంగా వలలో వేసుకుంటారు. బలవంతంగా పెళ్లి చేసుకుంటారు. చాలా కేసుల్లో పెళ్లి ముసుగులో హిందూ అమ్మాయిలను నగరాలకు అక్రమంగా తరలించి అమ్మేస్తారు.

"వాళ్లు (హిందువుల ముసుగులో ముస్లిం కుర్రాళ్లు) ఫేషియల్, హెయిర్ కట్, స్కిన్ ట్రీట్‌మెంట్ అప్పుడు యువతులకు శారీరకంగా దగ్గరవుతారు. అక్కడి నుంచి మాయమాటలు చెప్పి మభ్యపెడతారు. ఒకసారి యువతి వలలో పడిన తర్వాత ఆమెకు తన కుటుంబంతో, సమాజంతో సంబంధాలు తెగి పోతాయి" అని అన్నారు. లవ్ జిహాద్‌ను రహస్యంగా నిర్వహించే యువకులకు ఇస్లాం సంస్థలు ఆర్థికంగా, అన్ని రకాలుగా మద్దతు ఇస్తున్నాయని ఆరోపించారు.

ఇదే విషయమై సంతుల సమాజంలో పేరొందిన రామ్ కీ దాసి సాధ్వీ యుగేశ్వరి దేవి మాట్లాడుతూ గతంలో స్కూళ్లు, కాలేజీల దగ్గర ఆడపిల్లలకు వలవేసే ముస్లిం కుర్రాళ్లు ప్రస్తుతం మహిళలు ఎంతో నమ్మకం పెట్టుకునే బ్యూటీ పార్లర్‌లలోకి చొరబడు తున్నారని హెచ్చరించారు.

"మనం మన ఆడపిల్లలకు స్కూలు బైట ముక్కూ ముఖం తెలియనివాళ్లతో మాట్లాడవద్దని చెప్పాము. కానీ ఇప్పుడు ఆ ప్రమాదం మనలో ఒకరు అవే ముసుగు వేసుకొని బ్యూటీపార్లర్‌లోకి చొరబడుతోంది. అక్కడి మహిళలతో ముచ్చట్లు పెడుతోంది" అని ఆమె అన్నారు.

ఇదే విషయమై పేరొందిన సంత్ మహా మండలేశ్వర్ రామ్‌దాస్ జీ మహారాజ్ హిందూ మహిళలు, బ్యూటీ పార్లర్ ఓనర్లకు బలమైన పిలుపు ఇస్తూ "సుందరీకరణ అవసరమైన పక్షంలో ఆ పనేదో సనాతన హిందువులు చేస్తారు. హిందువులకు సేవ చేయడానికి మాంసం తినే ముస్లిం కుర్రాళ్లను నియమించుకోవడంలో ఎలాంటి అర్థం లేదు. మనం మన ధర్మాన్ని కాపాడుకోవడానికి ఒక గీత గీసుకోవాలి. ముస్లిం కుర్రాళ్లు పనిచేసే బ్యూటీపార్లర్ లను బహిష్కరించండి. సుందరీకరణ ఏదో సొంతంగా ఇంటి దగ్గరే చేసుకోండి. లేదా మీకు తెలిసిన సనాతన హిందూ సుందరీకరణ వృత్తి నిపుణులను ఆశ్రయించండి" అని అన్నారు.

ఇదేదో ఒక ప్రాంతానికే పరిమితమై విషయం కాదని దేశవ్యాప్తంగా జరుగుతున్న కుట్రలో ఇది ఒక భాగమని ఫలహారి అన్నారు. "కేరళ నుంచి కాన్పూర్ వరకు ఒకటే తంతు.. నకిలీ గుర్తింపు, నకిలీ ప్రేమ, వెంటనే పెళ్లి చేసుకోవడం ఆ తర్వాత మాయమై పోవడం. కుటుంబాలు నిస్సహాయ స్థితిలో మిగిలి పోతున్నాయి. చాలా కేసుల్లో అమ్మాయిలు దిక్కూ మొక్కూ లేకుండా మిగిలిపోతున్నారు. వాళ్ల ముఖాన్ని మళ్లీ చూసేందుకు మనకు అవకాశం ఉండదు" అని ఆయన తెలిపారు.


**సంఘర్ష్ న్యాస్ డిమాండ్లు**

- బ్యూటీపార్లర్‌లు ముస్లిం యువకులను నియమించుకోవడంపై రాష్ట్ర స్థాయి దర్యాప్తు జరపాలి.
- తెలిసి కూడా ముస్లింలను పనిలో పెట్టుకుంటున్న పార్లర్ ఓనర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలి.
- బ్యూటీపార్లర్‌లలో పనిచేసి సిబ్బంది ఎవరూ ఏమిటీ వారు ఏ మతానికి చెందినవారు అనే వివరాలను తనిఖీ చేయాలి
- లవ్‌జిహాద్ ఘటనల వెనుక ఉన్న భారీ నెట్‌వర్క్‌ను ఛేదించడానికి దర్యాప్తు ఏజెన్సీలను బరిలోకి దించాలి.

ఈ ప్రమాదాలపై మథుర, బృందావనంలో హిందూ మహిళలను అప్రమత్తం చేయడం కోసమని పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమానికి సైతం ఫలహారి మద్దతుదారులు పిలుపునిచ్చారు.

ఈ ప్రాంతంలోని ధార్మిక, సామాజిక వర్గాల్లో ఆగ్రహం వెల్లువెత్తుతున్నప్పటికీ ఇప్పటివరకు జిల్లా యంత్రాంగంలో ఎలాంటి కదలిక కనిపించలేదు. శ్రీకృష్ణభగవానుడి జన్మస్థలమైన మథుర నగరం మహోన్నతమైన ఆధ్యాత్మిక విలువలకు నిలయమైంది. అలాంటి చోట హిందూ మహిళల పట్ల గౌరవాన్ని, వారికి భద్రతను నెలకొల్పాల్సిన ఆవశ్యకత ఉందని సాధువులు అన్నారు.


ఇదే విషయమై ఫలహారి మాట్లాడుతూ "హెయిర్ కట్‌తో మొదలైంది చివరకు నరకప్రాయమైన పీడ కలతో ముగుస్తుంది. సీఎం యోగి దీనిపై వెంటనే చర్య తీసుకోని పక్షంలో వృత్తి నిపుణుల ముసుగులో జరుగుతున్న కంటికి కనిపించని యుద్ధంలో మనం మరింత మంది ఆడపడుచులను కోల్పోవచ్చు" అని హెచ్చరించారు. ★



# ఏలికల పాపాలు... అధికారులకు శాపాలు

**భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రభుత్వం హయాంలో తీసుకున్న నిర్ణయాలు, నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అవలంబించిన ఒంటెత్తు పోకడలు ఇప్పుడు అందరినీ వెంటాడుతున్నాయి. మచ్చుకు కాళేశ్వరం ప్రాజెక్టునే తీసుకుంటే.. కేవలం కేసీఆర్ ఒక్కరు తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన ఆలోచనలు ఆయన పదవి నుంచి దిగిపోయిన తర్వాత అధికారులను వెంటాడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయని ప్రభుత్వం మారినప్పటి నుంచీ విచారణలు కొనసాగు తున్నాయి. ఏకంగా జ్యుడీషియల్ కమిషనే విచారణ సాగించింది. అనేక మందిని ప్రశ్నించింది. ఇదే అంశంలో ఇప్పుడు విజిలెన్స్ రిపోర్ట్ ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులను వణికిస్తోంది. ఆ విజిలెన్స్ రిపోర్ట్ మేరకు చర్యలు తీసుకుంటే ప్రభుత్వ విభాగంలోనే ప్రకంపనలు పుట్టే అవకాశం ఉందంటున్నారు. ఎందుకంటే ఆ స్థాయిలో అధికారులపై చర్యలకు విజిలెన్స్ విభాగం సిఫారసు చేసింది.**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగిన సంఘటనలో 39 మంది అధికారులపై చర్యలకు విజిలెన్స్ సిఫారసు చేసింది. వీరిలో ఎక్కువ మంది ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన వాళ్లే ఉన్నారు. అందుకే ఒకేసారి చర్యలు తీసుకుంటే.. ఆ శాఖపైనే తీవ్ర ప్రభావం పడే అవకాశం కనిపిస్తోంది. దీంతో, ఈ విజిలెన్స్ రిపోర్ట్‌పై ఏం చేయాలన్నదానిపై రాష్ట్ర ప్రభుత్వం తర్జన భర్జనలు పడుతోంది. మొత్తం ఈ 39 మందిలో 17 మందిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, 22 మందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ రిపోర్ట్‌లో సూచించారు. వీళ్లంతా కూడా గత ప్రభుత్వం నిర్ణయాల్లో తప్పుల వల్ల ఇరుక్కున్నవాళ్లే ఎక్కువ ఉన్నారట. అయితే, ఈ వ్యవహారంతో నేరుగా ప్రమేయం లేని వారికి ఉపశమనం కల్పించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందంటున్నారు. కమీషన్లకు ఆశపడి కావాలనే తప్పు చేసినవాళ్లపై మాత్రం కఠిన చర్యలకు వెనకాడరాదని సర్కారు ఆలోచిస్తోందట. అయితే, ఈ విజిలెన్స్ రిపోర్ట్‌పై మరోసారి సమీక్షించాలని ప్రభుత్వం నిర్ణయించింది.



జస్టిస్ చంద్రఘోష్

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది. ఆ నివేదిక ప్రకారం నీటి పారుదల శాఖలో కీలక పదవుల్లో ఉన్న 22 మంది పై ఒకేసారి చర్యలకు దిగితే ఆ శాఖ కుప్పకూలే పరిస్థితి ఉండడంతో ప్రభుత్వం అయోమయంలో పడింది. ఇప్పటికే సీనియర్ స్థాయిలో అధికారుల కొరతతో పెండింగ్ ప్రాజెక్టులు ముందుకు సాగడంలేదు. ఇలాంటి సమయంలో అంతమంది అధికారులపై చర్యలు తీసుకుంటే ఆ శాఖ మొత్తం స్తంభించిపోయే ప్రమాదం ఉందని ప్రభుత్వం భావిస్తోంది.

కాగా, చర్యలకు విజిలెన్స్ సిఫార్సు చేసిన అధికారుల్లో ఎక్కువ మంది గత సర్కారు చేసిన తప్పుల వల్ల ఇరుకున్నవాళ్లే ఉన్నారు. తప్పని తెలిసినా పైనుంచి వచ్చిన ఆదేశాలను పాటించామని, ఇందుకు తమను శిక్షించవద్దంటూ కొందరు ఆఫీసర్లు ఇప్పటికే ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. దీంతో మేడిగడ్డ ఘటనలో నేరుగా ప్రమేయం లేని అధికారులకు ఉపశమనం కల్పించే ఆలోచనలో రాష్ట్ర సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. నేరుగా సంబంధం ఉన్న అధికారులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేది లేదని ప్రభుత్వం ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చింది. ఈ క్రమంలోనే నివేదికపై విజిలెన్స్ అధికారులతో మరోసారి సమీక్ష నిర్వహించాలని భావిస్తున్నట్లు నీటిపారుదల శాఖ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కాంట్రాక్టర్ల కమీషన్ల కోసం, నాటి పెద్దల మెప్పు కోసం కావాలని తప్పులు చేసిందెవరు? తమ తప్పు లేకున్నా ఇరుక్కున్నవాళ్లు ఎవరు అనేది తేల్చాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం.

2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ కుంగిన తర్వాత నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్.ఏ), విజిలెన్స్ విభాగం విచారణకు ప్రస్తుత ప్రభుత్వం ఆదేశించిన సంగతి తెలిసిందే. డిపార్ట్‌మెంట్‌లోని రిటైర్డ్ ఈఎన్‌సీలు, ఈఎన్‌సీలు, సీనియర్ ఇంజనీర్లు,

అకౌంట్స్ ఆఫీసర్లను విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ పలు దఫాలుగా విచారించింది. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంతో పాటు క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ వ్యవహారాలు చూసిన అధికారులను పిలిచి, వారి నుంచి స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది.


బ్యారేజీలో తొలినాళ్లలోనే సీపేజీలు ఏర్పడినా నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పనులు కాకముందే నిర్మాణ సంస్థకు కంప్లీషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం, బ్యాంక్ గ్యారంటీలను రిలీజ్ చేయడం వంటి ఘటనలపై 39 మంది అధికారులపై విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ అభియోగాలు మోపింది. వీరిలో నలుగురు రిటైర్డ్ ఈఎన్‌సీలు, ఇద్దరు రిటైర్డ్ క్వాలిటీ కంట్రోల్ సీఈలు, ముగ్గురు సీఈలు, ఒక డిప్యూటీ సీఈ, ఇద్దరు ఎస్ఈలు, ఒక రిటైర్డ్ ఈఈ, ఇద్దరు ఈఈలు, ఒక వర్క్స్ అకౌంట్స్ డైరెక్టర్ ఉన్నారు. వీరితోపాటు ఒక రిటైర్డ్ డిప్యూటీ సీఈ, ఒక రిటైర్డ్ ఎస్ఈ, ఒక ఎస్ఈ, ఒక డిప్యూటీ ఎస్ఈ, ఆరుగురు డీఈఈలు, 11 మంది ఏఈఈలు, ఒక డివిజనల్ అకౌంట్స్‌ఆఫీసర్ ఉన్నారు. అభియోగాలు ఎదుర్కొంటున్న 39 మందిలో ప్రస్తుతం 29 మంది సర్వీసులో ఉన్నారు. వీరిలో కొందరు మరికొన్ని నెలల్లో పదవీ విరమణ చేయబోతున్నారు. పదవీ విరమణ చేసిన వారిపై పెన్షన్ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవాలని కూడా విజిలెన్స్ సూచించింది. విజిలెన్స్ నివేదికలో కొందరు సీనియర్ అధికారుల పేర్లు బయటకు రావడంతో వారు ఆవేదన చెందుతున్నారు. ఇన్నాళ్లూ ఎలాంటి రిమార్క్ లేకుండా పనిచేశామని, తాము ఎలాంటి తప్పు చేయకున్నా నాటి ప్రభుత్వ పెద్దల పుణ్యమా అని తమ కెరీర్ పై మచ్చపడిందని వాపోతున్నారు. అప్పటి ప్రభుత్వం చెప్పినట్టు.. ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించడం తప్ప తాము ఏ తప్పూ చేయలేదని అంటున్నారు.

విజిలెన్స్ నివేదికపై ప్రభుత్వం పునః సమీక్ష చేయాలని యోచిస్తున్న నేపథ్యంలో.. కాళేశ్వరం జ్యుడీషియల్ కమిషన్ రిపోర్టు ఆలస్యం అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పటికే 110 మంది దాకా అధికారులను విచారించిన అకౌంట్స్ నేతృత్వంలోని జ్యుడీషియల్ కమిషన్..,నివేదికకు తుదిమెరుగులు దిద్దుతోంది. అధికారుల స్టేట్‌మెంటు వారు సమర్పించిన అఫిడవిట్లు, డాక్యుమెంట్ల ఆధారంగా పలువురు అధికారులపై చర్యలకు ఉపక్రమించేలా నివేదికను దాదాపు ఖరారు చేసింది. షెడ్యూల్ ప్రకారం ఈ నెలాఖరుకే కమిషనఽ ప్రభుత్వానికి నివేదిక సమర్పించాల్సి ఉంది. కానీ.. ప్రభుత్వం మాత్రం విజిలెన్స్? రిపోర్టుపై ఏదో ఒకటి తేల్చాకే కమిషన్? రిపోర్టుపై ముందుకు వెళ్లాలని భావిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

ఈ క్రమంలోనే కాళేశ్వరం కమిషన్ నివేదికను కొన్ని రోజులపాటు నిలిపివేయాలన్న (హోల్డ్) యోచనలో ఉన్నట్టు సమాచారం. దీంతో కమిషన్ గడువును మరో నెల పాటు పొడిగించనున్నట్టు తెలుస్తోంది. కమిషన్ చైర్మన్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ మరోమారు హైదరాబాద్‌కు వచ్చి విచారణకు సంబంధించిన అంశాలను చక్కపెట్టాలని యోచిస్తున్నారు. ప్రజాప్రతినిధులను పిలవాలా? వద్దా? అన్నదానిపై ఇంకా ఎలాంటి నిర్ణయానికి రాలేదని చర్చ జరుగుతున్నది. వీటన్నింటి నేపథ్యంలోనే ప్రభుత్వానికి కమిషన్? నివేదిక మేలో అందుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**సుజాత గోపగోని**

**6302164068, సీనియర్ జర్నలిస్ట్**




# అయోధ్య శ్రీరామ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో తెలుగు ఖ్యాతి


సత్యకాశీ భార్గవ


కృష్ణ ఎస్ రామ

**రా**మాయణం, రామకథల ఆధారంగా నిర్మించిన డాక్యుమెంటరీలతో అయోధ్యలో అపురూప చలన చిత్రోత్సవం నిర్వహించారు. శ్రీరామ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్-2025 పేరుతో నిర్వహించిన ఈ చలనచిత్రోత్సవంలో మన తెలుగువారు నిర్మించిన రెండు చిత్రాలకు నాలుగు పురస్కారాలు లభించాయి. అంతర్జాతీయ స్థాయిలో ఈ చలనచిత్రోత్సవం జరిగింది.

ఇందులో తెలుగు రచయిత, దర్శకుడు సత్యకాశీ భార్గవ శ్రీరాముడిపై రచించి, నిర్మించిన రెండు రామ చిత్రాలు నాలుగు పురస్కారాలను సొంతం చేసుకున్నాయి. ఈ సందర్భంగా సత్యకాశీ భార్గవ మాట్లాడుతూ తమ డాక్యుమెంటరీ చిత్రాలకు నాలుగు పురస్కారాలు రావడం చాలా ఆనందదాయకమని అన్నారు. తనకే కాదు, ఈ వార్త ప్రతీ రామ భక్తుడిని పులకరింప చేస్తుందని అన్నారు. ఇందులో ఒకటి-'శ్రీమాన్ రామ' ఏనిమేషన్. మరొకటి 'రామ అయోధ్య'. భారతీయ సినిమా చరిత్రలో పూర్తిగా అయోధ్యలో, రాముడిపై తీసిన మొట్టమొదటి డాక్యుమెంటరీ చిత్రంగా ఇది ఘనత పొందింది.

రామ అయోధ్య ఫిల్మ్ 2024 ఏప్రిల్ 17న ఆహా తెలుగు ఓటిటిలో విడుదలై ప్రేక్షకాదరణ సంపాదించింది. శ్రీమాన్ రామ దూరదర్శన్ జాతీయ టీవీలో 2024లో విడుదలై ఇప్పటికీ కొనసాగుతూ నెంబర్-1 టీవీ షోగా రికార్డు సృష్టించింది.

**పురస్కారాలు**

1) ఉత్తమ దర్శకుడు (ఏనిమేషన్)-సత్యకాశీ భార్గవ (శ్రీమాన్ రామ)
2) ఉత్తమ కార్టూన్ ఏనిమేషన్ ఫిల్మ్ -శ్రీమాన్ రామ
3) బెస్ట్ మైథలాజికల్ డాక్యుమెంటరీ చిత్ర దర్శకుడు-కృష్ణ ఎస్ రామ (రామ అయోధ్య)
4) ఉత్తమ సాంస్కృతిక కథనం -సత్యకాశీ భార్గవ (రామ అయోధ్య) ★

ఆంధ్రప్రదేశ్‌లో ఫాస్టర్లు, ముస్లిం నాయకుల ముసుగులో సంఘ విద్రోహశక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం హిందూ సమాజంపై నిందలు వేసి క్రోధాన్ని వెళ్లగక్కుతున్నారు. భౌతిక దాడులు చేస్తామని, ఊచకోత కోస్తామని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తున్నట్లు నటిస్తూ ధ్వంస రచనకు పూనుకున్నట్లు ఇప్పటివరకు జరిగిన సంఘటనలను బట్టి కూటమి నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి మూకలకు విపక్షాలు అన్ని విధాలుగా సహకరిస్తున్నాయి. తమ ధర్మంపై శతాబ్దాల తరబడి జరుగుతున్న దాడులను భరించిన హిందూ సమాజంలో ప్రధానిగా మోదీ రాకతో మార్పు వచ్చింది. హిందూమతాన్ని అవమానించేవారిపై ప్రతివిమర్శలు చేస్తూ ఎదుర్కోవడం ప్రారంభించారు. ఈ మార్పు కారణంగా ఎలాగైనా వారిని మరింత ఇబ్బందిపెట్టాలని అన్యమతాలు భావిస్తున్నాయి. సీఏఏ, త్రిపుల్ తలాక్, 370 ఆర్టికల్ రద్దు వరకు ఏవీ ముస్లిం సమాజానికి వ్యతిరేకమైన చట్టాలు కావు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని సవరించడంతో ఈ వక్ఫ్‌ను అడ్డంపెట్టుకుని దోపిడీకి పాల్పడిన వారికి అడ్డుకట్టపడినట్లయింది. అయితే ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలు పేద, అమాయక ముస్లిం యువతకు ప్రలోభాల ఎరవేసి నిరసనల పేరుతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ధ్వంసం చేయించి మత కల్లోలాల సృష్టి లక్ష్యంగా కనిపిస్తోంది.



# మతపెద్దల ముసుగులో సంఘ విద్రో

కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు ముస్లిం, క్రైస్తవ వ్యతిరేకులుగా నిందలువేసి ఆందోళనలతో సమాజాన్ని అస్థిరపరచాలని వీరి ఆలోచన. ఇందులో భాగంగానే ఫాస్టర్ ప్రవీణ్ మరణానికి హిందువులు, కూటమి ప్రభుత్వం కారణమని ఫాస్టర్ ముసుగు కప్పుకున్న కొందరు గుండాలచే తీవ్రమైన ఆరోపణలు చేయించారని ఆరోపణలు వచ్చాయి. అంతేకాదు తిరుమలలో నెలకు వందలాది గోవుల మరణించి నట్లు అసత్యప్రచారం చేయిస్తున్నారు. దీని వెనుక వైసీపీ హస్తం ఉందనేది బహిరంగా ప్రజలు ఆరోపిస్తున్నారు. బెంగాల్, అస్సాంలలో హింసను ప్రేరేపిస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు ఇప్పుడు ఏపీలో వైకాపాను కలుపుకుని ఇదే తరహాలో ఆస్తుల ధ్వంసానికి ప్రణాళిక వేసినట్లు కూటమి పార్టీల నాయకులు అనుమానిస్తున్నారు.

**ఊచకోత కోస్తాడట**

హైదరాబాదుకు చెందిన ఫాస్టర్ ప్రవీణ్ పగడాల పదిరోజుల క్రితం రాజమండ్రికి తమ ద్విచక్ర వాహనంపై వచ్చి రోడ్డుపక్క గుంతలో పడి మరణించాడు. దాంతో దీనిని తమ స్వార్థానికి వాడుకోవాలని వైసీపీ, ఫాస్టర్లు భావించారు. క్రైస్తవులను పోగుచేసి ఫాస్టర్‌ను హత్యచేశారని దీనికి హిందువులు కారణమని, వారి అంతుచూస్తామని రెచ్చగొట్టసాగారు. అందులో బెన్నిలింగం అనే వ్యక్తి చేసిన అరుపులు దారుణంగా ఉన్నాయి. "పాస్టర్ ప్రవీణ్ పగడాలది కచ్చితంగా హత్యే.. అందులో ఎటువంటి అనుమానం లేదు.. ఒక్క క్షణం బైబిల్ పక్కన పెడితే ఊచకోత కోస్తాం.. మమ్మల్ని కెలకొద్దు.. మేం మంచివాళ్లం కాదు మూర్ఖులం.. రౌడీయిజం, గూండాయిజం వదలిపెట్టి వచ్చాం. ప్రార్థనలు చేసే గుంపులున్నారు. యుద్ధంచేసే గుంపులున్నాయి. ఎంతవరకైనా తెగిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవులు ఉద్యమిస్తారు. మాతో పెట్టుకోవద్దు.. మేం కన్నెర్రచేస్తే ఊచకోతే...ఖబడ్దార్" అంటూ రాజమహేంద్రవరం ఆసుపత్రి వద్ద జనాన్ని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసి రెచ్చిపోయిన వైసీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెన్నిలింగం వైకాపా అధినేత జగన్ కుటుంబానికి సన్నిహితుడు. ఇతనే కాదు ఫాస్టర్ అజయ్, కేఏ పాల్, మాజీ ఎంపీ హర్షకుమార్‌లు కూడా ఫాస్టర్ ప్రవీణ్‌ది హత్యగా పేర్కొంటూ హిందువులను, కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు సంధిస్తూ క్రైస్తవ సమాజాన్ని రెచ్చగొట్టారు. రోజుల తరబడి రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు, నిరసనలు





# ోహాశక్తులు

చేయించారు. కూటమి ప్రభుత్వమే అతన్ని హత్యచేయించినట్లు కూడా ఆరోపించారు. పోలీసు విచారణను తప్పుదోవ పట్టించేలా ఒత్తిడి తెచ్చారు. కాని పోలీసులు హైదరాబాదు నుంచి రాజమండ్రి వరకు ఫాస్టర్ ప్రవీణ్ ప్రయాణించిన దారిలో అతను మద్యం కొనుగోలుచేయడం మత్తులో డ్రైవింగ్ చేయడం, రెండుసార్లు పడిపోవడం గుర్తించారు. పోస్టుమార్టం నివేదికను, తమ విచారణను సరిపోల్చుకుని, ఫాస్టర్ మద్యం మత్తులో ప్రయాణిస్తూ రాజమండ్రి సమీపంలో గోతిలో పడి మరణించినట్లు తేల్చారు. అయినా వీరు అసత్య ప్రచారం మానడం లేదు. ఫాస్టర్ ప్రవీణ్ లా మరో డూప్‌ను తెచ్చి ఆడిస్తున్నారని ఆరోపించారు. రౌడీయిజం, గూండాయిజం చేస్తామని బహిరంగంగా ప్రగల్భాలు పలుకుతున్న బెన్నిలింగం వంటి వారు ఫాస్టర్లుగా ఉండటానికి అనర్హులని పలువురు అభ్యుదయ ఫాస్టర్లు విమర్శిస్తున్నారు. ఫాస్టర్ ప్రవీణ్ మాటలతో దైవాంశ సంభూతుడిగా భావించామని కాని మద్యం సేవించి అతడు పడిన పాట్లు చూశాక తమ అభిప్రాయం మార్చుకుంటున్నామని ఎంతోమంది క్రైస్తవులు పేర్కొంటున్నారు.

**గోమరణాలపై రాజకీయం**

మరోవైపు తిరుమలలోని గోశాలలో వందలాది గోవులు మరణించాయని, ఈ విషయం బయటకు రాకుండా తొక్కిపెట్టారని తితిదే పాలకమండలి మాజీ ఛైర్మన్, జగన్ బంధువ భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. గోవుల మృతిపై కరుణాకర్ రెడ్డి ఎలాంటి ఆధారాలు బయటపెట్టలేదు. ఆరోపణలు చేశారు. టీటీడీ గోశాలలో గోవుల మృతి అనేది సున్నితమైన అంశం. ఇదే నిజమైతే హిందువులు వీటిని సహించరు. అలాగే, టీడీపీ నేతృత్వంలో కొనసాగు తున్న కూటమి ప్రభుత్వంలో హిందుత్వానికి ప్రాధాన్యత ఇచ్చే బీజేపీ, జనసేన పార్టీలు గోవులు మృతి చెందితే చూసి చూడనట్టు వదిలేస్తారా? కనీసం పది ఆవులు చనిపోగానే చర్యలు చేపట్టారా? అన్న భూమన ఆరోపణలతో ప్రజల్లో అనుమానం రాక మానదు. ఈ నేపథ్యంలోనే భూమన చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి నిజం లేదని టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. భూమన డేట్ , టైం చెప్పాలని, గోశాలకు వచ్చి రికార్డులను పరిశీలించాలని, ఆయన చెప్పింది అబద్ధమని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటారా? అని సవాల్ విసిరారు. భూమనకు దమ్ముంటే తన సవాల్ స్వీకరించాలని భాను ప్రకాష్ రెడ్డి ఛాలెంజ్ చేశారు. వాస్తవానికి నెలకు 20 నుంచి 30 వరకు గోవులు మరణించడం సాధారణమే అని తితిదే అధికారులు వివరణ ఇచ్చారు.

**వక్ఫ్ సవరణ చట్టంపై ఆందోళనలు**

వైకాపా, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు వక్ఫ్ సవరణ చట్టాన్ని ముస్లిం వ్యతిరేక చట్టంగా అభివర్ణిస్తూ ముస్లిం సమాజంలో భయాన్ని ప్రేరేపించి వారితో ఆందోళనలు చేయిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ముస్లిం సమాజంలో అత్యధికశాతం మంది పేదరికంలో మగ్గిపోతున్నారు. నిరక్షరాస్యులు ఎక్కువమంది. మోడీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ముస్లిం బాలికలను ప్రోత్సహించడంతో వారు చదువుతున్నారు. త్రిపుల్ తలాక్ రద్దు, పౌరసత్వ చట్ట సవరణ, ఆర్టికల్ 370 రద్దులతో పాటు ఇప్పుడు వక్ఫ్ చట్టం కూడా సవరించడంతో ముస్లింలు పేదరికంలో మగ్గి పోవాలని భావించేవారు, వక్ఫ్‌ను అడ్డుపెట్టుకుని దోపిడీకి పాల్పడిన వారు ఖంగుతిన్నారు. దాంతో కూటమి ప్రభుత్వంపై ఆందోళనలు చేయాలని అమాయక ముస్లిం యువతను వీరు ప్రేరేపిస్తున్నారు. పైగా వైకాపా, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తూ కూటమి ప్రభుత్వాన్ని మతతత్వ ప్రభుత్వాలుగా ఆరోపిస్తు న్నాయి. ముస్లింలను అణగదొక్కేందుకు, ముస్లింల భూములు ఆక్రమించేందుకు వక్ఫ్ చట్టం సవరించినట్లు ఆరోపిస్తున్నాయి.

**కూటమి ప్రభుత్వంపై కక్ష**

వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఈ వర్గాలు ఆడింది అట..పాడింది పాటగా ఉండేది. కాంగ్రెస్‌కు మొదటి నుంచి క్రైస్తవులు, ముస్లింలు ఓటు బ్యాంకుగా ఉన్నారు. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి పార్టీ పెట్టిన జగన్‌కు వీరంతా మద్దతు ఇచ్చారు. దాంతో వీరిని శాశ్వత ఓటు బ్యాంకుగా మార్చుకునేందుకు జగన్ మత వివక్షకు పాల్పడ్డారు. హిందువులను అన్యమతాలు ద్వేషిస్తున్నా, అవమానిస్తున్నా, హిందూ ధర్మంపై దాడులు చేస్తున్నా పట్టించుకోలేదు. ముల్లాలు, ఫాస్టర్లకు నెలవారీ జీతాలు, చర్చిల నిర్మాణానికి నిధులిచ్చారు. అతివాద హిందువేతరులు కొందరు హిందూ దేవాలయాలపై దాడులు చేసినా, విగ్రహాలు, రథాలను ధ్వంసం చేయడాన్ని పిచ్చివాళ్ల చర్యలుగా చిత్రీకరించినా పట్టించుకోలేదు. మతమార్పిళ్లు తీవ్రంగా జరుగుతున్నా ప్రోత్సాహం తప్ప అడ్డుకోవడం లేదు. అడ్డుకుంటున్న వారిపై కేసులు పెట్టారు. దీంతో హిందూ సమాజం ఎన్నికల్లో వైసీపీకి గట్టి బుద్ధి చెప్పింది. 151 సీట్ల నుంచి 11కు తగ్గించింది. ఆ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు.

ఈ నేపథ్యంలో వైసీపీ ఓటమిని దానిని అభిమానిస్తున్న ఫాస్టర్లు, ముల్లాలు జీర్ణించుకోలేక పోతున్నారు. కూటమి ప్రభుత్వంపై అసహనం వెళ్లగక్కుతున్నారు. నిజానికి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధికి పెద్ద పీట వేసింది. దళితులు, ముస్లింలు, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి పలు పథకాలు అమలుచేస్తోంది. కాని తమ స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు ఫాస్టర్లు, ముస్లిం నాయకులు అమాయకులైన హిందువులను కూటమి ప్రభుత్వంపైకి ఎగదోస్తున్నారు. సమాజంలో అశాంతికి కారణమౌతున్నారు.


**సంఘ విద్రోహశక్తుల బహిష్కరణ**

బెన్నిలింగం, అజయ్, కేఏ పాల్, మాజీ ఎంపీ హర్షకుమార్‌లు క్రైస్తవులను తప్పుదోవ పట్టించేలా ప్రవర్తించారు. వీరి మాటలు విని రోడ్డెక్కిన వారంతా సంయమనం కోల్పోయి హిందువుల ఆస్తులపై దాడులకు దిగితే మతకల్లోలాలు జరిగేవి. పూడ్చలేని నష్టం జరిగేది. వక్ఫ్ చట్టంపై నిరసనకు దిగిన అల్లరిమూక బెంగాల్‌లో చేసిన దాడులలో ముగ్గురు మరణించగా, పదుల సంఖ్యలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఇక్కడ కూడా ఇలాంటివి జరగకుండా ఉండాలంటే ఫాస్టర్లు, రాజకీయ నాయకులుగా ముసుగు వేసుకున్న ఇలాంటి సంఘవిద్రోహశక్తులను రాష్ట్ర బహిష్కరణ విధించాలి.




**తురగా నాగభూషణం**

సీనియర్ జర్నలిస్ట్



# ఆ తాబేళ్లు... ఆ నేల...

ఉత్కళలో మరోసారి కూర్మావతార దర్శన మైంది. లక్షల సంఖ్యలో కూర్మాలు జన్మించాయి. ఇది ఆధ్యాత్మిక అద్భుతంగాను, శాస్త్రీయ సంభవంగాను కూడా చూస్తారు. ఓలివ్ రిడ్లే తాబేళ్ల గురించి దేశమంతా ఎప్పుడూ ఆసక్తిగానే చూస్తుంది. ఒడిశాలోని గంజాం జిల్లా సాగరతీరంలో రుషికుల్య రూకెరీలో ఓలివ్ రిడ్లే సముద్ర తాబేళ్లు ఏటా గుడ్లు పెడతాయి. అవి కూడా లక్షలలో. శ్రీ మహావిష్ణువు దశావతారాలలో రెండోది కృతయుగంలోని కూర్మావతారం. దేవదానవులు అమృతం కోసం పాలసముద్రాన్ని చిలికినప్పుడు కవ్వంగా ఉన్న మంధర పర్వతం సముద్రంలో మునిగిపోతుండగా, విష్ణుమూర్తి కూర్మరూపంలో దానిని భరిస్తాడు. సముద్రంలో ఏ ప్రాంతంలో కూర్మావతారం సంభవించినది ఇదమిత్థంగా చెప్పలేం కానీ, ఒడిశాలోని 'భైతరకనిక' లోని ఏకైక తాబేళ్ల జాతీయవనంలోనే ఓలివ్ రీడ్ తాబేళ్లు ఉండటం విశేషం. దీన్నే ఒడిశా తాబేళ్ల స్వర్గధామం అంటారు.


అమృతమథనం జరిగిన స్థలం గురించి కచ్చితంగా చెప్పలేకపోయినా అంచనాల ప్రకారం కటక్ పరిసరాల్లోని సముద్రజలాల్లో జరిగి ఉండ వచ్చని నమ్ముతున్నారు. కాబట్టి ఒడిశాలోని రుషికుల్య తీరంలో ప్రతి సంవత్సరం జరిగే తాబేళ్ల జననాన్ని ఒక రకంగా కూర్మావతార ఘట్టాన్ని గుర్తు చేసే ఆధ్యాత్మిక విశేషంగా చెప్పుకోవచ్చునని పలువురి అభిప్రాయం.

అయితే కూర్మావతారానికి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం దగ్గరి శ్రీకూర్మానికి, ఒడిశా రుషికుల్యా నది బంగాళాఖతంలో కలిసే చోటుకు ఎంతో ఆధ్యాత్మిక సంబంధం, ప్రాముఖ్యం ఉన్నట్లు అనిపిస్తుంది. బంగాళాఖాతం (లేదా చోళుల సరస్సు) తీరానికి చాలా దగ్గరగా ఉన్న శ్రీ కూర్మనాథస్వామి ఆలయం ఒడిశా తీరంలోని నగరాలకు దగ్గరగా ఉంది. ఇక్కడ మార్చిలో తాబేళ్లు గుడ్లు పెడతాయి. అవి అక్కడే ఎందుకు అంత పెద్ద సంఖ్యలో గుడ్లు పెడతాయి? గుడ్లు పెడుతున్నాయంటే తాబేళ్లను అవతరింపచేయడమే కదా! దీనికి శ్రీ కూర్మం ఆవిర్భావాన్ని ఆధారంగా తీసుకోవచ్చు.

**శ్రీకూర్మం ఆవిర్భావ గాథ**

దక్షిణ సముద్రతీరంలోని శ్వేతపురమనే పట్టణాన్ని శ్వేతచక్రవర్తి పరిపాలించేవాడు. ఆయన భార్య విష్ణుప్రియ. మహా విష్ణు భక్తురాలు. ఆమె ఒకనాడు ఏకాదశివ్రత దీక్షలో ఉండగా శ్వేతమహారాజు కోరికతో దరిచేరాడు. ఆమె భర్తను సాదరంగా ఆహ్వానించి, కూర్చుండబెట్టి, పూజా మందిరానికి పోయి విష్ణువును ధ్యానించి, 'స్వామీ! అటు నా భర్తను కాదనలేను. ఇటు వ్రతం భంగపడనివ్వలేను. నువ్వే నన్ను రక్షించాలి. స్వామీ! కూర్మరూపమున మంధర గిరిని ధరించలేదా? అలాగే నన్ను ఆదుకో' అని వేడుకొంది. శ్రీమన్నారాయణుడు దర్శనమిచ్చి, అక్కడనే గంగను ఉద్భవింపజేశాడు.

అది మహా ఉధృతంగా మహారాజు వైపునకు రాగా ఆయన భయంతో ఒక పర్వతం మీదకు చేరాడు. అనంతరం సంగతి తెలిసిన రాజు పశ్చాతాపం చెంది తన పాపానికి మరణమే ప్రాయశ్చిత్తమని తలచి శ్రీమహా విష్ణువును ధ్యానించాడు. నారదుడు విషయం తెలుసుకొని రాజుకు శ్రీకూర్మ మంత్రం ఉపదేశించాడు. దీక్షతో ధ్యానించ వలసిందని, ఆ గంగా ప్రవాహం వంశధార



# ధర్మరక్షణ-దయా

హిందూ ధర్మపరిరక్షణకు నడుం బిగించిన రుషి.. స్వామి దయానంద సరస్వతి (పూర్వ నామం 'మూల శంకర్'-ఫిబ్రవరి 12, 1824-అక్టోబర్ 30,1883). గుజరాత్‌లోని టంకార గ్రామంలో జన్మించిన ఆయన బాల్యం నుంచే హిందు సమాజోద్ధరణకు తపన పడేవారు. స్వాతంత్ర్యోద్యమ ప్రథమ ఘట్టంలో (1857) కీలకపాత్ర పోషించారు. ఇటు హిందుధర్మపరిరక్షణకు, అటు స్వరాజ్య సమరయోధులకు స్ఫూర్తిగా నిలిచారు.

హిందు మతాన్ని తుడిచిపెట్టేందుకు క్రైస్తవ, ముస్లింలు సాగిస్తున్న మత మార్పిడి తీవ్ర యత్నాలు హిందువులకు తెలియనివి కావు. అయినా చాలామంది ఆధ్యాత్మికవేత్తలు, మేధావులు అందుకు అసలు కారణాన్ని గ్రహించలేకపోతున్నారనే నిర్వేదం చోటు చేసుకుంది. పరమతాల 'మార్పిడి' యత్నాలను నిలువరించడం అప్పటికే ఉన్న హిందు సంస్థలకు సాధ్యం కాలేదు. 'హిందూమతం అజేయం, హిందువుగా పుట్టినందుకు గర్వించాలి' లాంటి నినాదాలు ఒకవైపు వెల్లువెత్తుతుండగా, మరోవంక, ఈ మతాన్ని తుడిచి పెట్టే యోచనతో మతాంతీ కరణలో ఇస్లాం, క్రైస్తవాలు పోటీ పడుతున్నాయి. ఆ పరిస్థితుల్లో, హిందూ బంధువులను మేల్కొలిపి, చైతన్యపరచి, సనాతన ధర్మాన్ని కాపాడేందుకు కంకణబద్ధులయ్యారు. జాతిని జాగృత పరచే సంకల్పంతో ఎన్నో సంస్కరణలు చేపట్టారు. గురువు స్వామి విరాజానంద సరస్వతి ఆదేశాలతో బౌద్ధ పూర్వ

పేరుతో సాగరంలో లీనమవుతుందని, అది సాగర సంగమ ప్రదేశమని చెప్పాడు. రాజు వంశధారలో స్నానమాచరించి, అక్కడి జ్ఞానేశ్వరుని, సోమేశ్వరుని పూజించి, తపస్సు ప్రారంభించాడు. అయినా శ్రీ మహావిష్ణువు కరుణించలేదు. నారదుడి విన్నపం మేరకు శ్రీహరి చక్రతీర్థగుండం నుంచి కూర్ముడిగా వెలువడి నాలుగు చేతులలో శంఖం, చక్రం, గద, పద్మం ధరించి శ్వేతమహారాజుకు దర్శనమిచ్చాడు. అక్కడే కొలువుదీరవలసిందిగా స్వామిని మహారాజు వేడుకున్నాడు. అంగీకరించిన శ్రీమహావిష్ణువు తగిన మంచి స్థానం కోసం అన్వేషిస్తూ, నారదునితో కలసి ఒక వటవృక్షం వద్దకు వచ్చి, దానిపై చక్రాయుధం ప్రయోగించాడు. అక్కడ క్షీర సమానమైన జలం ఉద్భవించింది. దానిని కూర్మగుండం లేదా శ్వేతగుండం అంటారు. చక్రం వెళ్లిన మార్గం నుంచి శ్రీమహాలక్ష్మి ప్రత్యక్షమై , స్వామివారి వామభాగాన్ని అధిష్టించింది. అలా శ్రీకూర్మనాథుడు లక్ష్మీ సమేతుడై అక్కడ స్థిరనివాసం ఏర్పరచుకున్నాడు.

పద్మపురాణంలోని శ్వేతగిరి మహాత్మ్యం, 30 అధ్యాయంలోని వివరాల ప్రకారం, వంశధార నదీతీరంలోని శ్రీకూర్మశైలంపై గల కూర్మనాథుడు విరాడ్రూపం. ఈ క్షేత్రానికి దక్షిణాన ప్రేతశిల అనే పర్వత ప్రాంతంలో కౌటిల్యతీర్థం ఉంది. అందులో స్నానం చేసి, ప్రేతశిలలోని విష్ణుపాదాలపై పిండ ప్రదానం, కౌటిల్య తీర్థం పితృతర్పణం చేస్తే, గయతో సమానంగా శ్రాద్ధ ఫలం దక్కుతుందని విశ్వాసం. ఇక్కడి చక్ర, నారద, కౌటిల్య, మాధవ, నరసింహ, కూర్మతీర్థాలు, వంశధార, లాంగలీనదుల్లో స్నానం చేసి, శ్రీకూర్మనాథుని కొలవడం ఆచారంగా వస్తోంది.


శ్రీకూర్మం పంచలింగారాధ్యక్షేత్రం. తూర్పున వంశధార సాగర సంగమ ప్రదేశంలో కళింగ పట్టణంలో కర్పూరేశ్వరుడు, ఉత్తరాన సిందూర పర్వతంపై (సింగుపురపుకొండ) హటకేశ్వరుడు, పశ్చిమంలో నాగావళీ తీరం శ్రీకాకుళం పట్టణంలో కోటేశ్వరుడు, దక్షిణాన (పిప్పల) ఇప్పిలి గ్రామంలో సుందరేశ్వరుడు, శ్రీకూర్మంలో సుధాకుండ తీరంలో సిద్ధేశ్వరుడు క్షేత్రపాలకులుగా వేంచేసి ఉన్నారు. శ్రీకూర్మక్షేత్ర ముఖద్వారంలో భైరవుడు, ఆలయ ప్రాకారంలో అష్టదిక్పాలురు క్షేత్రపాలకులై స్వామిని సేవిస్తున్నారు. శ్రీహరి కూర్మావతారంలో పూజలందు కుంటున్న ఆలయం ప్రపంచంలో శ్రీకూర్మ క్షేత్రం ఒకటే.

ఓలివ్ రీడ్ టర్టిల్ తాబేళ్ల జననం శాస్త్రీయ దృగ్విషయం (scientifically natural phenomenon) మాత్రమే కాదు. ఒక ఆధ్యాత్మిక అద్భుతం. రుషికుల్య బీచ్‌లో ప్రతి ఏటా జరిగే తాబేళ్ల జననాన్ని ప్రకృతి సహజంగా జరిగే ఒక ప్రక్రియగా (phenomenon) కొందరు పేర్కొంటున్నారు. రుషికుల్య బీచ్‌లోని సహజ, అనుకూల వాతావరణ పరిస్థితులు తాబేళ్లు పొదగడానికి కారణాలుగా చెబుతున్నారు. అయితే క్షీరసాగర మథనం, కూర్మావతార-శ్రీ కూర్మక్షేత్ర ఆవిర్భావం, ఏటా



రుషికుల్య తీరంలో పెద్ద సంఖ్యలో తాబేళ్ల జననం... ఈ విశేషాలన్నీ ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ని ఆనుకుని ఉన్న బంగాళాఖాత తీరంలో జరగడం ఒక ఆధ్యాత్మిక ఆధారిత ఘటనలుగానే కొందరు చెబుతున్నారు. సాక్షాత్తు విష్ణువు అవతారంగా జన్మిస్తున్న కూర్మాలన్నీ ఎటువంటి పర్యావరణ ఒత్తిళ్లకు కాకుండా, ఇతర జంతువుల/వేటగాళ్ల బారిన పడకుండా సముద్రంలో సుఖమయ జీవనం సాగిస్తాయని ఆశిద్దాం.

"సర్వే భద్రాణి పశ్యంతు" అన్న శ్రుతి వాక్యాన్ననుసరించి మానవులే కాక ఈ లోకంలోని ప్రతి జీవి సుఖమయ జీవితాన్ని గడపాలని ఆ భగవంతుణ్ణి మనసారా ప్రార్థిద్దాం. వచ్చే ఏడాది మార్చిలో జరిగే ఈ అద్భుత కూర్మావతార ఘట్టాన్ని వీక్షించడానికై ఎదురుచూద్దాం. ★




**మహావాది రామకృష్ణ**

# నంద దార్శనికత

హిందు సమాజ పునరుద్ధరణ కార్యం చేపట్టారు. దయానంద దార్శనికత, అసమాన సందేశాలు అయోమయ స్థితిలో ఉన్న హిందు సమాజానికి 'కారుచీకటిలో కాంతిరేఖలు'గా తోచాయి. 'అన్ని మతాలు ఒకేలా ఉండవు, అవి ఒకే లక్ష్యం కలిగినవికావు, ప్రజలు తమ ఆధ్యాత్మిక నేతల కారణంగా బాధితులైన తీరు ఎలాంటిది?, హిందూ మతం మాత్రమే సనాతన ధర్మం, అది నిత్య నూతనం' లాంటి అంశాలపై ప్రసంగాలతో జనజాగృతం చేశారు.

– 'హిందూ ధర్మ రక్షణ' సమితి సంకలనం నుంచి



కథ

ప్రణవ్ ఫోన్‌కు పుట్టింటికి వెళ్లిన భార్య శైలు ఫోన్ నుంచి మెసేజ్ వచ్చింది. దానిని చూసి షాకై వెంటనే తేరుకొని తనకి కాల్ చేశాడు. 'హెలో... హెలో' అంటూ ఉన్నాడు. అవతలి నుంచి ఎటువంటి స్పందన లేదు. 'శైలు శైలు ఉన్నావా? ఒక్కసారి మాట్లాడు' అని పదే పదే అడిగాడు. కాసేపటికి 'ఆ .. ఉన్నాను... చెప్పు' అని సమాధానం. 'నీకేమైనా పిచ్చి పట్టిందా? విడాకులు ఏంటి? ఆర్ యు రియల్లీ మ్యాడ్?' అని తిట్టేస్తున్నాడు. శైలు నుంచి ఏం సమాధానం రాలేదు.

కొంచెం నెమ్మదిగా 'చూడు శైలు, నేను నీతో ఒక్కసారి మాట్లాడాలి. ఒక్కసారి కలుద్దాం' అని బ్రతిమాలాడు. 'ఇంక మాట్లాడేది ఏముంది? బాగా ఆలోచించే ఆ మెసేజ్ పెట్టాను. లెట్స్ బ్రేకప్. సారీ ఇది ప్రేమ కాదు కదా! మనది పెళ్లి కదా. లెట్స్ డివోర్స్' అని తన నిర్ణయం చెప్పేసింది.

'పిచ్చి.. పిచ్చి.. నిజంగానే పిచ్చి. ఆర్ యు క్రేజీ? ఒక్కసారి కలిసి మాట్లాడుదాం. నేను మనం ఎప్పుడూ కలిసే చోటుకు వచ్చేస్తున్నాను. అక్కడకి వచ్చాక, మనం మాట్లాడాక, నీ నిర్ణయం మారకపోతే, ఆ తర్వాత విడాకుల పేపర్ కాదు. నువ్వు ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెట్టేస్తా' అని మాట ఇచ్చేసాడు.

చెప్పిన చోటుకి చెప్పిన సమయం కన్నా ముందే ప్రణవ్ బైక్ మీద వచ్చేసాడు. శైలు కోసం ఎదురు చూస్తూ ఉన్నాడు. ఆ స్థలంలో అడుగుపెట్టగానే శైలుతో తనకి గల తీయని అనుభూతులు అన్నీ ఒక్కొక్కటీ గుర్తుకు వస్తున్నాయి. వారిద్దరు సంతోషంగా కలిసి ఉన్నప్పుడు ఇక్కడే కూర్చొని బోలెడన్ని కబుర్లు చెప్పుకోవడం.. ఆ సరదాలు అన్నీ గుర్తుకు వస్తున్నాయి.

కాసేపటికి శైలు వచ్చింది. ఇద్దరి మధ్య కాసేపు మౌనం. 'చా.. చా.. మరచిపోయాను. ఇదిగో నీ చాక్లెట్' అని ఎప్పటిలాగే తనకి చాక్లెట్ ఇచ్చాడు. ఈసారి ఇష్టం లేకుండా తీసుకుంది. పక్కపక్కనే కూర్చున్నారు. కానీ ఇద్దరి మధ్య చాలా దూరం ఉంది. 'నీకు గుర్తుందా? అయిదేళ్ల క్రితం మన ప్రేమ మొదలైనప్పుడు ఈ చెట్టు ఎంత చిన్నగా ఉండేది. ఇప్పుడు చూడు ఎంత పెద్దగా అయ్యిందో? అప్పుడు పెద్దగా ఉన్న మన మధ్య ప్రేమ మరి ఇప్పుడు ఎందుకు చిన్నగా అయ్యింది? చెప్పు శైలు' అంటూ సమాధానం కోసం తన వైపే చూస్తున్నాడు. శైలు ఏం సమాధానం చెప్పడం లేదు.

'సరే నువ్వు కోరినట్టే ఇద్దరం విడిపోదాం. నువ్వు అడిగినప్పుడు, నీ సంతోషం కోసం ప్రేమని ఇచ్చిన వాడిని, ఇప్పుడు నువ్వు పదేపదే అడుగు తుంటే, అదే సంతోషం కోసం విడాకులు ఇవ్వలేనా? తప్పకుండా ఇస్తాను. నీ కోసం ఇచ్చేస్తాను. కానీ ఏమైంది? ఎందుకు విడాకులు? దయచేసి మాట్లాడు' అని రెండు చేతులు జోడించి అడిగాడు.

శైలు కళ్లలో నీరు. తన హ్యాండ్ కర్చీఫ్ తీసి ఇచ్చాడు. ఆ కర్చీఫ్ తీసుకుంటూ 'ఇదే మిస్ అయ్యింది' అని అంది. 'ఇదే అంటే?' అర్థం కానట్టు ముఖం పెట్టాడు. 'మనం ప్రేమలో ఉన్నప్పుడు, నేను ఏదైనా కష్టంలో ఉండి ఏడుస్తుంటే, వెంటనే నా కన్నీళ్లు తుడిచేది నీ చేయి... నీ హ్యాండ్ కర్చీఫ్ కాదు. ఇప్పుడు నువ్వు నేను ప్రేమించిన ప్రణవ్‌వి కావు. ఇప్పుడు మొగుడయిన ప్రణవ్‌వి. నేను ఇప్పుడు శైలుని కాదు. ప్రణవ్‌కి భార్యని మాత్రమే' అని చెప్తున్న శైలు కళ్లు చెమ్మగిల్లాయి.

'ఏమంటున్నావో? నాకు అసలు అర్థం కావడం లేదు శైలు!' అని తన వైపే చూసాడు. 'నాకు కూడా అదే అర్థం కావడం లేదు. నేను గంటలు గంటలు షాపింగ్ చేస్తుంటే, నా వెనుకే ఆ సంచీలు పట్టుకొని తిరిగిన ప్రణవ్ ఎక్కడ? ఏమయ్యాడు? ఐస్‌క్రీమ్ తినాలి అని అర్ధరాత్రి ఫోన్ చేస్తే రోడ్ల మీద ఐస్ క్రీమ్ బండ్ల కోసం తిరిగిన ప్రణవ్ ఎక్కడ? ఏమయ్యాడు? నా ప్రేమ కోసం అల్లారు ముద్దుగా పెంచిన పేరెంట్స్‌ని ఎదిరించిన ప్రణవ్ ఎక్కడ? ఏమయ్యాడు? నేను ఏడుస్తుంటే, నన్ను వెంటనే నవ్వించాలి అని పరితపించిన ఆ ప్రణవ్ ఎక్కడ? ఏమయ్యాడు? నేను ప్రేమించిన ప్రణవ్? నన్ను ప్రేమిం చిన ప్రణవ్ ఎక్కడ? ఏమయ్యాడు? ఎక్కడ? ఆ ప్రణవ్ మిస్సింగ్' అని చెప్తున్న శైలు కన్నీరు చూసి ప్రణవ్‌కూ కన్నీరు ఆగలేదు.

'అవును నేను ఇప్పుడు భార్యని. గర్ల్‌ఫ్రెండ్‌ని కాదు. నువ్వు భర్తవి. బాయ్‌ఫ్రెండ్‌వి కాదు. ఒక్కటి చెప్పు.. పెళ్లి అయితే ఇవన్నీ ఎందుకు మారిపోవాలి? గంటల కొద్దీ నా వెనుక షాపింగ్ కోసం తిరగమని అడగడం లేదు. కాస్త సమయం. ప్రేమించి పెళ్లి చేసుకున్న నీ భార్య కోసం కాస్త సమయం కావాలంటున్నాను. నాకు తెలుసు. నువ్వు సంపాదించేది, కష్టపడేది, కూడపెట్టేది నా కోసం, మనకి పుట్ట



# ఎడబాటు

వెంకట శివకుమార్ కాకు

బోయే పిల్లల కోసం. వెరీగుడ్. మెచ్చుకుంటాను. కానీ ముందు మేము కోరుకొనేది. జస్ట్ మీ ప్రేమ. వారంలో ఒక సినిమా. కలిసి కాసేపు షాపింగ్, హోటల్. కనీసం వారాంతం కూడా భార్య గుర్తుకు రావడం లేదా?”

ఇంతకు ముందు కన్నీళ్లు తుడవడానికి లేచిన చెయ్యి, ఇప్పుడు ఏదైనా అడిగితే, కోపంతో కొట్టడానికి లేస్తుంటే, ప్రేమ ఉందనా? లేదనా? ప్రేమ లేనప్పుడు, ఇక ఇద్దరం కలిసి ఉండడం ఎందుకు? చెప్పు ప్రణవ్' తను అడిగిన ప్రశ్నలకి ప్రణవ్ దగ్గర సమాధానం లేదు.



ప్రణవ్ కన్నీళ్లు తుడుచుకుంటూ, ఒకసారి లేచి నిలబడి, అక్కడే అటుఇటు తిరిగి, మళ్లీ వచ్చి పక్కనే కూర్చొని 'నువ్వు సరిగా చెప్పావు శైలు. ఈ ఒక్కసారి నన్ను క్షమించు. మేము అబ్బాయిలం అంతే, మా గురించి ఎప్పుడూ ఆలోచించం, ప్రేమలో ఉన్నప్పుడూ, ఎప్పుడూ మీ గురించే ఆలోచన. గర్ల్ ఫ్రెండ్‌తో సినిమాకి వెళ్లాలి. తనతో కలిసి షాపింగ్ చెయ్యాలి. బాగా ఎంజాయ్ చెయ్యాలి. మాకు అదే ఆలోచన. ఒకసారి పెళ్లి అయ్యాక, బాధ్యత నెత్తిమీదకి వచ్చేస్తుంది. చిన్నప్పటి నుంచి నాన్న కష్టం దగ్గర నుంచి చూసి పెరిగాం కదా, పిల్లలు పుట్టేసరికి ఒక మంచి కమ్యూనిటీలో ఇల్లు కొనాలి. వాళ్లని మంచి స్కూల్‌లో చేర్పించాలి. అలా చేయాలి అంటే మంచి బ్యాంక్ బాలన్స్ ఉండాలి. ఈ ఆరాటంలో, పోరాటంలో పడి నిన్ను మరచిపోయాను. ప్రేమించిన అమ్మాయి కదా..నన్ను వదిలి ఎక్కడకి పోతుందిలే అని చిన్న ధీమా! నేను చేసింది తప్పే ! నూటికి నూరు శాతం తప్పే! అప్పటిదాక దేవతలా చూసుకున్న అమ్మాయిని, ఇంట్లో పెట్టి, కిచెన్‌లో బంధించి, 'మొగుడు ఆఫీసు నుంచి ఎప్పుడు వస్తాడా!' అని తను ఎదురు చూస్తుంటే, ఆఫీసు చికాకులో ఇంటికి వచ్చి, ఆ చికాకు పెళ్లాం మీద చూపించడం తప్పే! నూటికి నూరు శాతం తప్పే!' అని అంటూ లేచి నిలబడి, తన మోకాళ్ల మీద ఎదురుగా కూర్చొని, శైలు చేతులు తన చేతుల్లో తీసుకొని ప్రేమగా తన వైపు చూసాడు.

'స్కూల్‌లో టీచర్ స్టూడెంట్‌ని ఒక్కసారి సమాధానం తప్పు చెప్పాడు అని స్కూల్‌కే రావొద్దు అంటే? వాడు ఆ చేసిన తప్పును మళ్లీ సరిదిద్దు కోగలడా? చెప్పిన మాట వినడం లేదు అని, అమ్మానాన్న తమ పిల్లల్ని ఇంటి నుంచి తరిమేస్తారా? రేప్పొద్దున మనకి ఒక బిడ్డ పుట్టిన తర్వాత, ఆ బిడ్డ తప్పు చేస్తే, ప్రేమగా మందలిస్తాం. దారిలో పెట్టుకుంటాం. అవసరమైతే ఒక దెబ్బ కూడా వేస్తాం. అంత మాత్రాన, మన బిడ్డ మీద మనకి ప్రేమ లేనట్టేనా? వీళ్లందరినీ క్షమించగలిగినప్పుడు, తెలియక తప్పు చేసిన భర్తని భరించలేరా? ఏ బంధంలో అయినా బాధలు వస్తే మాట్లాడుకోవాలి. అప్పుడు బరువు తగ్గుతుంది. ఇలా పుట్టింటికి వెళ్లి కూర్చొని ఆ బరువును ఇంకా పెంచేయ్యకూడదు. ప్రేమతో మొదలయ్యిన మన బంధం, పెళ్లితో ముడిపడి, విడాకులు అనే కాగితం ముక్కతో విడిపోకూడదు. ప్రేమ, పెళ్లి అంటే ఏంటో తెలుసా? ఒప్పులు మాత్రమే కాదు. ఒప్పుల్ని మెచ్చుకుంటూ, తప్పుల్ని సరిదిద్దుకుంటూ కలిసిమెలిసి ఉండడం. కలిసి మెలిసి బ్రతకడం. ప్రేమగా అనిపిస్తే, నా చొక్కా పట్టుకొని దగ్గర లాక్కొని ముద్దు పెట్టుకో. అదే కోపం వస్తే...అదే చొక్కా పట్టుకొని నన్ను నిలదీయ్. నేను చేస్తున్న తప్పేంటో అర్థం చేయించు. మా మగాళ్లకి ప్రేమించడం మాత్రమే తెలుసు. నీ కాళ్లు పట్టుకుంటే తిరిగి మన ఇంటికి వస్తాను అంటే చెప్పు. నా ఇంటి మహాలక్ష్మి నా ఇంటికి రావడానికి, దానికైనా నేను సిద్ధం' అని చెప్తూ ప్రేమగా తన పాదాలు ముట్టు కున్నాడు. శైలు కన్నీళ్లు పాదాల మీద ఉన్న తన చేతుల్ని వెచ్చగా తాకాయి. అప్పుడు శైలు, ప్రణవ్‌ని దగ్గరకి లాక్కొని గట్టిగా హత్తుకుంది. దాంతో వారిద్దరి మధ్య ఎడబాటు వీడిపోయింది.

ప్రణవ్ నుదుటి మీద ముద్దు పెట్టి 'ఐ యామ్ సారీ రా. భార్యకి ఐశ్వర్యం, ఆస్తులు, డబ్బు, అంతస్తులకన్నా కావాల్సింది మొగుడి ప్రేమ. నీ పని చేసుకో, జాబ్ చేసుకో, నీ గోల్స్ అచీవ్ చెయ్. నేను కూడా నీ ప్రయాణంలో నీ వెంటే ఉంటాను. కానీ నాకు ఇవ్వాల్సిన కాస్త సమయం. కొంచెం ప్రేమ. కలిసి భోజనం చెయ్యడం. పక్కపక్కనే కూర్చొని కాఫీ తాగడం. కాసిన్ని కబుర్లు అంతే' అని ముద్దుగా చెప్పింది.

'పిచ్చిదానా! ఇంత ప్రేమ పెట్టుకొని, దీని కోసం విడాకులు ఇచ్చేస్తా అంటావా?' అని దగ్గరకి తీసుకున్నాడు. 'అబ్బా! ఆశ! విడాకులు ఊరికే ఇచ్చేస్తారు. నేను నీ గురించి ఆలోచిస్తూ బాధ పడుతూ ఉంటే, 'నీ మొగుడికి నీ మీద ప్రేమ ఎంత ఉందో తెలియాలి అంటే, ఒకసారి అలా మెసేజ్ పెట్టి చూడు' అని మా పెద్దమ్మ సలహా చెప్పింది' అని చెప్పి చిన్నగా నవ్వింది.

'పెద్దమ్మ చెప్పిందా? పెద్దమ్మ.. పెద్దమ్మ.. అందుకే అలా మెసేజ్ చేసావా?' చిరు కోపంతో మళ్లీ మళ్లీ అడుగుతూ నవ్వేసాడు. అది చూసి శైలు కూడా నవ్వింది. ఇద్దరూ కలిసి ప్రయాణంకొత్తగా మొదలు పెట్టారు. ★

# కార్టూన్ కళకళ

**చు**ట్టూ ఉన్న సమాజంలో వీరంగం వేస్తున్న గోరోజనాన్ని వెక్కిరించేదే వ్యంగ్యచిత్రం. అదే కార్టూన్. ఈ ధరాతలాన్ని మోస్తున్నామన్నట్టు విన్యాసాలు చేసే నేతల వికారాలని తగ్గించేది కూడా కార్టూన్ కళే. రాజకీయాల పెడధోరణుల మీద మొట్టికాయలు వేసే అనధికార న్యాయస్థానం మూడు కాలాల కార్టూన్. అలాంటి కళ ఇటీవలి దశాబ్దాలలో రాను రాను బలహీనపడుతున్నదంటే మనం ఒప్పుకోవాలి. వీలైతే విలపించాలి. కార్టూన్ కళ బలహీనపడుతున్నదంటే సమాజంలో వచ్చిన మార్పు కారణమా? కార్టూన్‌ను భరించే సహృదయతకి జాతి నీళ్లు వదిలేసిందా? తనను వెక్కిరించి, నేలపై నడిచేటట్టు చేసే కళలోని స్వారస్యాన్ని అనుభవించే స్థితిని కోల్పోయిందా? లేకపోతే సామాజిక అవ్యవస్థను కార్టూనించే సృజన చిత్రకారులలో ఇంకిపోతున్నదా? ఇలాంటి ప్రశ్న వేసుకోక తప్పని పరిస్థితిలోనే మనం ఇప్పుడు ఉన్నామని ఎవరైనా అంటే, ఆ వ్యాఖ్యను కూడా సవినయంగా స్వీకరిద్దాం.

కార్టూనిస్టులు చవిచూసిన రెండు పరిస్థితుల గురించి ఇక్కడ గుర్తు చేసుకుందాం. ఎందుకంటే, కాస్త ఎక్కువో లేదా కాస్త తక్కువో! ఇలాంటి పరిస్థితులు తరుచు పొంచి ఉంటాయి. రైలింజన్‌లో లోకో పైలట్ పారతో రాక్షసి బొగ్గు ముక్కలు మంటలో విసురుతూ ఉంటాడు. మంట మీద నాజీజం అన్న అక్షరాలు ఉంటాయి. బొగ్గుల గుట్ట మనిషి చిన్నచిన్న శవాల రూపంలో చిత్రించి ఉంటుంది. వాళ్లంతా యూదులు.ఆ లోకో పైలట్ హిట్లర్. ఈ కార్టూన్‌ను చూసిన హిట్లర్ ఒక్కటే కోరాడు. ఆ కార్టూనిస్టు తల. నన్ను కార్టూనించడంలేదెందుకు అంటూ శంకర్ పిళ్లైని భారత ప్రథమ ప్రధాని పండిట్ నెహ్రూ అడిగేవారట. శంకర్ బ్రష్ నుంచి తమ రూపాలు రావాలనే ఆనాడు భారతదేశంలో ఎక్కువ మంది నాయకులు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అలాగే మనకాలంలో చూసిన మహా దారుణం




ప్రథమ బహుమతి పొందిన కార్టూన్



ద్వితీయ బహుమతి



ప్రోత్సాహక బహుమతి




చైనా సవాల్‌ను
స్వీకరించం.. అలాగని
ఉపేక్షించం - నెహ్రూ

ఇది శంకర్ పిళ్లై

# లాడాలి

ఒక కార్టూన్‌ను ప్రచురించినందుకు హెబ్డో అనే ఫ్రెంచ్ పత్రిక మీద జరిగిన దాడి. ఈ ఉదంతాలు మనకు చాలా విషయాలు చెబుతాయి.

భావ ప్రకటనా స్వేచ్ఛ అన్న ఓ మాట గతంలో ఏనాడూ వినపడనంత బిగ్గరగా ఇప్పుడు వినిపిస్తున్నది. కానీ ఆ పేరుతో దేశంలో జరుగుతున్న చీదర వర్ణనాతీతం. చాలాసార్లు శాంతిభద్రతల సమస్య. స్టాండప్ కమేడియన్‌లు ఈ చీదరకు ఆద్యులు. వీళ్ల విసురులన్నీ భారతీయ విలువల మీద. వీళ్ల చెణుకులన్నీ ఈ దేశంలో మెజారిటీ మతం మీద. వీళ్ల వికృత వ్యాఖ్యలన్నీ ఈ దేశంలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం మీద. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పేరుతో వస్తున్న చెత్త మరొకటి. వ్యంగ్యం, కాసేపు సరదాగా నవ్వుకోవడానికి, క్రియేటివ్ లిబర్టీ అన్న ముసుగులలో వాళ్ల వాళ్ల బుర్రలోలని బురదంతా సామాజిక మాధ్యమాల ద్వారా ప్రపంచం మీదకు వెల్లువెత్తుతున్నది. వీటి వెనుక ఒక కుట్ర ఉంది. స్టాండప్ కమేడియన్ల వికారం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (చాలాభాగం) వినోదం బ్యాడ్ టేస్ట్‌కి ఉదాహరణలు. ఇవన్నీ ఒకరకం ద్వేషాన్ని రగులుస్తున్నాయి. కిరాయిమూకల చర్యలని అనుకోక తప్పనట్టే ఉంటున్నాయి. కానీ కార్టూన్ స్థాయి వేరు. చరిత్ర వేరు. దాని ఉద్దేశమే వేరు. అది ఒక అవాంఛనీయ పరిస్థితిని, పరిణామాన్ని వెక్కిరిస్తుంది. అందుకు కారణమైన సమూహాన్ని లేదా వ్యక్తి వివస్త్రుని చేస్తుంది. మనని వినోదింప చేస్తూనే, ఆలోచింపచేస్తుంది. పౌరులకు సమాజం ఎడల ఉండే ఒక బాధ్యతను చెంపకాయ కొట్టినట్టు కొట్టి గుర్తు చేస్తుంది.



బ్రష్ బలం

భావ ప్రకటనా స్వేచ్ఛకు నిజంగా అర్థమైనది కార్టూన్ కళే. అయితే ఇప్పుడు కార్టూనిస్టుల ప్రతిభ వెనుకపడడమే పెద్ద విషాదం. పదునైన కార్టూన్లు రావలసిన కాలంలో బ్రష్‌లు బద్ధకించడం ఈ కాలపు వైచిత్రి. స్టాండప్ కమేడియన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పేరుతో వెటకారం రాజ్యమేలడానికి కారణం కార్టూనిస్టులు వెనుకపడడమేమో వారితో పాటు మొత్తం సమాజం కూడా ఆలోచించాలి. రాజకీయ రంగం మీద వేసే కార్టూన్లు, కేవలం మనుషుల వికృతుల మీద చిత్రించే కార్టూన్లు, సామాజిక ధోరణుల మీద సంధించే కార్టూన్లు ఏవైనా గానీ, కార్టూన్ కళ నీరసించిపోవడం అవాంఛనీయమే. చాలా పత్రికలు కార్టూన్లు వేయడం లేదు. అందుకు వారు చెబుతున్న మాట ఒక్కటే! ప్రమాణాలు. అందరినీ వెక్కిరించే కార్టూనిస్టులు ఈ మాటను సహృదయంతో స్వీకరించడం గొప్ప అవసరం.

జాగృతి, జొన్నలగడ్డ లక్ష్మీనారాయణ కార్టూన్ పోటీ (2025) విజేతలందరికీ హృదయపూర్వక అభినందనలు. ముందు ముందు కూడా మా పత్రికకు ఇంకా ఇంకా మెరుగైన రీతిలో కార్టూన్లు వస్తాయని ఆశిస్తున్నాం. ★

**జొన్నలగడ్డ లక్ష్మీనారాయణ ఆర్థిక సహకారంతో**
**జాగృతి నిర్వహించిన - 2025**

## కార్టూన్ పోటీ ఫలితాలు

1. **మొదటి బహుమతి రూ.5000 - గోపాలకృష్ణ,** హైదరాబాద్
2. **రెండవ బహుమతి రూ.3000 - జెన్నా,** విశాఖపట్నం
3. **మూడవ బహుమతి రూ.2000 - శేఖర్ వంగల,** రాజమండ్రి

### ప్రోత్సాహక బహుమతి రూ.500 పొందినవి

1. **ఎన్.వి. రమణమూర్తి**(నాగిశెట్టి), విజయవాడ
2. **బీవీఎస్ ప్రసాద్,** హైదరాబాద్
3. **పి.వి. రామశర్మ,** విశాఖపట్నం
4. **సి. శ్రీధర్ కుమార్,** గుంటూరు
5. **డి.ఎస్. చక్రవర్తి,** గుడివాడ
6. **సింహాద్రి నాగశిరీష -**
7. **ఓంకార్,** విశాఖపట్నం
8. **ఆనంద్,** సూర్యాపేట

### సాధారణ ప్రచురణకు ఎంపికైనవి

1. **కృష్ణ కిషోర్,** హైదరాబాద్
2. **మాచవోలు రమ -**
3. **బొమ్మన్,** విజయవాడ
4. **ఎన్‌వి రమణమూర్తి,** విజయవాడ
5. **గుత్తుల శ్రీనివాసరావు,** వేమగిరితోట



**వక్ఫ్ చట్ట సవరణలకు నిరసన పేరుతో ముస్లిం మతోన్మాదులు మరొకసారి రెచ్చిపోవడానికి పథకాలు వేస్తారన్న అంచనాలు ఉన్నాయి. కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని ఇచ్చే 370 రద్దు, అయోధ్యలో వివాదాస్పద స్థలం రాముడిదేనని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి అన్ని సమయాలలోను ముస్లిం మతోన్మాదులు దేశంలో రక్తపాతం సృష్టించడానికి పథకాలు వేశారు. హిందువుల శోభాయాత్రలపై దాడులు మరొకటి. ఇదంతా హిందువులను రెచ్చగొట్టి దేశంలో కల్లోలం తెచ్చి కేంద్ర ప్రభుత్వాన్ని అపఖ్యాతి పాలు చేయడమే ధ్యేయంగా ముస్లిం మతోన్మాదులు కదులుతున్నారు. వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం తరువాత ఇప్పుడు కూడా అలాంటి ప్రయత్నమే జరిగింది. వక్ఫ్ సవరణ చట్టం తీసుకువస్తే దేశంలో అలజడి తప్పదని ముస్లిం మతోన్మాద పార్టీలే కాదు, కొన్ని పాక్ అనుకూల భారత రాజకీయ పార్టీలు కూడా హెచ్చరించిన సంగతి తెలిసినదే.**

# వంగభూమిలో వక్ఫ్

వక్ఫ్ చట్ట సవరణతో ముస్లింల ఆస్తులు మొత్తం దోచుకుంటారన్న దుష్ప్రచారం మరింత తీవ్రం చేశారు. ఎంఐఎం రేపుతున్న అపోహలు, పార్లమెంటులో కొందరు విపక్ష నాయకులు ఇచ్చిన ప్రసంగాలు, వామపక్షాలతో పాటు జమాత్ ఉలేమా ఏ హింద్ అధ్యక్షుడు మౌలానా మహమూద్ మదానీ చేస్తున్న ప్రకటనలు ఇలాంటి ఒక అశాంతి వాతావరణాన్ని సృష్టించేందుకేనని అర్థమవుతుంది.

ఇందుకు తృణమూల్ కాంగ్రెస్ పాలనలోని పశ్చిమ బెంగాల్‌లో మంచి వేదిక. ఇప్పుడు రాష్ట్రం వైపు అందరి దృష్టి పడడానికి కారణం ఇదే. షేక్ హసీనా భారత్‌కు వచ్చిన తరువాత బాంగ్లాదేశ్ ఎలాంటి పరిస్థితులలో చిక్కుకుపోయిందో, పశ్చిమ బెంగాల్‌లో కూడా అదే పరిస్థితులు ఏర్పడ్డాయన్న వాదన ఎప్పుడో వచ్చింది. బాంగ్లా చొరబాటు దారులకు మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్‌ను అప్పగించడానికే మొగ్గు చూపుతున్నట్టు ఉంది. అంతవరకు తన కుర్చీ పదిలంగా ఉంటే చాలు. ఈ పరిస్థితులన్నీ అక్కడ అల్లర్లకు అనుకూలమే.

వక్ఫ్ చట్ట సవరణలకు నిరసన పేరుతో పశ్చిమ బెంగాల్‌లో మొదలైన ముస్లిం మతోన్మాదుల అరాచకం కేంద్ర బలగాలు రంగ ప్రవేశం చేయడంతో మటుమణిగాయి. ఏప్రిల్ 11న శుక్రవారం ప్రార్థనలు ముగిసిన తరువాత ఆరంభమైన ముస్లిం మతోన్మాదుల అరాచకం సరిహద్దు భద్రతా దళాలు, కేంద్ర రిజర్వ్ పోలీస్ బలగాల రాక తరువాత 14వ తేదీకి ఆగింది. బాంగ్లాదేశ్‌కు సరిహద్దుగా ఉన్న ముర్షిదాబాద్ జిల్లా ఈ అల్లర్లతో కుదేలయింది. అల్లర్లలో 12వ తేదీ ముగ్గురు మరణించడంతో కేంద్ర బలగాల మోహరింపు కోసం హైకోర్టు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చింది. యథా ప్రకారం బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అత్యంత బాధ్యతా రహితంగా ప్రకటనలు చేశారు. వక్ఫ్ చట్టానికి సవరణలు చేసింది తాను కాదని, కేంద్ర ప్రభుత్వమని; మీరు ఏదైనా తేల్చుకోవాలని అనుకుంటే ఢిల్లీతో పోరాడాలని మరింత రెచ్చగొట్టే ప్రకటన చేశారు. అంతేకాదు, ముస్లింలను ఏదో ఒకరకంగా బుజ్జగించాలని, వక్ఫ్ సవరణ చట్టం రాష్ట్రంలో అసలు అమలు చేసే ప్రసక్తే లేదనీ, ముర్షిదాబాద్‌లో ఆ మాటే వినిపించదని కూడా ప్రకటించారామె. కేంద్ర బలగాలను పంపాలని సాక్షాత్తు రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. అయినా కూడా వాటి రాక పట్ల తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మమతా బెనర్జీ నిరసన వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రాల వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమేనని పాత పాటే పాడారు. ఇక దాడుల లక్ష్యం హిందువులేనని, నాలుగు వందల కుటుంబాలు గంగానది దాటి మాల్డా జిల్లాకు కట్టుబట్టలతో వెళ్లిపోయాయని బీజేపీ నాయకుడు, శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి ఆరోపించారు. ఈ అల్లర్ల వెనుక కేరళ ఉత్పత్తి చేసిన ఎస్‌డీపీఐ (సోషల్ డెమాక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా. దీని అనుబంధ పీఎఫ్ఐ గతంలోనే నిషేధానికి గురైంది) ఉందని ఇప్పటికే నిఘా వర్గాలు అంచనాకు రావడం ఈ రక్తకాండకు కొస మెరుపు. ఇంతవరకు ఈ అల్లర్లకు ముగ్గురు బలయ్యారు. వందల సంఖ్యలో గాయపడ్డారు. 150 మందిని అరెస్టు చేశారు.

కేంద్రంతో తేల్చుకోండని మమతా బెనర్జీ, ఈ అల్లర్ల వెనుక ఉన్న భారీ కుట్ర గురించి తమ నాయకురాలు వద్ద గట్టి ఆధారాలు ఉన్నాయని టీఎంసీ ఎంపీ కునాల్ ఘోష్ వ్యాఖ్యానించడం విశేషం. ఈ కుట్ర వెనుక పారా మిలటరీ బీఎస్ఎఫ్, మూడు రాజకీయ పార్టీలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ అల్లర్లన్నీ బయటి నుంచి వచ్చిన వారు చేసినవేనని కునాల్ ఆరోపణ. ఇందులో బీఎస్ఎఫ్ పాత్ర ఏమిటో ఈ ఎంపీ చెప్పినది వింటే విస్తుపోతాం. సరిహద్దు భద్రతాదళంలో ఒక భాగం లాలూచి పడి, కొంత భాగం చూడకుండా విడిచి పెట్టిందని, ఆ ప్రాంతం నుంచే బయటివారు రాష్ట్రంలో ప్రవేశించి రక్తపాతానికి వడి గట్టారని కునాల్ వివరించాడు. అలాగే అల్లర్లు జరిపిన తరువాత




అవకాశం కోసం.. మతోన్మాదుల వీరంగం.. జమాత్ ఉలేమా ఏ హింద్ అధ్యక్షుడు మౌలానా మహమూద్ మదానీ.. ఎస్‌డీపీఐ సాక్షిగా..




**ఆవేశం ఎవరిదైనా ఆక్రోశం హిందువులదే. రోదిస్తున్న హిందూ కుటుంబం, ముర్షిదాబాద్ నుంచి మాల్డాకు హిందువుల సామూహిక వలస**

# మంటలు

యథేచ్ఛగా బయటకు పోవడానికి కూడా అవకాశం ఇచ్చారని ఆయన చెప్పాడు. నిజానికి ఏప్రిల్ 13న కూడా కొన్ని ప్రాంతాలలో దుండగులు అల్లర్లకు ప్రయత్నించారు. కానీ సరిహద్దు భద్రతా దళాలు చెదరగొట్టాయి. ప్రస్తుతం అక్కడ తొమ్మిది కంపెనీల బీఎస్ఎఫ్, ఎనిమిది కంపెనీల సీఆర్‌పీఎఫ్ నిఘా బాధ్యతను నిర్వహిస్తున్నాయి.

బెంగాల్ పోలీస్ వర్గాల కథనం ప్రకారం సోషల్ డెమాక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ) ఈ అల్లర్ల వెనుక ఉంది. దీని అనుబంధ సంస్థ పాప్యులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాను 2022లో కేంద్రం నిషేధించింది. ఇది దక్షిణ భారతదేశంలో సృష్టించిన రక్తపాతం తక్కువేమీ కాదు. ఎస్‌డీపీఐ సంస్థ ముర్షిదాబాద్ ప్రాంతంలోని ముస్లిం యువకులను వక్ఫ్ సవరణ చట్టాన్ని అడ్డం పెట్టుకుని రెచ్చగొట్టిందని పోలీసు శాఖ దర్యాప్తులో వెల్లడైంది. వక్ఫ్ సవరణతో ముస్లింలను సర్వం దోచుకోవాలని కేంద్రం కుట్ర పన్నిందని ఇంటింటికి తిరిగి ప్రచారం చేయించింది. ఈ విషయాన్ని సాక్షాత్తు ఇజాజ్ అహ్మద్ అనే వ్యక్తి కుటుంబీకులు చెప్పారు. ఇజాజ్ పోలీసులతో ఘర్షణ పడి ఆసుపత్రి పాలయ్యాడు. తరువాత ఏప్రిల్ 12న చనిపోయాడు. ముర్షిదాబాద్ ప్రాంతంలో ఎస్‌డీపీఐ దుష్ప్రచారం నిర్వహించిందని అతడి కుటుంబీకులు చెప్పారు. 11వ తేదీన శుక్రవారం ప్రార్థనల తరువాత చెలరేగిన అల్లర్లు దాని ఫలితమే. మొదటి రోజు మూడు గంటల పాటు గృహదహనాలు, విధ్వంసం, ఆస్తుల దోపిడీ యథేచ్ఛగా సాగిపోయాయి. పైగా ముర్షిదాబాద్ బాంగ్లాదేశ్‌కు సరిహద్దులలోనే ఉంది. 12వ తేదీ శనివారం కూడా అల్లర్లు కొనసాగాయి. ఆ రోజే తండ్రీకొడుకులు హరగోవింద్ దాస్, చందన్ సహా ముగ్గురు చనిపోయారు. మొత్తంగా ఈ పరిణామాలు ముర్షిదాబాద్ ప్రాంత హిందువులను తీవ్రంగా భయపెట్టాయి. ఇందుకు నిదర్శనంగా వందల సంఖ్యలో హిందువులు పడవల మీద గంగానది దాటి మాల్డా చేరుకుంటున్నట్టు చూపే వీడియో వెలుగులోకి వచ్చాయి.

నిజానికి విధ్వంసకారులు ముందస్తు ప్రణాళికతోనే ఉన్నారు. ఏప్రిల్ 8న 12వ జాతీయ రహదారిని దిగ్బంధనం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు మీద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆ రోజే సంతకం చేశారు. ఆందోళనకారులు పోలీసు వాహనాలకు నిప్పు పెట్టారు. స్థానిక ఎంపీ ఖలీలుర్ రహమాన్ కార్యాలయం మీద దాడి చేశారు. నిమితియా రైల్వే స్టేషన్‌లో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగించారు. 11వ తేదీకి అల్లర్లు తీవ్రమయ్యాయి. అప్పటికి ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేయడం ఆరంభించారు. మొదట నిరసన కార్యక్రమం శాంతియుతంగానే ప్రారంభమైనా, అది తమ సంప్రదాయం కాదని నిరసనకారులు గట్టిగా నమ్మి అల్లర్లకు పాల్పడ్డారు. వక్ఫ్ వ్యతిరేక నిరసనలు తరువాత అల్లర్లుగా పరిణమించి సూతి, ధౌలియన్, జంగీపూర్, షంషేర్‌గంజ్ ఇతర ప్రాంతాలకు విస్తరించాయి. ఈ ప్రాంతాలన్నీ పూర్తి నిర్మానుష్యంగా ఉండిపోయాయి. భద్రతా బలగాలు కవాతు నిర్వహించాయి. గంగానది దాటి మాల్డా చేరుకున్న వారికి అధికారులు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. వీరిలో కొందరి ఇళ్లను విధ్వంసకారులు తగులబెట్టారు.

ముర్షిదాబాద్ జిల్లా మత కల్లోలాలతో అట్టుడుకుతున్నట్టు ఉడుకుతున్నా ముస్లిం మత పెద్దలు రెచ్చగొట్టే ప్రకటనలు మానలేదు. ఏప్రిల్ 12న జమాత్ అధిపతి మహమ్మద్ మాదానీ చెప్పిన మాటలే ఇందుకు నిదర్శనం. వక్ఫ్ చట్ట సవరణ బోర్డులు సమర్థంగా పనిచేయడానికి కాదని, స్వార్థ ప్రయోజనాలకేనని ఆరోపించారు. రాజకీయ దురుద్దేశాలతో రూపొందించిన ఈ సవరణ ముస్లింల ఆస్తులను ఆక్రమించుకోవడానికే ఉపయోగ పడుతుందని, కాబట్టి నిరసనలు చేయాలని, కానీ అవి శాంతియుతంగానే ఉండాలని చెబుతున్నాడు. ఇతడు శాంతియుతంగా నిరసనలు జరపాలని నొక్కి చెప్పాడంటే, అందులో హింసాకాండను మరచి పోవద్దు సుమా అన్న ధ్వనే ఉన్నదనిపిస్తుంది. ఈ ‘శాంతియుత’ నిరసనలు అన్నిచోట్లా చేయాలని కూడా పిలుపునిచ్చాడు.

ఈ అల్లర్లు రాజకీయ ప్రేరేపితమేనని పోలీసులు ఈ పర్యాయం గట్టిగానే నమ్ముతున్నారా? ఇలాంటి అభిప్రాయానికి కొంతవరకు రావచ్చు. పశ్చిమ బెంగాల్ పోలీసులు మొత్తం తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలే. అయినా కొన్ని చేదు వాస్తవాలు వాళ్లని ఒక అభిప్రాయానికి తీసుకువెళ్లాయి. ఈ అల్లర్లలో కుర్రకారు జోరు ఎక్కువగా ఉంది. సామాజిక మాధ్యమాల ద్వారా ముస్లిం మతోన్మాద వర్గాలు చేసిన వక్ఫ్ వ్యతిరేక ప్రచారం దారుణంగా ఉంది. కొందరు ఇంటింటికీ తిరిగి లేదా సామాజిక మాధ్యమాలతో చేసిన ప్రచారంలో ఎక్కువ భాగం ముస్లింలను సర్వం దోచుకుంటారన్నదే కనిపించింది. వక్ఫ్ సవరణ అంటే ‘ముస్లింల ఇళ్లు స్వాధీనం చేసుకుంటారు. మసీదులను కూలగొడతారు. ఆఖరికి ముస్లింలకు చెందిన శ్మశాన వాటికలను కూడా కేంద్ర ప్రభుత్వం దిగమింగుతుంది.’ ఈ మాటలు ముర్షిదాబాద్‌కు వలస వచ్చిన కూలీలను తీవ్రంగా భయపెట్టాయట. వీళ్లే కూలీలు. వీళ్ల ఆస్తులు కేంద్రం తీసేసుకుంటుందని వణికి పోయారట. అందుకే 14-19 సంవత్సరాల వయసు ఉన్న యువకులు వీధులలోకి వచ్చి ఏప్రిల్ 11 శుక్రవారం వీరంగం వేశారట.

మొదటి దశలో రోడ్లను దిగ్బంధనం చేశారు. ఈ దిగ్బంధనం ఒక రాత్రంతా సాగింది. తరువాత ఒక పథకం ప్రకారం హింసాకాండకు, రక్తపాతానికి దారి తీసింది. షంషేర్‌గంజ్, జంగీపూర్, ధౌలియాలలో ఈ పరిణామాలు స్పష్టంగా కనిపించాయి. ఒక జాతీయ ఆంగ్ల చానల్ ఇచ్చిన

సమాచారం ప్రకారం పోలీసు వాహనాలే కాదు, అంబులెన్సులు, హిందువుల ఇళ్లు, రైళ్లు కూడా దగ్ధం చేశారు. ఏప్రిల్ 9 నుంచి ఈ కల్లోలిత ప్రాంతంలో సీనియర్ పోలీసు అధికారుల నాయకత్వంలో పోలీసు పహారా ఉన్నప్పటికీ అల్లర్లు అదుపులోకి రాలేదు. ఈ చానల్‌కు ఒక పోలీసు అధికారి ఇచ్చిన సమాచారం ఇలా ఉంది: ‘అనేక కోణాల నుంచి దాడులు ఆరంభించారు. అవి వ్యూహాత్మకంగా, ఆకస్మికంగా మొదలయ్యాయి. ఇవన్నీ ఒక పథకం ప్రకారం జరిగిన అల్లర్లు. కుట్రదారుల వెనుక పెద్ద బలగమే ఉంది’. ఆ శుక్రవారం ప్రార్థనలు పూర్తి కాగానే మొదలైన అల్లర్లను గమనించినా వీటి వెనుక ఎంత పకడ్బందీ పథకం ఉందో అర్థమయింది అంటారాయన. రోడ్ల మీద అల్లర్లకు దిగిన మూకలతో పోలీసులు పోరాడుతుంటే, ఒక మూక వెళ్లి హిందువుల ఆస్తులను, ఇళ్లను, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసింది. కొన్ని హిందూ ఆలయాలు కూడా దాడికి గురయ్యాయి. ముర్షిదాబాద్ ప్రాంతంలో గట్టి పట్టున్న ఎస్‌డీపీఐ ఈ అల్లర్ల వెనుక ఉన్నదన్న అనుమానం ఇప్పుడు అందరిలోను వచ్చింది. దీని అనుబంధ సంస్థ పీఎఫ్ఐ సరిహద్దు ప్రాంతాలలో పట్టును సాధించింది. మరో మతోన్మాద సంస్థ ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ పాత్ర గురించి కూడా అనుమానాలు ఉన్నాయి.

ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లో ముస్లింలు 33 శాతం ఉన్నారు. ముస్లిం జనాభా పెరుగుదల వామపక్ష ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జరిగిందని మమత ఆరోపిస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ చొరబాటుదారుల ఆస్తులు కాపాడడమే తన ప్రధాన ధ్యేయంగా ప్రకటించారామె. కాబట్టి బాంగ్లా చొరబాటుదారులకు తలుపులు తెరవడంలో వామపక్ష ప్రభుత్వానికీ, మమతా బెనర్జీ ప్రభుత్వానికీ తేడా ఏమీ లేదు. కొన్ని వాస్తవాలు ఇప్పుడైనా జాతికి తెలియాలి. బెంగాల్ ఎన్నికలు జరిగితే హింస జరుగుతుంది. ప్రతి దసరాకు హింస జరుగుతుంది. కానీ ఎప్పుడు హింస జరిగినా నష్టపోయేది హిందువులే. వామపక్ష ప్రభుత్వం మూడున్నర దశాబ్దాలు, మమత ఏలుబడి పదిహేనేళ్లు కలిపి అర్థశతాబ్దంగా బెంగాల్ హిందువులు మాడిపోతున్నారు. పైగా బాధితులంతా హిందువులే అయినా ఈ దారుణం గురించి భద్రలోక్ ప్రజానీకానికి పట్టడం లేదు. అత్యంత అపాయకరమైన, హీనమైన ఉదారవాదాన్ని పశ్చిమ బెంగాల్ భద్రలోక్ సమాజం అనుసరిస్తున్నది. కాబట్టి హిందూ సమాజంలోని కింది తరగతులే బెంగాల్‌లో దారుణంగా నష్టపోతున్నాయి. వారి ధనప్రాణ మానాలకు కాస్త కూడా రక్షణ లేదు. గవర్నర్‌కు విలువ లేదు. పోలీసులంతా అక్షరాలా మమతకు బానిసలు. ఇక అక్కడ హిందువులకు ఎవరు రక్షణ?

– జాగృతి డెస్క్



# భారత

**తమిళనాడులోని ఈరోడ్ పట్టణంలో డిసెంబరు 22, 1887న పేదరికం తాండవిస్తున్న ఆ ఇంట్లో పదిమంది హడావిడిగా ఉన్నారు. లోపలినుంచి మూలుగు వినబడుతోంది. కాసేపటికి పసిపిల్లవాడు గుక్క తిప్పుకోకుండా ఏడుస్తున్న శబ్దం వినపడింది. అంతవరకు ముందు గదిలో కూర్చుని వచ్చిన అతిథులతో మాట్లాడుతూన్న శ్రీనివాస అయ్యంగార్ ఏడ్పు వినగానే ఒక్కసారిగా లేచి లోపలికి పరుగెత్తాడు. “మొగపిల్లవాడు పుట్టాడు. సుఖ ప్రసవమే...” అని ఇంకేదో అంటూ తనకు బహుమానం కావాలన్నట్లుగా చెప్పుకుపోతున్న మంత్రసాని నుంచి తియ్యని మాటలు విన్నందుకు అందరికీ స్వీట్లు పంచిపెట్టాలని ఆయన అనుకున్నాడు. కాని జేబులో చిల్లిగవ్వ కూడ లేదు. వంటింట్లో డబ్బాలో కొద్దిగా పంచదార ఉంటే అందరికి పంచాడు. అతని అదృష్టాన్ని మెచ్చు కుంటూ వచ్చిన వారంతా వెళ్లిపోయారు. జన్మించిన తిథివారనక్షత్రాలు గమనించి శుభప్రదమే అనుకున్నారు అంతా. అనంతర కాలంలో మహాగణిత శాస్త్రజ్ఞుడుగా ప్రపంచఖ్యాతి గాంచిన శ్రీనివాస రామానుజమే ఆనాడు జన్మించిన పసివాడు.**

శ్రీనివాస అయ్యంగార్ కుంభకోణం పట్టణంలో బట్టలకొట్టులో చిన్న గుమాస్తా. వారసత్వంగా ఆయన్ని బాధపెడుతున్న దారిద్ర్యమే ఆయన కుమారుడికి కూడా సంక్రమించింది. రామానుజం బాల్యమంతా ఆర్థికపరమైన ఇబ్బందులతోనూ, ఈతి బాధలతోనూ గడిచింది. అయినప్పటికీ ఏదో విధంగా తన ఏడవ యేట కుంభకోణంలోని టవున్ హైస్కూల్‌లో చేరాడు. ఆయనకు చిన్నప్పటి నుంచీ కూడా గణితశాస్త్రం మీద విశేషమైన ఆసక్తి ఉండేది. హైస్కూలులో చదువుకునే రోజుల్లోనే కళాశాల లైబ్రరీనుంచి కార్ వ్రాసిన ‘సినాప్సిస్ ఆఫ్ ప్యూర్ మాథమెటిక్స్’ పుస్తకం తెచ్చి, దాన్ని చదవటంలో ఆయన పూర్తిగా నిమగ్నుడై ఉండేవాడు. 16 సంవత్సరాలు వచ్చేసరికి మెట్రిక్ పరీక్ష ప్యాసయ్యాడు. ఆ పరీక్షలో గణితంలో మార్కులు బాగా వచ్చిన ఫలితంగా లభించిన “సుబ్రహ్మణ్యం స్కాలర్‌షిప్” సహాయంతో కుంభకోణంలోనే ప్రభుత్వ కళాశాలలో ఎఫ్.ఎ.లో చేరాడు. తరగతిలో వింటున్న సబ్జెక్టు ఏదైనప్పటికీ ఆయన మనస్సు మాత్రం గణితశాస్త్రం మీద కేంద్రీకృతమై ఉండేది. దానిమూలంగా ఇతర సబ్జెక్టులను పట్టించుకోకుండా గణితంలోనే అనేక కొత్తమార్గాలు పరిశోధిస్తూ ఉండేవాడు. దీంతో ఎఫ్.ఎ. మొదటి సంవత్సరం ఫెయిల్ అయ్యాడు. స్కాలర్‌షిప్ పోగొట్టుకున్నాడు. రామానుజం తర్వాత ఏదో తంటాలుపడి మద్రాసు (ప్రస్తుతం చెన్నయ్) పచ్చయప్పాస్ కాలేజీలో చేరారు. అయితే అనారోగ్యం కారణంగా చదువు మధ్యలోనే విరమించుకోవలసి వచ్చింది. ఆయన చదువును ఆపేసినప్పటికీ గణితంలో కృషి మాత్రం ఆపలేదు.

రామానుజంకు 1909లో వివాహం జరిగింది. ఏపాటు తప్పినా సాపాటు తప్పదుగదా! అంతేకాకుండా ‘తాదూర కంత లేదు మెడకో డోలు’ అన్న చందంగా భార్య ఇంటికివచ్చేసరికి అన్నానికి సంపాదించుకోవలసిన అవసరం వచ్చింది ఆయనకు. వారసత్వంగా వచ్చిన దరిద్రానికి తోడు తండ్రి తరహాలోనే రామానుజానికి కూడా గుమాస్తా ఉద్యోగం వచ్చింది. తెలిసినవారి సిఫారసుతో తంటాలు పడి మద్రాసు పోర్టు ట్రస్ట్‌లో ఉద్యోగానికి కుదిరాడు. నెలకు 25 రూపాయల జీతం. బాల్యంలోనే అబ్బిన గణితశస్త్ర జిజ్ఞాస ఈ పోర్టు ఉద్యోగంలో కూడా ఆయన్ను వదలిపోలేదు.

దున్నలబండిలా మెల్లగా సాగిపోతున్న రామానుజం జీవితంలో, ఆయన శ్రేయోభిలాషులు ఇచ్చిన సలహాలు ఆయనకు గొప్ప ముప్పును తెచ్చిపెట్టాయి. వారి సలహా ప్రకారం గణితశాస్త్రంలో తాను చేసిన పరిశోధనలను పరిశోధనలను కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలోని ట్రినిటీ కాలేజీలో ఆచార్యుడుగాఉన్న జి.హెచ్.హార్డికి పంపించాడు. హార్డీకి రాసిన లేఖలో రామానుజం రాశాడు.

“విశ్వవిద్యాలయాలలో సంప్రదాయబద్ధంగా అనుసరిస్తున్న నిర్ణీతమైన పద్ధతిలో నేను ఉండలేను. నాకంటూ ఒక సొంత పంథాను నేను అనుసరిస్తు న్నాను. నేను విభిన్న శ్రేణులలో (Divergent series) ప్రత్యేక పరిశోధన జరిపాను. అందులో నేను సాధించిన ఫలితాలను చూసిన స్థానికంగా ఉండే గణితశాస్త్రవేత్తలు ఆశ్చర్యపోయారు. అత్యున్నత శ్రేణిలో ఉన్న నా భావాలను వారు అర్థం చేసుకోలేక పోతున్నారు.” ఈ ఉత్తరంలోనే చివరగా తన ఫలితాలన్నింటినీ రాసి “ఈ విషయాలు నేను మీకు చెప్పగానే పిచ్చాసుపత్రే నాకు శరణ్యమని మీరు బహుశః సూచిస్తారు.” అన్న వాక్యం కూడా రామానుజం రాశారు. ఆ పరిశోధనలలో రామానుజం ప్రదర్శించిన ప్రతిభా వ్యుత్పత్తులకు ఆశ్చర్యపడిన హార్డీ, వెంటనే రామానుజాన్ని కేంబ్రిడ్జికి

# జాతిలో ఓ అద్భుతం



శ్రీనివాస రామానుజన్
డిసెంబర్ 22, 1887–ఏప్రిల్ 26, 1920

ఆహ్వానించాడు. మద్రాసు విశ్వవిద్యాలయం ఇచ్చిన కొద్ది సహాయం ఆధారంగా, అనేక ఆచారవ్యవహారాల కట్టుబాట్లను దాటి, చిట్టచివరకు రామానుజం కేంబ్రిడ్జికి ఏప్రిల్, 1914లో చేరుకోగలిగాడు. ట్రినిటీ కళాశాల కూడా ఆయనకు ఉపకార వేతనం యిచ్చింది.

జన్మాంతర సంస్కారంవలన ఆయనలో ప్రాదుర్భవించిన ప్రతిభ విశిష్ట స్వరూపంలో కనిపించసాగింది. ఈనాటి గణిత శాస్త్ర పంథాలో, ఈనాటి క్రమంలో ఆయన పరిశోధనలు ఉండేవి కాదు. నిజానికి ఆయన ప్రతిభ ఈనాటిదైతే కదా ఈ పద్ధతిలో ఉండేందుకు! ఏనాటి ప్రతిభో అది. ప్రొఫెసర్ హార్డీ, లిటిల్‌వుడ్ ప్రభృతులు రామానుజన్‌కు ఆధునిక శాస్త్రీయ పద్ధతిలో గణితశాస్త్రం బోధిస్తూ, ఆయన పరిశోధనలను ఒక రూపంలో అనుసరిస్తూ, ఆయన సాహచర్యంలో అనేక విషయాలు తాము గూడ నేర్చుకోగలిగారనటంలో ఆశ్చర్యమేమీ లేదు.

రామానుజం ప్రతిభకు ఆశ్చర్యపడిన ప్రొఫెసర్ హార్డీ ఇట్లా అన్నారు: "అధునాతన గణితశాస్త్రాన్ని ఈయనకు నేర్పాలంటే ఏం చెయ్యాలి? ఆయన విజ్ఞానపుటవధులు ఎంత మహత్తరంగా ఉన్నాయో అంత స్వల్పంగా కూడా ఉన్నాయి. పాతవిగాని, కొత్తవిగాని, సత్యంగాని, అసత్యంగాని ఆయన పరిశోధనలన్నీ వివిధ విషయాల సమ్మిశ్రణంతో కూడిన ఉపపత్తులు కలిగి, సృజనాత్మకమైన, వినూత్న ప్రతిభతో ఉండి, దానికి ఆయనే అన్వయాన్ని సరిగా ఇవ్వలేనంత గాఢంగా ఉండేవి."

ఇంగ్లండులో ఉన్న రోజుల్లో రామానుజం ఒక్క గణితశాస్త్రంలోనే కాక, సాహిత్యం, వేదాంతాలలో కూడా, ప్రత్యేకంగా, విచిత్రంగా, అకస్మాత్తుగా కనిపించిన ప్రతి చిన్న విషయంపైన అభిలాష చూపిస్తూ ఉండేవారు. ఆయన ఏర్పరుచుకున్న ఆ అతి చిన్న గ్రంథాలయంలో కూర్చుని తన పుస్తకాలుంచుకునే "సర్కిల్ స్వీరర్సు" పరికించి అది ఒక ప్రత్యేకతతో ఉన్నట్లు భావించి దానిపై పరిశోధన చేసి, అతి చిన్న విషయంలోంచి కూడా ఒక మహత్తర గణితశాస్త్ర సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తూ ,1913 ది ఇండియన్ మేథమెటికల్ సొసైటీ జర్నల్‌లో "స్క్వేరింగ్ ది సర్కిల్" అనే వ్యాసం కూడా రాశారు.

అహోరాత్రాలు పరిశోధనలో ఉండి, ఇతర విషయాలన్నింటినీ విస్మరించిన కారణంతో ఆయనకి కొద్దికాలంలోనే (1917 వచ్చేసరికి) ఆరోగ్యం చెడి, క్షయవ్యాధి లక్షణాలు జనించాయి. కొంతకాలం, వేల్సు, 'మాట్‌లాక్'లలోని క్షయవ్యాధి శానిటోరియంలో చికిత్స పొందిన తర్వాత ఆరోగ్యం బాగుపడుతున్న లక్షణాలు కనిపించాయి. భవిష్యత్తుకు అది ఆయనకు ఆశాజ్యోతిలా కనిపించింది. దానికి తోడు 1918లో ఎఫ్.ఆర్.ఎస్ (ఫెలో ఆఫ్ రాయిల్ సొసైటీ ఆఫ్ లండన్) హోదా లభించింది. ఆ ఘనతను పొందిన ప్రప్రథమ భారతీయుడు ఆయనే. ఆయన పరిశోధక వ్యాసాలు అనేక పత్రికల్లో, అనేక దేశాల్లో, అనేక భాషల్లో ప్రచురితమయ్యాయి. ఇదంతా ఆయన జీవనజ్యోతికి దేదీప్యమానమైన ప్రతిభను ఇస్తుందని ఆశించినవారికి, ఆయనకు ఆ చివరి రోజులలో కలిగిన విజయాలు, ఆరిపోయే దీపం ఒక్కసారి ఘనంగా వెలిగి నశించినట్లు అనిపించింది.

దాదాపు పూర్తిగా కోలుకున్నాడనుకున్న తర్వాత 1919లో రామానుజన్ భారతదేశానికి తిరిగి వచ్చాడు. ఎక్కడ చూసినా ఆయన ప్రతిభ వ్యాపించింది. కాని విధి దానిని చూడలేకపోయిందో ఏమో! హఠాత్తుగా ఏప్రిల్ 22, 1920వ తేదీన ఆ మేధావిని ఎత్తుకు పోయింది. ఈ విధంగా తన జీవితమే పరిశోధనగా, పరిశోధనే జీవితంగా గడిచిన ఆ జీవితం 32 ఏండ్ల స్వల్ప వ్యవధిలోనే ముగిసి పోయింది.

మరణించిన తర్వాత కూడా రామానుజన్ పరిశోధక వ్యాసాలు, ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మన్ భాషలలోని అనేక గణితశాస్త్ర పత్రికల్లో ప్రచురిత మయ్యాయి. ఆయన పరిశోధనలు తర్వాతి కాలంలో యల్.జె.మోర్డెల్, హెచ్.బి.సి.డార్లింగ్, సి.ఏ.మెక్ మోహన్ ఇత్యాది గొప్ప గణితజ్ఞుల వ్యాసాలకు ఆధారాలయ్యాయి.

1921లో ప్రచురించిన 'ప్రొసీడింగ్స్ ఆఫ్ ది రాయల్ సొసైటీ'లో రామానుజం మృతిపట్ల సంతాపం తెలుపుతూ ప్రొఫెసర్ హార్డీ అనేక పేజీలు రాశారు. ప్రొఫెసర్ హార్డీ శ్రీ రామానుజం ప్రతిభను అంచనావేస్తూ "ఆయన ప్రతిభ, విభజనల సిద్ధాంతం (Theory of Partions) ఊనేంద్రియ కార్య సిద్ధాంతాల్లోనూ (Theories elliptic functions) వితత భిన్న సిద్ధాంతం (Theory of continued fractions)లోనూ మహోత్కృష్టతను ప్రదర్శిస్తోందని" రాశారు.

ఆయన అతి కులాసాగా అంకెలతో ఆటలాడుకుంటూ ఉండేవాడు. ఆయనకు అనూహ్యము, అనన్యమునైన ధారణాశక్తి ఉండేదని హార్డీ చెప్పారు. "సంఖ్యల వివిధ ప్రత్యేకతలన్నీ ఆయనకు కరతలామలకాలు. ప్రతి ఒక్క 'సంఖ్య' కూడా ఆయనకు అత్యంత ఆప్తమిత్రునిలా ఉండేవి" అని మిస్టర్ లిటిల్‌వుడ్ ప్రశంసించాడు. ఆయనకు అంకెలతో తమాషా చేయటంలోనూ, గణితంలో అనన్య ప్రతిభ ప్రదర్శించటంలోనూ ఎంతో సద్యోస్ఫూర్తి ఉండేది.

ఒకసారి రామానుజానికి శరీరంలో అస్వస్థతగా ఉండగా చూడటానికి వచ్చిన ప్రొఫెసర్ హార్డీ తను ఎక్కి వచ్చిన కారు నెంబరు 1729 అని యథాలాపంగా చెప్పాడట. అది వింటూనే రామానుజం "ఇది చాలా తమాషా సంఖ్య; దీనిని రెండు విధాలుగా, రెండు ఘనముల మొత్తంగా రాయవచ్చు, అందునా అత్యంత చిన్నదేమంటే అవి ఏ మాత్రం తడుముకోకుండా $1729= 1^3+12^3=9^3+10^3$ అంటూ సమాధానం చెప్పాడుట. ఇది అతని మేధాసంపత్తిని, సద్యోస్ఫూర్తిని సూచించే మచ్చుతునక.

"రామానుజానికి సరితూగే పెద్ద శాస్త్రజ్ఞులు ఉన్నారు గాని ఆయన కృషిచేసిన శాస్త్ర విభాగాలలో ఆయనతో తూగే వారు గడచిన 36 ఏళ్లలో ఎవరూ లేరు. అతని కతడే సాటి" అని అతనిని అభినందిస్తూ ప్రొఫెసర్ హార్డీ (1920కి ముందు) చెప్పాడు.

ఈనాడు రామానుజం జీవించి ఉన్నట్లయితే, ప్రఖ్యాత భారతీయ శాస్త్రజ్ఞుడు సి.వి.రామన్ మహోదయునకు సరితూగే స్థాయిలో విశ్వవిఖ్యాతి నార్జించి ఉండేవాడని భావించేవారనేకమంది ఉన్నారు.

(జాగృతి- 21.12.1962, 28.12.1962)

# వ్యాఖ్యాన

'భారతీయ తత్త్వశతకం' కవయిత్రి.
నవ కవితా కదంబం, అంతకు మూడేళ్ల ముందు 'భావతరంగాలు' పేరిట తొలిగా కవితల సంపుటికి రచయిత్రి.
'మరో మాయాబజార్' అంటూ వెలువడిన కథల పుస్తక కర్త.
తండ్రి సాహితీవేత్త, తల్లి అధ్యాపకురాలు కాబట్టి సహజ సిద్ధంగానే ఇంతటి భావ ప్రకటన శక్తి మంగిపూడి రాధికకు అలవడిందని మనం అనుకుంటాం. విజయనగరం అని తన స్వస్థలం పేరు కలకాలం నిలిచేలా 'స్వర్ణ వారసత్వ' సంస్థ వ్యవస్థాపన చేశారు కనుక నిర్వాహక ప్రముఖురాలిగా సంభావిస్తాం. వీటన్నింటికీ తోడు, ప్రతిష్ఠాత్మక సమ్మేళనాల వ్యాఖ్యాతగా తనదైన విలక్షణతను ఎప్పటికప్పుడు ప్రస్ఫుటం చేస్తుండటం స్వరతపస్సు అనాల్సిందే!
వ్యాఖ్యాన రంగాన ఇంత మేటి విశిష్టతకు ఎంతో నేపథ్యముంది. "తెలుగుభాషను పరిపుష్టం చేయటం, నిర్వహణ వ్యవస్థ నిబద్ధతకు దీటుగా సాంస్కృతిక సదస్సులు నిర్వహించటం నా / మా జీవిత లక్ష్యాలు" అని ఒక సందర్భంలో ఆమె అనడం ఇక్కడ ప్రస్తావనార్హం.
భాగ్యనగరం వేదికగా వరసగా రెండు రోజులు ఏర్పాటైన రెండు విభిన్న భారీ సభలకు కీలక సంధాన / నిర్వహణ పాత్రధారి రాధికే!
అంతర్జాతీయ స్థాయిన ఆహ్వానితులతో తెలుగుకు పురస్కృత పట్టం కట్టిన మేటి ఘట్టం.
తెలుగునాట విజయనగరం మాదిరిగానే – దేశీయంగా మహారాష్ట్ర, అంతకుముందు సింగపూర్‌తో తనకు భాషా సాహితీ సాంస్కృతిక కళానుబంధం.
ఉత్తర అమెరికా తెలుగు సంఘం దాదాపు ఐదేళ్ల క్రితం నిర్వహించిన సమావేశ శీర్షిక 'నారీ – సాహిత్య భేరీ' నాదనినాదాల సమ్మిళితమైన ఈ సప్త అక్షరాలే సదా సాకారం కావాలన్నదే అభిమతం.
వ్యాఖ్యాతకు సమయస్ఫూర్తి ఎంత ధాటిగా ఉంటే, ప్రేక్షకులూ వీక్షకులకి రసాస్వాదన శక్తి అంతగట్టి. అప్పుడే వేదికమీదా ముందూ కూడా తెలుగు వెలిగి తీరుతుందన్నది ఆమె స్వానుభవం. వివరాలు...



మంగిపూడి రాధిక

తెలుగు, ఆంగ్లభాషల్లో పలు పుస్తకాలందించిన కొటికలపూడి కూర్మనాథం బొబ్బిలి ప్రాంత ఆస్థాన సాహితీమూర్తుల వంశీకులు. విజయనగరం మహారాజా కళాశాలలో మూడు దశాబ్దాల బోధన అనుభవం. దేవులపల్లి కృష్ణశాస్త్రి, బాలాంత్రపు రజనీకాంతారావు వంటి సాహిత్య, సంగీత సుప్రసిద్ధులతో ఆత్మీయబంధం. తాను 'కవికోవిద' అనిపించుకున్నారు.

అప్పట్లోనే తనకు 38 ఏళ్ల ప్రాయాన విశేష గేయ రచనల పుస్తకాన్ని ప్రచురించారు. పేరు 'నవనందిని.' ఆయన ఆంగ్ల కవితలన్నింటినీ తిరుమల –తిరుపతి దేవస్థానం ఏడేళ్ల కిందట పుస్తకంగా వెలువరించింది. సంగీత రంగంలోనూ దక్షత కనబరచిన ఆ ప్రతిభను ప్రశంసిస్తూ ప్రపంచ స్థాయి సంస్థ పురస్కృతి ప్రకటించింది. సప్తగిరులు, కిన్నెర వీణ, అంతర్వాహిని, భావరాగాలు, మానవ మాధవం... మరికొన్ని కావ్యాలు.

తత్వచింతన నిండిన గీతికలను కూర్మనాథం ప్రచురించి ప్రాచుర్యానికి తెచ్చారు. ఈ ప్రత్యేకతలను వారసత్వంగా పుణికిపుచ్చుకున్న రాధిక తత్వశాస్త్రంలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ అయ్యారు. పరిశోధన కృషినీ నిర్వర్తించారు.

ఇప్పటికి రమారమి దశాబ్దం నాటి ముచ్చట. సింగపూర్‌లో ప్రపంచ సాహితీ సదస్సును ఉద్దేశించి మాట్లాడటంతో, ఆమె కళాయానం ఆరంభమైంది. అనేకానేక సమ్మేళనాల పరంపరకు నిండుదనం తెచ్చారు. ఎన్నెన్నో కార్యక్రమాల నిర్వహణపరంగా, ప్రణాళికల రూపకల్పన సంబంధంగా ప్రముఖ పాత్ర వహించారు. ప్రధాన నిర్వాహక బృంద ప్రతినిధి అయ్యారు. సాహితీ సదస్సుల విశేష సంచికలకు సంపాదక బాధ్యురాలయ్యారు.

ఆకాశవాణి ప్రసంగ, ప్రసార అంశాలెన్నింటికో ఆమె సమన్వయకర్తగా నిలిచారు. సింగపూర్ నుంచి ప్రాతినిధ్య విధులు చేపట్టారు. అలా సింగపూర్‌లో, అల సింగపురంలో అనేలా తెలుగువారంతా కలిసి తీసిన లఘుచిత్రానికి పరిపూర్ణ రచనా సహకారం అందించారు. కథల సంపుటికి ప్రచురణ బాధ్యత చేపట్టిన వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సంస్థది ముప్ఫయి వసంతాలకు పైగా సుదీర్ఘ చరిత్ర.


తెలుగు సాహిత్య వేదికగా, సేవ – ధార్మిక వ్యవస్థగా ఉన్న ఇది ప్రచురణ, నిర్వహణ రంగాల్లో ముందు వరస. సృజనాత్మక రచనలు, సంగీతం, మరెన్నో లలిత కళల విస్తృతికి మూలమవుతూ వస్తోంది. అమెరికాలోని తొలి వెలుగు పత్రికల్లో ఎంతగానో పేరొందిన 'మధురవాణి' ప్రారంభకులూ నిర్వాహకులూ అయిన వంగూరి చిట్టెన్‌రాజు ఈ ఫౌండేషన్ వ్యవస్థాపకులు. స్వస్థలం కాకినాడ ప్రాంతం. విఖ్యాత సంస్థ వంశీ ఇంటర్నేషనల్ సంస్థాపకులు రామరాజు అర్ధశతాబ్దికి పైగా సారస్వత, సాంస్కృతిక, సేవారంగాల్లో యశస్వి. పన్నెండు దేశాల్లోని పలు రంగాల ప్రతిభామూర్తులను ఈ తెలుగు సంవత్సర సందర్భాన సత్కరించినవారు. ప్రవాస భారతీయులు అనేకమందికి పురస్కార ప్రదానం చేసినవారు. 'శిరోమణి' గ్రహీత.

భాగ్యనగరాన ఇటీవలి ఘన కార్యక్రమాలకు సంయుక్త నిర్వాహకత్వం వహించింది శ్రీ సాంస్కృతిక కళాసారథి సంస్థ. పుస్తక పరిచయాలతోపాటు శాస్త్రీయ సంగీత రంగం గురించిన ప్రసంగాల నిర్వాహక వ్యవస్థ. అరుదైన కళారూపాల సమాదరణకు పేరొందిన ఈ సంస్థకు అత్యంత ముఖ్యులు మంగిపూడి రాధిక. సింగపూరుకు తలమానికమైన రీతిన నిర్వహణం. ఆమె శతక పుస్తకాన్ని ఆస్ట్రేలియన్ సంస్థ ప్రచురణకు తెచ్చింది. ముంబయి జనరంజని, మహారాష్ట్ర

రచయితల సంఘం, నార్వేలోని 'వీధి అరుగు', ఇంకా ఎన్నెన్నో సంస్థలతో ఆమెది అక్షర బంధం.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించటం, కథల పోటీల్లో ప్రథమ బహుమతులు పొందడం, మరీ ముఖ్యంగా వ్యాఖ్యాతిగా సింగపూర్‌లో అప్పట్లోనే ప్రత్యేక పురస్కృతులు అందుకోవడం, తెలంగాణ ప్రభుత్వం నుంచి 'మేటి మహిళ' పురస్కారం, అంతర్జాతీయ సాహితీ బహూకృతులు – తన మధుర అనుభవాలు. దక్షిణాఫ్రికాలోని తెలుగు సంఘం నుంచి ప్రపంచ స్థాయి ప్రవాస తెలుగు పురస్కృతినీ సొంతం చేసుకున్నారామె. అన్నింటా అంతటా ఎన్నింటిని కైవసం చేసుకున్నప్పటికీ– వ్యాఖ్యాన ప్రక్రియపైనే తనకు మక్కువ ఎక్కువ అంటున్నారు.

తన కథల పుస్తకం న్యూజిలాండ్‌లో ఆవిష్కృతమైంది. తమిళనాడు, మరికొన్ని రాష్ట్రాల సంస్థలకు సంబంధించీ క్రియాశీలత వెల్లివిరుస్తోంది. ప్రపంచ సాహిత్యవేదిక 'తానా' సరిగ్గా నాలుగు వసంతాల నాడు జరిపిన ప్రపంచ తెలుగు మహాకవి సమ్మేళనం జ్ఞాపకాలూ మహదానుభూతి కలిగిస్తున్నాయి. అది 21 దేశాల్లోని 21 సంస్థలతో 21 గంటలపాటు సాగిన అక్షర యజ్ఞం. అలాగే రాధిక తన మొదటి పుస్తక ప్రతిని సమర్పించింది విజయనగరంలోని జ్ఞానసరస్వతి ఆలయాన అమ్మవారి చరణాలకు. అంకితం చేసింది తాను చదువుకున్న అక్కడి విద్యాలయాలకు, చిన్ననాటి గురుదేవులకు.




# వాహిని

**అదే సందర్భంలో ఆమె భావతరంగాలు ఇవీ:**
**మన దేశం ఆధ్యాత్మికతకు నెలవు.**
**ధార్మిక విలువల కూడలి, కేంద్ర స్థానం మన భారతదేశమే.**
**ప్రాచీన సాహిత్యం అనేది అపురూప సంపద.**
**తత్వ ఆలోచనలు, జిజ్ఞాస, ప్రశ్నించే తత్వం మనందరిదీ.**
**పుస్తక రచనా వ్యాసంగం పురాకృత పుణ్యఫలం.**
**తత్వశాస్త్రం ఎంతో గంభీరం. సముద్రంలా నిగూఢం.**
**భక్తి శతకాలతో తత్వ ఉపదేశం సుసాధ్యం.**

రాధిక మరో ప్రత్యేక కృషి... సాహితీ మిత్రులను ఒకే వేదికపైకి చేర్చి, భావసంపద విస్తరణకు మరిన్ని అవకాశాలు కలిగించడం. వారందరికీ ప్రాంతీయ సమాచారాన్ని అందుబాటులోకి తేవడంలో ఎప్పుడూ ముందే ఉంటున్నారు. ధార్మిక సంస్థ, విభాగాల ఏర్పాటుతో సేవా నిరతికి క్రియారూపం ఇస్తున్నారు, విస్తృతీకరిస్తున్నారు.

సమాజంలోని వాస్తవాలను వెల్లడిచేసేవారు మాత్రమే కవులూ కవయిత్రులూ అవుతారు. నాయకత్వ బాధ్యతను చేపట్టగలిగినవారే సంఘాన్ని ముందుకు తీసుకువెళ్తారు. ఆ వ్యక్తీకరణను, నిర్వహణ రూపాలను వేదికమీద ప్రత్యక్షం చేయగలిగింది వ్యాఖ్యాత. అందుకే ఆ సంవిధానాన్ని ఆచరణకు తెస్తున్నారు **'మధుర వచో రూఢి రాధిక మంగపూడి.'**

భాష పరిరక్షణకు కావాల్సింది క్రియాత్మకత. యోచనలు, మాటలు, చేతలలోనే అనుకున్నవి నెరవేరతాయి. ఈ కృషిలో మొదటగా అవసరమైంది స్ఫూర్తిదాయకత. ఇది విశదీకరణ, వ్యాఖ్యానాలతో మరింత వేగవంతమవుతుంది. ముందడుగు వేయించగలుగుతుంది.

ఈ రీత్యా చూసినపుడు; వేదికమీది వ్యాఖ్యానానికి, సమయస్ఫూర్తి ప్రకటనకు సమధిక ప్రాధాన్యం ఉండనే ఉంటుంది.




**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్



ఉత్తేజభరిత వాగ్ధాటి నవోత్తేజానికి మూలకారకం. సాహిత్య, సమాజ రంగాలు రెండింటికీ ఇదే పూర్తిగా వర్తిస్తుంది మరి.

ప్రాముఖ్యాన్ని గ్రహించి, నిర్వహణ అవసరాలను గమనించి, సమన్వయ సహకార విధులను అనుసరించి మెలగడమన్నది చక్కని ఫలితాలకు కీలకం. దీన్ని గుర్తించి, గౌరవించి, పాటించి, ఒక మంచి అనుభూతిని అనుభవానికి తెస్తున్నందునే వ్యాఖ్యాన ప్రక్రియకు ఆదరణ పెరుగుతోంది.

స్వప్నాన్ని సాకారానికి తెస్తున్నందుకు; తెలుగు పద సంపదను వేలాది తెలుగువారికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అందిస్తున్నందుకు వ్యాఖ్యానకర్తలను మనం అభినందించి తీరాలి. మాటలంటే మాటలు కావు. వాటివల్ల కలిగే చైతన్య ప్రభావాలు సామాన్యంగా ఉండవు. అసామాన్య ప్రజ్ఞను, మీదు మిక్కిలి భాష విస్తరణను సులభసాధ్యం చేస్తున్నందున రాధిక అభినందనీయురాలు.

తెలుగువారి నాలుకలమీద నిలిచేదే భాషానురక్తి. ఆ శక్తి సంపన్నతకు సమ్మేళనాల్లో నోటిమాటలను జోడించడమన్నది ఎంతైనా వందనీయం. ఆ కారణంగానే, ఆమెను ఆదర్శంగా భావించాలందరూ.

ఒక సభలో తానే అన్నట్లు – **మన భాషకు పరిరక్షకులం మనమే. అంతా మన మాట తీరులోనే ఉంటుంది. ఇప్పుడైనా, ఎప్పుడైనా!** ★




"గిరిజన పోరాట చరిత్ర మానవాళికి అపూర్వ సందేశాన్నిస్తుంది. ప్రకృతిని పరిరక్షించవలసిన అవసరాన్ని, పర్యావరణంతో మమేకమై జీవించాల్సిన అనివార్యతను ఆధునిక ప్రపంచానికి తెలియజేస్తుంది. ఆదివాసీ సమాజాలు వ్యక్తిగత అకాంక్షలకన్నా సమష్టి మేలుకే ప్రాధాన్యమిస్తాయి, కాబట్టి మానవాళి భవితవ్యం ఉజ్జ్వలం కావాలంటే గిరిజన సమాజాలకున్న ఆ లక్షణాన్ని ప్రోత్సహించాలి".

– ద్రౌపదీ ముర్ము (భారత రాష్ట్రపతి)

# ఓబన్న – ప్రజలు ...
# స్వాతంత్ర్య సమర...

పండిత పరిశోధకుడు తంగిరాల సుబ్బారావు తన 'రేనాటి సూర్యచంద్రులు' పుస్తకంలో మనకు తెలియని ఇద్దరు తెలుగు వీరుల గురించి రాశారు. (స్వాతంత్ర్య పోరాట) "యుద్ధకాలమున గోసాయి వెంకన్న, ఒడ్డె ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి నమ్మిన బంట్లు, నాకు లభించిన లఘువీర గాథల్లో వీరి ప్రస్తావన ఉన్నది."

మజ్జారి నరసింహారెడ్డి (కంపెనీ పింఛను తీసుకుంటున్న పాలెగాడు) మీద శ్వేతజాతి ఒక కన్నేసి ఉంచదలిచింది. కడప యాక్టింగ్ కలెక్టర్ జాబు ఇదే చెబుతున్నది. ఇలా: ఆ పాలెగాడు కొందరు కొండవాళ్లను కూడగట్టుకొని, బంట్రోతులను పోగు చేసుకుని, ఆయుధాలు కూడా సమకూర్చుకొని ప్రభుత్వాన్ని ధిక్కరించడానికి ఆయత్తమవుతున్నాడని కోయలకుంట్ల తాసీలుదారు తాలూకాదార్లకు సమాచారం ఇచ్చాడు. ఆఖరికి బంట్రోతులను పెట్టి బందోబస్తుగా పంపిస్తే ఆయన సరిగ్గా సమాధానం చెప్పలేదు. సరికదా, తిరగబడి బెదరగొట్టి వారిని పంపినట్లు కోయలకుంట్ల హెడ్ పోలీసు తనకు వర్తమానం పంపాడని కూడా కోయలకుంట్ల తాసీలుదారు వెల్లడించాడు. అందువల్ల నరసింహారెడ్డిని, అతని మనుషుల్ని ఒక కంట కనిపెడుతూ ఉండవలసినదిగా కోరుతూ కర్నూల్‌లోని గవర్నర్ తాలూకు ఏజెంట్‌కు కడప యాక్టింగ్ కలెక్టర్ 'కాక్రేన్' జూలై 06, 1846 తేదీన ఒక జాబు పంపాడు.

ఈ జాబు వెలువడిన వారానికే నరసింహారెడ్డి సాహస కృత్యాలు విని మరొకసారి కంపెనీ అధికారులు భయపడవలసి వచ్చింది. నరసింహారెడ్డి బృందం జూలై 10న కోయలకుంట్ల ట్రెజరీని కొల్లగొట్టారు. రూ. 805, 10 అణాల 4 పైసలను దమ్మిడీలతో సహా ఊడ్చుకుపోయారు. అడ్డగించిన సిబ్బందిలో చాలామందిని గాయపరిచి, ఒక డఫేదారును చంపి కోయటకుంట్ల తాసీలుదారు రాఘవాచార్యులను నరసింహారెడ్డి మనుషులు నిర్బంధంలోకి తీసుకున్నారని జమ్మలమడుగు హెడ్ పోలీసు ద్వారా కలెక్టర్ కాక్రేన్‌కు వర్తమానం చేరింది. జూలై 11, 1846 చాగలమర్రి తాలూకా, రుద్రవరం గ్రామం పైనబడి నరసింహారెడ్డి బృందం (బహుశ 7,8 తేదీల్లో కావచ్చు) కొల్లగొట్టుకొని పోతుండగా పోలీసు తదితర ప్రభుత్వ సిబ్బంది వెళ్లి మిట్టపల్లి దగ్గర ఎదుర్కొన్నది. ఆ పోరాటంలో హెడ్ ఢఫేదార్, మరో 9 మంది బంట్రోతులను నరసింహారెడ్డి మనుషులు చంపి వాళ్ల ఆయుధాలను లాక్కొని పరారైపోయినట్లు కలెక్టర్‌కు దువ్వూరు తాలూకా తాసీలుదారు ద్వారా వర్తమానం వెళ్లింది.

నరసింహారెడ్డి కంపెనీని గడగడలాడించిన మాట నిజం. మొదట్లో ఆయన నాయకత్వంలో 9000 మంది ఉండవచ్చుననుకొన్నారు. కానీ కలెక్టర్ వారు 3000 దాటక పోవచ్చునని అభిప్రాయపడ్డాడు. వనపర్తి జమీందార్ రాజాం రామేశ్వర్రావు, మునగాల జమీందార్ రామకృష్ణారెడ్డి, జటప్రోలు సంస్థానాధీశుడు లక్ష్మణరాయుడు, పెనుగొండ, ఔకు జమీందార్లు, హైదరాబాద్‌కు చెందిన సలామ్‌ఖాన్, కర్నూలుకు చెందిన పాషాఖాన్, బనగానిపల్లె నవాబు మహమ్మ దారీ ఖాన్ ప్రభృతులు నరసింహారెడ్డికి బాసటగా నిలుస్తున్నారనీ, ముఖ్యంగా కట్టుబడి బంట్రోతులు, చెంచులు, వడ్డెరలు, యానాదులు, బోయలు ఇతర సంచార జాతులు, కొందరు బ్రాహ్మణులు సైతం నరసింహారెడ్డి ముఠాలో ఉన్నారనీ కలెక్టర్ అభిప్రాయ పడ్డాడు.

కలెక్టరు అభిప్రాయం ప్రకారం నరసింహారెడ్డి తిరుగుబాటు వెనుక ఆకుమళ్ల గ్రామవాసి గోసాయి వెంకన్న ఉన్నాడు. ఆయన నరసింహారెడ్డికి మత గురువు. ఆయనకు మానవాతీత శక్తులున్నాయని నమ్మేవారు. ఆయనతోపాటు ఒడ్డె ఓబన్న, కర్ణం అశ్వత్థామ, దాసరి రోసిరెడ్డి, జంగం మల్లయ్య కూడా ఉన్నారు. వీరందరి తలలపై రివార్డులు ప్రకటించారు. చరిత్రకారులు వీరందరిపైన పరిశోధనలు జరపాలి. బోయర్స్ యుద్ధం ఎంత ముఖ్యమో బోయిల వడ్డెర చరిత్ర అంతే ముఖ్యం.

W.A.D. ఇంగ్లీషును స్పెషల్ కమిషనరుగా నియమించి వీరిలో కొందరిని పట్టుకోగలిగారు. కాలికి గాయం కావడంతో నరసింహారెడ్డి అక్టోబరు 6, 1846న దొరికిపోయాడు. ఆనాటి పోరులో 40 లేదా 50 మంది మరణించారు. 90 మంది పట్టుబడ్డారు. 100 మంది గాయపడ్డారు. 901 మందిపై నేరం మోపారు. 412 మందిని వదిలేశారు, 273 మందిని పూచీకత్తు తీసుకుని వదిలేశారు. 112 మందికి కఠిన శిక్షలు పడ్డాయి. ఒక దశలో 600 మంది దాక జైళ్లలో ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఫిబ్రవరి 22, 1847 సోమవారం ఉదయం 7 గంటలకు కలెక్టర్ కాక్రేన్ సమక్షంలో నరసింహారెడ్డిని ఉరి తీశారు. ఆ దారుణాన్ని దాదాపు 2 వేల మంది నోళ్లు కుట్టేసుకుని గుడ్లప్పగించి చూశారు.


గోసాయి వెంకన్న నరసింహారెడ్డికి మత గురువు వంటివాడనీ, అప్పుడప్పుడు భవిష్యద్దర్శనం చేసి రెడ్డికి కొన్ని హితబోధలు చేసేవాడని, కుంఫినీ (ఈస్ట్ ఇండియా కంపెనీ) సర్కార్‌పై సాయుధ పోరాటానికి దిగనిదే నరసింహారెడ్డికి అతీగతీ లేదని మంత్రోపదేశం చేసినవాడు ఈ గోసాయేనని, రెడ్డికి ఏదో పసరుపూత పూసి ఆశీర్వదించి పంపాడనీ కలెక్టర్ రిపోర్టులో వివరంగానే రాశాడు.

చారిత్రక వీరగాథలలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కథ కడప, కర్నూలు మండలాలలో ప్రాచుర్యంలో ఉంది. జానపదల పాటలరూపంలో ఈ చరిత్రను చెబుతారు. 'తండ్రి పేరు పెద్దిరెడ్డి, తాతపేరు జయరామిరెడ్డి. ఇంటి పేరు మద్దిలోళ్లు – తనపేరు నరసింహారెడ్డి వోహువా! నరసింహారెడ్డి! నీ పేరంటే – రాజా నరసింహారెడ్డి'. ఇతడు రూపనగుడి గ్రామంలో పుట్టాడని ఉయ్యాలవాడలో పెరిగాడని చెబుతారు. ఇతడు అరవై ఆరు గ్రామాలకు అధిపతి.

వీరినే (పాలెగాండ్రు) జమేదారులు అంటారు.

జయరామిరెడ్డి కాలంలోనే సా.శ (సాధారణ శకం) 1800లలోనే ఆంగ్లేయులు నొస్సం సంస్థానాన్ని వశపరుచుకొని నెలకు 11 రూపాయలు తవర్జీ ఏర్పాటు చేసిరి. 1845లో నరసింహారెడ్డికి ఈ తవర్జీ (భరణము) అందింది. ఆ తవర్జీ విషయంలోనే వివాదం వచ్చి తాసీలుదారు తలగొట్టి చంపాడు. సైన్యంతో వెళ్లి అతని తలను, ధనాగార కాపలాదారు నారసింగ్ తలను నయనాలప్ప కొండ శివాలయంలోని గుహలో దాచాడు. ఆ తలలను కనుగొని వాటిని భద్రపరిచిన గోసాయి వెంకన్న, ఒడ్డె ఓబన్నలను బంధించి కడప కలెక్టరు, పోలీసు సూపరెండెంటు చిత్రహింసలకు గురిచేశారు.

1847లో ఆంగ్లేయుల లెఫ్టనెంట్ వాట్సన్ నాయకత్వంలో పెద్ద సేనతో నరసింహారెడ్డిని అణచే ప్రయత్నం చేశారు. నరసింహారెడ్డి వేలాది సైన్యంతో గిద్దలూరు వద్ద వాట్సన్‌తో తలపడ్డాడు. కాని ఓడించలేకపోయారు. కొంత కాలం గడిచాక జగన్నాథపురం కొండపై ఉన్నాడు. ఆంగ్లేయులు తమ యుక్తినే ఇక్కడ ప్రయోగించారు. నరసింహారెడ్డి వంటమనిషికి లంచమిచ్చి పట్టుకొన్నారు. కోవెల కుంట్లకు తెచ్చి జుర్రేరు ఒడ్డున ఉరి తీశారు.



# మరచిన యోధుడు

మద్రాసు రాష్ట్ర పరిపాలనా చరిత్రలో ఈ ఉదంతం ఇలా నమోదై ఉన్నది. 1847లో ఉరి తీసినప్పటికీ నరసింహారెడ్డి శిరస్సును 1877 వరకు అదే ఉరి కొయ్యకు వ్రేలాడదీసి ఉంచారు.

లఘువీర గాథ కోలాటపు పాటలో

**"కండ్లకు గంతలు గట్టీ నోటినిండా బట్టలు నిలువునా / నీ తలను గొట్టీ కోట బురుజు గట్టిరీ"**

సీతడు, గోసాయి వెంకన్న, కలికి నారిగాడు, ఒడ్డె ఓబయ్య అంగరక్షకుడు ఖాసీం సాహెబ్ మొదలైన వారు నరసింహారెడ్డికి ఆంతరంగికులు.

నరసింహారెడ్డి చివరి ఘడియల గురించి ఉద్వేగభరితమైన కథనాలు వినిపిస్తాయి. కంభం తసీల్దారును చంపిన నరసింహారెడ్డి ఒడ్డే ఓబయ్యను, గోసాయి వెంకన్నను వెంటబెట్టుకుని నల్లమల అడవుల్లో దాగాడు. సైన్యం చెల్లా చెదురైంది. సర్కారు వారు వీరి కోసం గాలించారు. ఆ ముగ్గురు అడవిలో వేణు పొదలలో కూర్చుని మాట్లాడుకున్నారట.

నరసింహ అడిగాడు, 'వెంకన్న! ఇప్పుడేమి చేద్దాం? సర్కారు మనలను విడిచిపెడుతుందని నేను అనుకోను'. వెంకన్న సమాదానమిస్తూ, 'మనకాయువు తీరినప్పుడు ఏమి చేయగలం? ఎక్కడ దాగినా చావు తప్పదు' అన్నాడు. ఓబయ్య కలుగజేసుకొని రాచపీనుగు తోడు లేకుండా వెళ్లదు. వాళ్లు మనలని చంపే లోగా వారిలో కొందరిని మనం కడతేర్చక వదులుతామా?' అన్నాడు.

నరసింహ వెంకన్నను అడిగాడు, 'వెంకన్నా! ఇప్పుడు సైన్యం ఎంత దూరం వచ్చిందో అంజనం వేసి జెప్పగలవా?' వెంటనే వెంకన్న చెప్పగలనని చెప్పాడు. కానీ అందుకొక ఆముదపు దీపం కావాలి. అదెక్కడ దొరకుతుంది? అనగానే ఓబయ్య, అహోబిలం గుడిలో ఆముదపు దీపం నిరంతరం వెలుగుతూ ఉంటుంది.' అన్నాడు. ముగ్గురు అహోబిలం గుడి దగ్గరకు చేరుకున్నారు. గోసాయి వెంకన్న పొదలలోనికి వెళ్లి ఆకులు తీసుకొని వచ్చి పసరు తీస్తుండగా, నరసింహ, ఓబయ్యలు గుడి తలుపులు తెరిచి దీపం సరి చేశారు. అంతలో వెంకన్న పసరు తీసుకువచ్చి ఓబయ్యను దీపం ఎదురుగా కూర్చోబెట్టి కన్నార్పకుండా చూస్తూ అడిగిన దానికి సమాధానము చెబుతున్నాడు.


వెంకన్న అడిగాడు, సైన్యం ఎలా వస్తున్నది? ఓబయ్య పడవలో వస్తున్నారు అన్నాడు. ఆ సైన్యం ఎంత దూరంలో ఉన్నది, మళ్లీ ప్రశ్న. అదిగో సైన్యం డిప్యూటీ సూపరెండెంట్ కూడా సైన్యంతో మనలను సమీపిస్తున్నాడు. అదిగో, వచ్చారు, అన్నాడు ఓబయ్య.

వెంటనే వెంకన్న ఓబయ్య కన్నులు మూసి, ఇక మనమిక్కడ ఉండరాదు అని చెప్పే లోపల బయట పెద్ద శబ్దం వినబడింది. వెంకన్న మనం ముగ్గరం పారిపోదాం అన్నాడు నరసింహ. ఓబయ్య ఇలా అన్నాడు, ముగ్గరం ఒకేసారి పరిగెత్తడం మంచిది కాదు. నరసింహారెడ్డి దేవుని వెనుక దాగి ఉంటాడు, మన మిద్దరం ముసుగు వేసుకొని పరుగెడదాం. మనిద్దరిలో ఒకరు నరసింహారెడ్డి అని తరుముతూ మొత్తం సైన్యం మన వెనుక పరుగులు పెడతారు. వెంటనే నరసింహారెడ్డి తప్పించుకుంటాడు అని చెప్పాడు. ఈ ప్రణాళికను అంగీకరించారు. వీరిద్దరు ముసుగులు వేసుకుని చెట్ల చాటు నుండి సుమారు అరమైలు పరుగెత్తారు. నరసింహారెడ్డి పారిపోతున్నాడని మొత్తం సైన్యం వెంటబడి కాల్పులు జరపగా ఓబయ్య, గోసాయి వెంకన్న మరణించారు. ఆ విధంగా తన మరణంలో కూడా తన ప్రభుభక్తిని చాటుకున్న ధీరులు గోసాయి, ఓబయ్య.

ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం (ఓబయ్య) ఆ సమర యోధుని జన్మదినాన్ని ప్రభుత్వ పండుగగా నిర్వహించడానికి పూనుకోవడం చాలా ముదావహం ఈ విధంగా ఆ మహావీరునికి నివాళులర్పించుదాం.


**మూలం:**


1. రేనాటి సూర్యచంద్రులు బై తంగిరాల వెంకట సుబ్బారావ్ పి.139 టు 144 – 250 టు 254.
2. Brief History of Madanapalli F.A. Coleridge (P-23)
3. A Manual of the Kurnool District by Maruhari Gopala Krishna Seetty


**డా. కాశింశెట్టి సత్యనారాయణ**

విశ్రాంత ఆచార్యుడు



"ఈ పథకాన్ని తీసుకొచ్చింది మోదీని పొగడటం కోసం కాదు. తమ కాళ్ల మీద తాము నిలబడేలా ఈ దేశ యువతకు ఆత్మస్థైర్యాన్ని ఇచ్చేందుకే ఈ పథకం వచ్చింది. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూసే రోజులు పోయాయి. గతకాలపు యువత ఉద్యోగాల కోసం కళ్లు కాచేలా ఎదురుచూస్తే, నేటి యువతీయువకులు ఉద్యోగాలను సృష్టించే పనిలో ఉన్నారు. ఈ పథకం ప్రభుత్వాలకు కనువిప్పు. అసలు సిసలు మహిళా సాధికారతకు ఈ పథకమే తార్కాణం", ఏప్రిల్ 8, 2025 నాటికి భారత ఆర్థిక రంగంలో సానుకూలమైన మార్పును తీసుకొచ్చిన ఒక చరిత్రాత్మకమైన పథకంగా నిలిచిపోయే ప్రధానమంత్రి ముద్ర యోజన- పీఎంఎంవై పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అన్న మాటలివి.

# యువ, మహిళ భారత్‌కు ఆర్థిక సాధికారతా 'ముద్ర'

పీఎంఎంవై షెడ్యూల్డ్ బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు-, ఎంఎఫ్‌ఐలు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ద్వారా సూక్ష్మ స్థాయి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఎలాంటి గ్యారంటీలతో పనిలేకుండా రుణాలను ఇప్పించాలనే ఒక బృహత్తరమైన లక్ష్యంతో ఏప్రిల్ 8, 2015న అమలులోకి వచ్చింది. సూక్ష్మ, చిన్న స్థాయి వ్యాపారాలకు సంస్థాగత పరపతి రుణాన్ని పొందడానికి మార్గం సుగమం చేస్తూ క్షేత్రస్థాయిలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ఉద్యమానికి నాంది పలికిన ఒక ప్రతిష్టాత్మకమైన పథకంగా అవతరించింది. ముద్రా రూ. 32.61 లక్షల కోట్ల విలువైన 52 కోట్లకు పైగా రుణాలను మంజూరు చేయడంలో హద్దులను బద్దలు కొట్టింది. నిధుల్లేని వారికి నిధులు సమకూర్చడం అనే మంత్రానికి ఊపిరి పోసింది. పీఎంఎంవై పదేళ్ల తర్వాత మహిళలు, అణగారిన వర్గాలు, గ్రామీణ యువతకు ఆర్థిక స్వయంసమృద్ధిని చేకూర్చే ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక సమ్మిళత పథకాల్లో ఒకటిగా నిలిచింది.

స్కోచ్ వెలువరించిన "ఔట్‌కమ్స్ ఆఫ్ మోదినోమిక్స్ 2014-24" ప్రకారం, పీఎంఎంవై ఆవిర్భవించిన నాటి నుంచి ఏడాదికి 2.52 కోట్ల నిలకడైన ఉద్యోగ అవకాశాలను కల్పించింది. మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ అండ్ రీఫైనాన్స్ ఏజెన్సీ -ముద్రా ఆధ్వర్యంలో పీఎంఎంవై అమలులోకి వచ్చింది. దాదాపు 10 కోట్ల మందికి ఉద్యోగాలు కల్పించి వ్యవసాయ రంగం తర్వాత అతి పెద్దదిగా ఉంటూ ఎలాంటి సంస్థాగతమైన రుణ సదుపాయానికి నోచుకోని కార్పోరేటేతర, వ్యవసాయేతర సూక్ష్మ వ్యాపారాలకు గుర్తింపు తీసుకురావాలనే సదాశయం నుంచి పీఎంఎంవై పుట్టుకొచ్చింది. పథకం అమలులోకి వచ్చిన కొద్దికాలానికే ఈ సూక్ష్మ వ్యాపారాలన్నీ కూడా భారతదేశపు ఆర్థిక సాధికారతకు కేంద్ర బిందువుగా నిలిచాయి.

ఈ పథకం శిశు (రూ. 50,000 వరకు), కిశోర (రూ. 50,000 నుంచి రూ. 5 లక్షలు వరకు), తరుణ్ (రూ. 5 లక్షలు నుంచి రూ. 10 లక్షలు), తరుణ్ ప్లస్ (రూ. 10 లక్షలు నుంచి రూ. 20 లక్షలు) పేరిట ఎలాంటి గ్యారంటీతో పనిలేకుండా రుణాలు ఇప్పిస్తుంది. ఎస్‌బీఐ తాజా నివేదిక ప్రకారం 2016 ఆర్థిక సంవత్సరానికి 5.9% వృద్ధిని నమోదు చేసిన కిశోర్ కేటగిరి 2025 ఆర్థిక సంవత్సరానికి 44.7% వృద్ధిని చవిచూసింది. ఈ ఎదుగుదల జీవన్మరణ సమస్యతో కొట్టుమిట్టాడుతున్న సూక్ష్మ వ్యాపారాలను సరిపడినంత ఆదాయాన్ని అందుకుంటున్న చిన్న వ్యాపారాలుగా మారేలా చేసింది. తరుణ కేటగిరి కూడా మంచి ఫలితాన్నే చూసింది. ఇదంతా చూసిన తర్వాత పీఎంఎంవై కొత్త వ్యాపారాలకు పునాదిగా మాత్రమే కాక అంతంతమాత్రంగా నడుస్తున్న వ్యాపారాలను వడివడిగా ముందుకు తీసుకువెళ్లే ఆర్థికపరమైన ఆపద్బాంధవిగా నిలిచింది.

ఆర్థిక లావాదేవీల విషయానికి వస్తే.. 2016 ఆర్థిక సంవత్సరానికి లబ్దిదారులు తీసుకున్న సగటు రుణం రూ. 38,000 ఉండగా 2025 ఆర్థిక సంవత్సరానికి వచ్చేసరికి అది కాస్త రూ. 1.02 లక్షలకు చేరుకుంది. ఈ వృద్ధి ముద్ర పట్ల రుణ గ్రహీతల్లో పెరిగిన విశ్వాసానికి, సూక్ష్మ వ్యాపారాల వ్యవస్థలో పరిణితికి తార్కాణమైంది. పీఎంఎంవై తీసుకొచ్చిన పెను మార్పుల్లో ఒకటిగా పెద్ద సంఖ్యలో పుట్టుకొచ్చిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలను గురించి ఇక్కడ ప్రధానంగా ప్రస్తావించాలి. ముద్ర రుణాలు పొందిన వారిలో దాదాపు 70 శాతం మహిళలే ఉన్నారు. గడచిన తొమ్మిది సంవత్సరాలలో మహిళలకు సగటు రుణ పంపిణి కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు - సీఏజీఆర్ వద్ద 13% వృద్ధి చెంది రూ. 62,679కు, మహిళల తలసరి డిపాజిట్లు సీఏజీఆర్ వద్ద 14% పెరుగుదలతో రూ. 95,269కు చేరుకుంది. ఇది ఆర్థికపరమైన సమాచారం మాత్రమే కాదు మహిళా సాధికారతకు ఒక నిలువుటద్దం. తమిళనాడు, పశ్చిమబెంగాల్, ఒడిశా లాంటి రాష్ట్రాల్లో మహిళల నేతృత్వంలోని సూక్ష్మ, చిన్నతరహా, మధ్య తరహా వ్యాపారాలు-ఎంఎస్ఎంయిలు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి. కుటుంబాల ఆర్థిక పరిస్థితిని నిలబెడుతున్నాయి. యావత్ మహిళా సమాజానికి స్ఫూర్తిని ఇస్తున్నాయి.

అంతర్జాతీయ ద్రవ్యనిధి-ఐఎంఎఫ్ 2017 నాటి నుంచి తన నివేదికల్లో మహిళలకు ఆర్థికంగా ఆసరా కల్పించడంతో సరిపుచ్చక మహిళల నేతృత్వంలో ఎంఎస్ఎంయిల ఏర్పాటు పెద్ద ఎత్తున జరగడానికి ఊతమిస్తోందంటూ పీఎంఎంవైపై ప్రశంసల వర్షం కురిపిస్తోంది. ఐఎంఎఫ్‌తో పాటుగా ఐక్యరాజ్యసమితికి చెందిన సంస్థలు పీఎంఎంవైకు పుట్టుకతోనే అబ్బిన సమాజాన్ని సానుకూలమైన ఆర్థిక రూపాంతీకరణ చెందించే తత్వాన్ని పదేపదే

ప్రధానంగా ప్రస్తావిస్తున్నాయి. ఐఎంఎఫ్ అయితే ఈ పథకాన్ని భారత్‌లో స్వయం ఉపాధిని ముందుండి చురుగ్గా నడిపించే ఒక చోదక శక్తి అని ప్రస్తుతించింది. ప్రస్తుతం దేశంలో మహిళలు యజమానులుగా ఉన్న ఎంఎస్ఎంఇయాలు 28 లక్షలకు పైగా ఉన్నాయి. పీఎంఎంవై రుణాలు ఇచ్చే పథకంగా మాత్రమే కాకుండా సామాజిక న్యాయానికీ అద్దం పడుతోంది. ఎస్‌బీఐ నివేదిక ప్రకారం మొత్తం ముద్ర ఖాతాల్లో 50% ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ఔత్సాహిక వ్యాపారులకు, 11% అల్పసంఖ్యాక వర్గాలకు చెందినవి. తద్వారా ఈ పథకం సమ్మిళిత వృద్ధికి కట్టుబడి ఉండటానికి తోడు ఔత్సాహిక వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా కులం, వర్గం వ్యత్యాసాలు లేకుండా చూస్తోంది.

ముందుగా చాలా కాలంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడిన జమ్మూ కశ్మీర్ విషయానికి వస్తే.. పీఎంఎంవై కింద ఈ ప్రాంతానికి రూ. 45,815.92 కోట్ల విలువైన 21.33 కోట్లకు పైగా రుణాలు మంజూరయ్యాయి. జమ్మూ కశ్మీర్ తద్వారా తన కాళ్లపై తాను నిలబడటానికి ఒక ఉదాహరణగా నిలిచింది. భారత్‌లో ఎంఎస్ఎంఇయూలకు రుణాలు మంజూరు చేయడంలో పెను మార్పు చోటు చేసుకుంది. ఎంఎస్ఎంఇయూలకు 2014 ఆర్థిక సంవత్సరానికి ఇచ్చిన రుణాల విలువ రూ. 8.51 లక్షల కోట్లు కాగా 2024 సంవత్సరానికి అది రూ. 27.25 లక్షల కోట్లకు చేరుకుంది. 2025 సంవత్సరానికి రుణాల విలువ రూ. 30 లక్షల కోట్ల మార్కును దాటుతుందని ఓ అంచనా. ఒక దశాబ్దం కిందట బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో ఎంఎస్ఎంఇయూల వాటా 15.8% ఉండగా ఇప్పుడు అది దాదాపు 20% కి చేరుకుంది. ఈ పురోగతి వెనుక ముద్ర ఇంజిన్ ఉంది. ఎస్‌బిఐ చెప్పినదాన్ని బట్టి రుణ సంస్కృతిపై పీఎంఎంవై ప్రభావం ఒక ఉత్ప్రేరకంగా పనిచేస్తోంది. అది అవసరార్థుల్లో ఎలాంటి భయ సంకోచాలు లేకుండా రుణం కోరే మనస్తత్వాన్ని నెలకొల్పింది. తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించే సంస్కృతిని పాదుగొల్పింది. శిశు నుంచి తరుణ్ ప్లస్ దాకా రుణాలు పొందడానికి అవసరమైన ఒక నిచ్చెనను అందించింది.

ఫిబ్రవరి 28, 2025నాటికి అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం తమిళనాడు రూ. 3.23 లక్షల కోట్లతో ముద్ర రుణాల పంపిణీలో అగ్రస్థానంలో నిలిచింది. ముద్ర అనేది పల్లె లేదా పట్టణం లేదా ప్రాంతాల వారీ విభజన లేని ఒక పాన్-భారత్ ఉద్యమం అని అనడానికి నిదర్శనం అన్నట్టుగా తమిళనాడు తర్వాతి స్థానాలను ఉత్తరప్రదేశ్ (రూ. 3.14 లక్షల కోట్లు), కర్ణాటక (రూ. 3.02 లక్షల కోట్లు), పశ్చిమ బెంగాల్, బిహార్, మహారాష్ట్ర దక్కించుకున్నాయి.

**– జాగృతి డెస్క్**

# సామాన్యులకు వరం

**ము**ద్ర యోజన గురించి తెలుసుకొని దుబాయ్‌లో చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి స్వరాష్ట్రం కేరళకు తిరిగి వచ్చాను. రుణం తీసుకొన్న మొత్తంతో ప్రధానమంత్రి సూర్య ఘర్ ప్రాజెక్టు ద్వారా అనేక ఇళ్లలో సౌరశక్తి ద్వారా విద్యుత్పాదన ప్లాంట్‌ను నెలకొల్పాను. వారి నెలవారీ కరెంటు బిల్లు రూ. 3 వేల నుంచి రూ. 250కి తగ్గిపోయింది. నెలకు రూ. 2.5 లక్షలు సంపాదిస్తున్నాను.

**– గోపీకృష్ణ, కేరళ.**

---

**20**21లో ముద్ర రుణంగా వచ్చిన రూ. 5లక్షలతో ఫార్మాస్యూటికల్ వ్యాపారం పెట్టాను. అలా ఏడాదిలోగా రూ. 12 లక్షల వరకు రుణం తీసుకొని రూ. 50 లక్షలకు పైగా టర్నోవర్ సాధించాను. ఈ మధ్యనే రూ. 34 లక్షల విలువైన ఇల్లు కొన్నాను. గతంలో ఉద్యోగం చేసేటప్పుడు నెలకు నా సంపాదన రూ. 70 వేలు ఉండేది. ఇప్పుడు అది రూ. 1.5 లక్షలకు పెరిగింది.

**– లవకుశ్ మెహ్రా, భోపాల్, మధ్యప్రదేశ్.**

---

**మా**ది రైతు కుటుంబం. ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతుండేవాళ్లం. ఇలాగైతే ఇల్లు గడవడం కష్టమని అనుకొని సొంతంగా విత్తనాల వ్యాపారం పెడదామని అనుకున్నాను. నా భర్త కూడా నా ఆలోచనకు అండగా నిలిచారు. ముద్ర పథకం కింద ఎలాంటి పత్రాలు లేకుండానే రుణం కింద రూ. 8 లక్షలు తీసుకున్నాను. విత్తనాల మార్కెటింగ్ నా భర్త చూసుకుంటారు. ప్రస్తుతం నెలకు రూ. 60,000 ఆదాయం కళ్ల చూస్తున్నాను.

**– పూనమ్ కుమారి, బిహార్.**

---

**ఒ**కప్పుడు వేల రూపాయలు సంపాదించిపెట్టే ఉద్యోగం కోసం వెంపర్లాడేవాడిని. ఇలా కాదని సొంతంగా ఏదైనా చేయాలనుకున్నాను. ముద్ర యోజన ద్వారా రుణం పొందాను. బారాముల్లాలో బేక్ మై కేక్ అనే పేరుతో బేకరీ పెట్టాను. నేను బాగుపడటమే కాకుండా బారాముల్లాలో మారుమూల ప్రాంతాల్లో 42 మందికి స్థిరమైన ఉపాధి కల్పించాను. ప్రస్తుతం నా బేకరీ రాబడి లక్షల నుంచి కోట్ల రూపాయలకు పెరుగుతోంది.

**– ముదస్సిర్ నక్ష్‌బందీ, కశ్మీర్**

---

**మొ**దట్లో కూరగాయల మార్కెట్‌లో పనిచేస్తుండేదానిని. 2015లో ముద్ర రుణంగా రూ. 2.5 లక్షలు తీసుకొని సొంతంగా కూరగాయలు దుకాణం పెట్టాను. అలా తీసుకున్న రుణాన్ని రెండున్నర సంవత్సరాలలో తిరిగి చెల్లించేశాను. ఆ తర్వాత వరసగా రూ. 5 లక్షలు, రూ. 10 లక్షలు, రూ. 15 లక్షలు అప్పుగా తీసుకొని వ్యాపారాన్ని వృద్ధి చేశాను. కూరగాయల దుకాణం కాస్త రేషన్ షాపుగా మారిపోయింది. ప్రస్తుతం ఏటా రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల ఆదాయాన్ని పొందుతున్నాను.

**– మనాలీకి చెందిన ఔత్సాహిక మహిళా వ్యాపారి.**

---

**మె**కాట్రోనిక్స్ ఇంజనీరింగ్‌లో ఫైనల్ ఇయర్ చదువుతున్నాను. కిశోర్ కేటగిరి లో రూ. 2 లక్షలకు ముద్ర రుణం తీసుకున్నాను. ఆదిత్య ల్యాబ్ పేరుతో 3డీ ఇంజినీరింగ్, రివర్స్ ఇంజినీరింగ్, ర్యాపిడ్ ప్రొటోటైపింగ్, రోబోటిక్స్ బిజినెస్ స్టార్ట్ చేశాను. కాలేజీ నడిచే రోజుల్లో చదువుపై ధ్యాస పెడుతూ, వారాంతాలను వ్యాపారానికి కేటాయిస్తున్నాను. ప్రస్తుతం మా కుటుంబ సభ్యుల సహకారంతో నెలకు ఎంత లేదన్నా రూ. 30 వేలు నుంచి రూ. 35 వేలు దాకా సంపాదిస్తున్నాను.

**– 21 ఏళ్ల ఇంజినీరింగ్ విద్యార్థి, భావ్‌నగర్, గుజరాత్.**

---

ఇలా ఎవరైనా యావత్ భారతదేశాన్ని చుట్టి వస్తే పదేళ్ల కాలంలో పల్లె నుంచి పట్టణం దాకా, మహిళల నుంచి విద్యార్థుల దాకా ముద్ర యోజన పుణ్యమాని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిని కలిగించే ఎన్నెన్నో, ఎందరెందరివో విజయ గాథలు వినిపిస్తాయి. సర్వ జనహితం లక్ష్యంగా చేపట్టిన ఒక పథకం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది అనేందుకు పైన ఆ ఆరుగురు చెప్పిన మాటలు అక్షర సత్యాలు.

భారతదేశం మారింది. ఒకప్పటిలా న్యాయం చేయాలని ఇతర దేశాలను కోరడం లేదు. పాలకుడు నిబద్ధత ఉన్నవాడైతే పాలన ఎలా ఉంటుందో ప్రధాని నరేంద్ర మోదీ చూపించారు. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తే తాట తీస్తానని మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్నారు. భారత్‌లో ఉగ్రవాద, ఆర్థిక అక్రమాలకు పాల్పడి విదేశాల్లో తలదాచుకుంటున్న వారిని జుట్టుపట్టుకుని ఈడ్చుకు వచ్చేందుకు మోదీ సర్కార్ చర్యలు తీసుకుంటోంది. అమెరికాలో సుదీర్ఘ న్యాయ పోరాటం చేసి, ముంబై ఉగ్ర దాడి కేసులో కుట్రదారుడు తహవ్వుర్ రాణాను భారత్‌కు తీసుకురావడంలో సఫలమైంది.



# భారత్‌కు రాణా అప్పగింత.. మోదీ సర్కారు ఘనత

లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు ముంబైలోని ఛత్రపతి శివాజీ టెర్మినస్, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, ముంబై చాబాద్ హౌస్, నారిమన్ హౌస్, కామా హాస్పిటల్ ,తదితర ప్రాంతాల్లో దాడులు జరిపారు. ఈ దాడుల్లో 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మంది మృతి చెందారు. ఈ దాడి హిందువులు చేశారని ఆరోపించేందుకు వీలుగా కొన్ని ఆధారాలు సృష్టించి పెట్టినా వాస్తవం ప్రపంచానికి వెల్లడైంది. దీనికి కీలక కుట్రదారుడిగా పాకిస్తాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడు తహవ్వుర్ రాణాను గుర్తించారు. అక్టోబర్ 2009లో షికాగోలో ఎఫ్‌బీఐ అధికారులు రాణాను అరెస్టు చేశారు.

**కోర్టులను అడ్డుపెట్టుకుని**

రాణాను అప్పగించాలన్న భారత ప్రభుత్వ విజ్ఞప్తికి అమెరికా ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. అమెరికా కోర్టులను అడ్డుపెట్టుకుని రాణా భారత్‌కు రాకుండా తప్పించుకునే ప్రయత్నం చేశాడు. తాను పాకిస్తాన్ మూలాలున్న ముస్లింనని, పాక్ సైన్యంలో పని చేశానని, తనను భారత్‌లో తీవ్రంగా హింసించే అవకాశం ఉందని, చంపివేస్తారని రాణా ప్రతి కోర్టులోనూ మొసలి కన్నీళ్లు కార్చినా ఫలితం లేకపోయింది. భారత్, డెన్మార్క్‌లలో ఉగ్రవాదానికి, పాకిస్తాన్‌కు చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు మద్దతు అందించడానికి కుట్ర పన్నారనే అభియోగంపై ఇల్లినాయిస్ ఉత్తర జిల్లాకు చెందిన యుఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు రాణాపై కేసు నమోదు చేసింది. ఈ కేసులో నిర్దోషిగా విడుదలైనా, మరో రెండు కేసుల్లో దోషిగా కోర్టు ప్రకటించింది. రాణాకు 14 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ జనవరి 17, 2013న కోర్టు తీర్పునిచ్చింది. జూన్ 9, 2020న రాణాను కారుణ్య కారణాలతో విడుదల చేశారు. రాణాను అరెస్టు చేసిన తర్వాత, భారత్, అమెరికా దేశాల్లో అతడు పాల్పడిన నేరాలను అమెరికా అధికారులు కోర్టుకు వివరించారు. రాణాను భారత్‌కు అప్పగించడానికి అనుమతి ఇవ్వాలని కోర్టును అభ్యర్థించారు. దీనిపై సాను కూలంగా స్పందించిన కాలిఫోర్నియాలో ఒక జడ్జి, రాణాపై తాత్కాలిక అరెస్టు వారంట్‌ను జారీ చేశారు. అయితే రాణా ఒక కేసులో నిర్దోషిగా విడుదల లేదా శిక్ష విధిస్తే, అదే ఆరోపణపై మళ్లీ విచారణ జరపకుండా ఉండే డబుల్ జియో పార్టీని అడ్డుపెట్టు కుని అరెస్టు నుంచి తప్పించుకోవాలని ప్రయత్నిం చాడు. అతని వాదనను మే 16, 2023న న్యాయ మూర్తి తోసిపుచ్చారు. దీంతో రాణా యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టులో హెబియస్ కార్పస్ రిట్ కోసం పిటిషన్ వేశారు. అయితే కోర్టు దానిని ఆగస్టు 10, 2023న తిరస్కరించింది. కానీ పట్టువీడని రాణా అప్పీల్స్ కోర్టులో అప్పీల్ చేయగా అక్కడ కూడా అతడికి చుక్కెదురైంది. అయినా కానీ అతడు యూఎస్ సుప్రీంకోర్టులో సర్టియోరారీ రిట్‌ను దాఖలు చేశాడు. సుప్రీంకోర్టు రాణా దాఖలు చేసిన రిట్‌ను ఈ ఏడాది జనవరి 21న తోసిపుచ్చింది.

**ఒప్పందం మేరకు..**

అమెరికా, భారత్ మధ్య 1997లో కుదిరిన ఒప్పందం మేరకు, రెండు దేశాలలో తీవ్రమైన నేరాలకు పాల్పడిన, దోషులుగా నిర్ధారితమైన వ్యక్తులను అప్పగించడానికి చట్టబద్ధంగా ఒక విధానం రూపొందించారు. ఆ విధానం ప్రకారం ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం జైలు శిక్ష విధించదగిన నేరానికి పాల్పడితే అలాంటి నేరస్తుడిని అప్పగించవచ్చు. దేశాధినేత హత్య, వారి కుటుంబ సభ్యుల హత్య, ప్రభుత్వంపై యుద్ధానికి తెగపడటం, విమానాల హైజాక్, విమాన విధ్వంసం, అంతర్జా తీయంగా రక్షణ ఉన్న వ్యక్తులపై నేరాలు, వారిని బందీలుగా తీసుకోవడం వంటి నేరాలకు పాల్పడిన నిందితుడిని అప్పగిస్తారు. అయితే రాజకీయ నేరాలకు పాల్పడినవారిని అప్పగించరు. అప్పగింత విధానం ప్రకారం పైన పేర్కొన్న నేరాల్లో ఏ ఒక్కదాన్ని కూడా రాజకీయ నేరంగా పరిగణించరు.

**భారత్‌కు అప్పగింత..**

ముంబై టెర్రరిస్ట్ దాడుల కేసులో కీలక కుట్రదారుడు తహవ్వుర్ రాణాను అమెరికా భారత్‌కు అప్పగించింది. అప్పగింతకు అనుమతించవద్దంటూ రాణా దాఖలు చేసిన పిటిషన్‌ను అమెరికా సుప్రీం కోర్టు తిరస్కరించడంతో అతడిని భారత్‌కు అప్పగించేందుకు మార్గం సుగమమైంది. ఆ క్రమంలో భారత అధికారుల బృందం అమెరికా వెళ్లింది. అప్పగింతకు అవసరమైన పత్రాలను సమర్పించింది. అక్కడి చట్టపరమైన పనులన్నీ పూర్తి చేసింది. అనంతరం రాణాను అమెరికా అధికారులు భారత్‌కు అప్పగించారు. అమెరికా అధికారులు తోడు రాగా భారత్ అధికారుల బృందం, తహవ్వుర్ రాణాలతో

కూడిన ప్రత్యేక విమానం ఏప్రిల్ 10 సాయంత్రానికి ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. విమానం దిగిన వెంటనే జాతీయ దర్యాప్తు ఏజెన్సీ – అధికారులు రాణాను అరెస్టు చేశారు. రాణాను పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఢిల్లీలోని పటియాల హౌస్ కోర్టు ప్రాంగణంలో ప్రత్యేక ఎన్ఐఏ కోర్టులో హాజరుపరచగా వాదోపవాదాల అనంతరం అర్ధరాత్రి వేళ న్యాయమూర్తి అతడిని 18 రోజులకు ఎన్ఐఏ కస్టడీకి అప్పగించారు.

**ట్రంప్‌కు ధన్యవాదాలు**

ముంబై ఉగ్రవాదుల దాడిలో కీలకమైన కుట్రదారుడు తహవ్వుర్ రాణాను భారత్‌కు తీసుకురావడంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సహకారం మరువలేనిది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికాలో పర్యటించిన ప్రధాని మోదీ, ట్రంప్‌తో భేటీ అయ్యారు. తర్వాత మీడియా సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ రాణాను భారత్‌కు అప్పగిస్తున్నామన్నారు. మరికొందరు నేరగాళ్ల విషయంలోనూ అదే నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రంప్ ప్రకటన తర్వాత అమెరికాలో ఉండటానికి చివరి ప్రయత్నంగా రాణా అత్యవసర దరఖాస్తును దాఖలు చేశాడు. అది కూడా చెత్తబుట్టపాలైంది. రాణాను భారతదేశానికి తీసుకురావడం ఉగ్రవాదంపై అతి పెద్ద విజయంగా ముంబై దాడుల బాధితురాలు దేవిక నట్వర్‌లాల్ రోటవాన్ పేర్కొన్నారు.

**ట్రంప్, మోదీలకు అభినందనలు**

1984 భోపాల్ గ్యాస్ లీక్ సమయంలో యూనియన్ కార్బైడ్ సీఈఓగా ఉన్న వారెన్ ఆండర్సన్‌కు నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బెయిల్ మంజూరు చేసి పంపించారు. 20 ఏళ్ల తర్వాత ఆండర్సన్‌ను అప్పగించాలంటూ భారతదేశం చేసిన అభ్యర్థనను అమెరికా తిరస్కరించడానికి నాటి పాలకులే కారణం. ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అవలంబించాలన్నదే భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భావన. అది వారు ఆచరణలో చూపారు. ట్రంప్ చొరవ చూపకపోతే రాణా ఇంకా అమెరికాలో కూర్చుని భారత్ వ్యతిరేక కార్యకలాపాలు సాగించేవాడు. దేశం, విశ్వశ్రేయస్సును కోరే ఇలాంటి పాలకులు అవసరం.



**హేమచందర్ కొలిపాక**

సీనియర్ జర్నలిస్ట్, 94400 21108


# మతోన్మాద కుట్రదారు


రాణా హెడ్లీ

శరీరంలో అణువణువు మతోన్మాదంతో నిండిపోయి, నరనరాన భారతదేశం పట్ల విద్వేషం నింపుకున్న తహవ్వుర్ హుస్సేన్ రాణా జనవరి 12, 1961న పాకిస్తాన్‌లోని చిచావత్నిలో జన్మించాడు. అక్కడి పంజాబ్ ప్రావిన్సులోని హస్సన్ అబ్దల్‌లో పాకిస్తానీ మిలటరీ అకాడమీలో చదువుకున్నాడు. అక్కడ ముంబై పేలుళ్ల వెనుక మరొక కీలకమైన కుట్రదారుడైన డేవిడ్ కొలెమన్ హెడ్లీతో కలిసి చదువుకున్నాడు. అక్కడే వారిద్దరి మధ్య స్నేహం కుదిరింది. వైద్యవిద్యను అభ్యసించిన రాణా పాకిస్తాన్ మెడికల్ ఆర్మీ కోర్స్‌లో కెప్టెన్ జనరల్ డ్యూటీ ప్రాక్టీషనర్‌గా వృత్తి జీవితాన్ని ప్రారంభించాడు. అనంతరం వైద్యురాలైన తన భార్యతో కలిసి 1997లో కెనడాకు వలస వెళ్లాడు. ఆ తర్వాత 2001లో కెనడా పౌరసత్వాన్ని పొందాడు. పనిలోపనిగా అమెరికా పౌరసత్వాన్ని కూడా దక్కించుకున్నాడు. రాణా ఎక్కువగా అమెరికాలోని షికాగోలో ఉండేవాడు. అతడికి ఫస్ట్ వరల్డ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ పేరిట ఇమ్మిగ్రేషన్ సర్వీస్ ఏజెన్సీతో పాటుగా అనేక వ్యాపారాలు ఉన్నాయి. ఏజెన్సీకి సంబంధించిన కార్యాలయాలు షికాగో, న్యూయార్క్, టొరొంటో, ముంబైలో ఉన్నాయి. రాణా ఈ కార్యాలయాలను తన ఉగ్రవాద కార్యకలాపాలకు అడ్డగా మార్చుకున్నాడు. అతడు హెడ్లీతో కలిసి ఉగ్రవాద మూక లష్కరేతోయిబా పాకిస్తాన్‌లో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాలకు హాజరయ్యాడు. ముంబైలో తన కార్యాలయాన్ని ఆసరాగా చేసుకొని తన చిన్ననాటి మిత్రుడు హెడ్లీ భారత్‌లో ఉండటం కోసమని తప్పుడు పత్రాలతో అతడ్ని భారత్‌లో పనిచేస్తున్న ఒక ఉద్యోగిగా అందర్నీ నమ్మించాడు. దాంతో హెడ్లీ భారత్‌లో లష్కరేతోయిబా తరపు గూఢచారిగా పనిచేశాడు. ముంబైలో ఎక్కడెక్కడ దాడులు చేయాలనే దానిపై నగరమంతటా రెక్కీ చేశాడు. నవంబరు 26, 2008న ముంబైలో ఉగ్రదాడులు జరగడానికి 11 రోజుల ముందు రాణా తన భార్యతో కలిసి ముంబై చేరుకున్నాడు. తాజ్‌మహల్ హోటల్‌లో బస చేశాడు. ఉగ్రదాడులకు గురైన వాటిలో ఈ హోటల్ కూడా ఉంది. దాడులు జరగడానికి ముందు రాణా కేరళలోని కొచ్చికి వచ్చి, ఒక హోటల్‌లో బస చేశాడని కేరళ మాజీ డీజీపీ లోక్‌నాథ్ బెహెరా తెలిపారు. అమెరికాలో అధికారులు హెడ్లీని విచారించినప్పుడు ఈ విషయం బైటపడిందని చెప్పారు. అయితే రాణాను విచారించిన తర్వాతనే అతడు ఏ పని మీద కొచ్చికి వచ్చిందీ వెల్లడవుతుందని తెలిపారు.

అయితే రాణా మతోన్మాదం ముంబై ఉగ్రదాడులకు మాత్రమే పరిమితం కాలేదు. మహమ్మద్ ప్రవక్తపై కార్టూన్లు ప్రచురించిన డేనిష్ దినపత్రిక జెల్లిండ్స్–పొస్టేన్ కార్యాలయాలపై దాడి చేసి అక్కడి సిబ్బందిని చంపడానికి "మిక్కీ మౌస్ ప్రాజెక్ట్" పేరిట ఒక దారుణానికి పథక రచన చేశాడు. కానీ అది విఫలమైంది. ★

# రాణా మా వాడు కాదు: పాక్ బుకాయింపు



భారత్ నిర్బంధంలో ఉన్న తహవ్వుర్ హుస్సేన్ రాణా తమ జాతీయుడు కాదని ప్రపంచాన్ని నమ్మించడానికి పాకిస్తాన్ శతవిధాలుగా ప్రయత్నించింది. ఎప్పుడైతే భారత్ అధికారులు రాణాను ప్రత్యేక విమానంలో అమెరికా నుంచి భారత్‌కు తీసుకువస్తున్నారనే వార్త విశ్వవ్యాపితమైందో అప్పటిదాకా ఈ వ్యవహారంపై మౌనంగా ఉన్న పాకిస్తాన్ నోరు విప్పింది. పాకిస్తాన్ విదేశీ వ్యవహారాల అధికార ప్రతినిధి షఫ్కత్ అలీ ఖాన్ ఏప్రిల్ 10న మీడియాతో మాట్లాడుతూ "మా దగ్గర ఉన్న రికార్డుల ప్రకారం అతడు (రాణా) తాను పాక్ జాతీయుడనని తెలిపే పత్రాలను గడచిన 20 సంవత్సరాలుగా రెన్యువల్ చేయించుకున్నది లేదు. అతడు కెనడా జాతీయుడు" అని తెలిపారు. ★

# 'మతోన్మాదానికి మ నాయకత్వమనిపిం



అవి చారిత్రక వాస్తవాలే కావచ్చు. అయినా అవి బయటకు రావడం భారత జాతీయ కాంగ్రెస్‌కు సమ్మతం కాదు. అందునా భారత జాతీయ కాంగ్రెస్ చేసిన ఘోర తప్పిదాల గురించి ప్రజానీకానికి తెలియకుండా ఆ సంస్థ ఆనాడు ఎంతో జాగ్రత్త పడేది. అలా నిజాలు చెప్పదలిచిన వ్యక్తుల చరిత్రలను కూడా శంకరగిరి మాన్యాలకు పట్టించిన ఘనత కాంగ్రెస్‌కు ఉంది. అలాంటి వారిలో ఒకరు సి. శంకరన్ నాయర్. ఈయన మలయాళీ బారిస్టర్.

జలియన్‌వాలా బాగ్ దురంతం (ఏప్రిల్ 13, 1919), ఖిలాఫత్ ఉద్యమం సందర్భంగా మలబార్‌లో హిందువులపై జరిగిన ఊచకోత (1921) స్వరాజ్య పోరాట చరిత్రలోనే అత్యంత రక్తసిక్త ఘటనలు. జలియన్‌వాలా బాగ్‌లో నిరాయుధుల మీద కాల్పులు జరిపింది బ్రిటిష్ ప్రభుత్వం. ఖిలాఫత్ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకుని వేలాది మంది హిందువులను ముస్లిం మతోన్మాదులు హత్య చేశారు. ఈ రెండింటి మీద కాంగ్రెస్ స్పందన బాధ్యతాయుతంగా కనిపించదు. అదే చెప్పారు శంకరన్ నాయర్.

జలియన్‌వాలా బాగ్ దురంతం తరువాత చాలా పరిణామాలు జరిగాయి. వాటిలో గుర్తు పెట్టుకోవలసినది–శంకరన్ నాయర్ నిరసన తెలియచేసిన విధానం. ఆనాటికి నాయర్ వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు. ఈ పదవి చాలా అరుదుగానే భారతీయులకు దక్కేది. బాగ్‌లో బ్రిటిష్ ప్రభుత్వంచేసిన అరాచకానికి నిరసనగా ఆయన అలాంటి పదవికి ఆయన రాజీనామా ఇచ్చారు. బాగ్ దురంతం దేశానికి తెలియడానికి కొన్ని వారాలు పట్టింది. అయితే ఆ ఉదంతం జరిగిన మరునాడే శంకరన్ పదవికి రాజీనామా చేశారు. ఇది వలస పాలకులకు నేరుగా విసిరిన సవాలు. నిజానికి బాగ్ రక్తపాతం ఆయనను బాగా కదిలించింది. బ్రిటిష్ జాత్యాహంకారాన్ని ఆయన భారత జాతి దృష్టికి తీసుకురావాలని ప్రతిన పూనారనిపిస్తుంది. 'గాంధీ



# ఆక్రమిత కశ్మీర్ ఆక్రోశం

రాను రాను పాకిస్తాన్‌కీ, పాకిస్తాన్ అనే పిచ్చివాడి చేతిలో రాయి ఐఎస్ఐకీ సెగ పెరుగుతోంది. ఏప్రిల్ 8వ తేదీన పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లో జరిగిన భారీ ప్రదర్శన ఇందుకు సాక్ష్యం పలుకుతున్నది. అక్కడి వ్యాపారులు, ప్రజా సంఘాలు తమ యువతను ఉగ్రవాదం వైపు చూడనివ్వబోమనీ, సీమాంతర ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తామనీ ఆ ప్రదర్శనలో ప్రజలు నినదించారు. అలాగే ఉగ్రవాద సంస్థలకు వ్యతిరేకంగా కూడా వారు గళం విప్పారు. నిషిద్ధ ఉగ్రవాద సంస్థలు లష్కర్ ఏ తాయిబా, జైష్ ఏ మహమ్మద్ వంటి సంస్థలు ఖాయ్ గాలా, రావల్‌కోట్ (పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భూభాగాలు)లో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా తాము వ్యతిరేకిస్తామని బర్మంగ్ ఖుర్ద్ కార్యాచరణ సమితి అధ్యక్షుడు సర్దార్ లియాఖత్ ప్రకటించారు. ఈ ఉద్యమం ఇంతటితో ఉద్దేశం కూడా అక్కడి ప్రజలు లేదు. ఏప్రిల్ 18న తాము ఖాయ్ గాలా, రావల్‌కోట్‌లలో ప్రదర్శనలు నిర్వహిస్తామని, భద్రతా బలగాల చేతులలో మరణించిన అఖీఫ్ హాలిమ్‌కు నివాళి ఘటిస్తామని లియాఖత్ ప్రకటించారు.

# శ్రీలంకకు మోదీ

ఏప్రిల్ 4,5 తేదీల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ శ్రీలంక పర్యటన ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలకు ఒక కీలకమైన ఘట్టంగా మిగిలిపోతుంది. శ్రీలంక ఆర్థిక సంక్షోభంలో పడిన తర్వాత, అనుర కుమార దిస్సనాయకె సెప్టెంబరు, 2024లో దేశాధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత శ్రీలంకలో పర్యటించిన తొలి విదేశీ నేతగా మోదీ నిలిచారు. దిస్సనాయకే దేశాధ్యక్షుడి హోదాలో డిసెంబర్, 2024లో భారత్‌లో పర్యటించారు. శ్రీలంక పీకల్లోతు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పుడు ఆ దేశానికి కీలకమైన చమురు, ఔషధాలు, ఆహారం లాంటి కీలకమైన దిగుమతులను కలుపుకొని 4 బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయ ప్యాకేజీని భారత్ సమకూర్చింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి శ్రీలంకకు ఆర్థిక ఎయిడ్ లభించడంలో భారత్ ఒక కీలకమైన భూమిక పోషించింది. ప్రధాని మోదీని మిత్రభూషణ పురస్కారంతో సత్కరించు కోవడం ద్వారా ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలోనూ, ఉభయులకు చెందిన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని



## ...ద్దతు ఇవ్వడం ...చుకోదు, పిరికితనం'

అండ్ అనార్కీ' అన్న పుస్తకం రాశారు. అందులో పంజాబ్ గవర్నర్, ఈ కాల్పులు జరపడానికి జనరల్ డయ్యర్‌కు పూర్తి స్వేచ్ఛను ఇచ్చిన మైఖేల్ ఓడ్వయ్యర్‌ను శంకరన్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఇంత నీచమైన పని చేసి కూడా, తనను ఒక భారతీయుడు విమర్శించడం ఓడ్వయ్యర్‌కు నచ్చలేదు. శంకరన్ మీద లండన్ కోర్టులో పరువు నష్టం దావా వేశాడు. అయినా మన బారిస్టర్ వెనక్కి తగ్గలేదు. శక్తిమేరకు పోరాడారు.

1897లో మద్రాస్‌లో ప్రాంతీయ గోష్ఠి నిర్వహించారు. అదే సంవత్సరం నాయర్ భారత జాతీయ కాంగ్రెస్ అమ్రోటీలో సమావేశం జరిపింది. శంకరన్ కాంగ్రెస్ సభ్యుడే. ఆమ్రోటీ సమావేశాలకు శంకరన్‌ను అధ్యక్షునిగా ఎంపిక చేశారు. ఆయన కాంగ్రెస్ సభ్యుడే అయినప్పటికీ చాలా సందర్భాలలో సంస్థను, దాని నిర్ణయాలను విమర్శించారు. అందులో ఒకటి ఖిలాఫత్ ఉద్యమం. ఆ నిర్ణయం బుజ్జగింపు ధోరణితో కూడినదేనని ఆనాడే ఆయన తూర్పార పట్టారు. 1921 నాటి మోప్లా (కేరళ) తిరుగుబాటులో వేలాది మంది హిందువులను చంపారు. లేదంటే పీక మీద కత్తి పెట్టి మతం మార్చారు. ఈ హత్యాకాండ మీద కాంగ్రెస్ మౌనం దాల్చడాన్ని శంకరన్ విమర్శించారు. 'మతోన్మాదానికి మద్దతు ఇవ్వడం నాయకత్వమనిపించుకోదు, అది పిరికితనం' అని ఆయన ఆనాడే గొప్ప సత్యాన్ని లిఖిత పూర్వకంగా జాతి ముందు ఉంచారు. తన అభిప్రాయాలను వెల్లడించడంలో తీసుకున్న స్వాతంత్ర్యం, అటు బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఇటు కాంగ్రెస్‌ను కూడా సమంగా దుయ్యబట్టే ధోరణి కారణంగానే ప్రధాన స్రవంతి చరిత్ర నుంచి ఆయనను దూరం చేశారని చరిత్రకారుల అభిప్రాయం. స్వరాజ్య సమరం యావత్తు తన భుజస్కంధాల మీదే సాగిందన్న కాంగ్రెస్ ఒంటెత్తు పోకడ పోరాటంలో ఆయన ఇమడడం సాధ్యం కూడా కాదు.

'సర్ చిత్తూర్ శంకరన్ నాయర్ (1857–1934) భారతదేశంలో విశిష్టమైన న్యాయవాది, న్యాయమూర్తి కూడా. గొప్ప జాతీయవాది. బ్రిటిష్ ఇండియాలో ఆయన నిర్వహించిన పాత్ర అజరామరమైనది. ఆయన ప్రతిభ, పరిజ్ఞానం బ్రిటిష్ ఇండియాలో సైతం సమున్నత స్థానానికి తీసుకువెళ్లాయి. మద్రాస్ హైకోర్టు జడ్జిగా ఆయనను నియమించారు. తరువాత వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో సభ్యత్వం కూడా ఇచ్చారు. జలియన్‌వాలా బాగ్ ఉదంతం తరువాత ఈ కౌన్సిల్ నుంచి 1919లోనే రాజీనామా చేసి శంకరన్ చరిత్ర సృష్టించారు.

ఆయన భారతదేశ స్వయంపాలనకు గట్టి మద్దతుదారు. భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో పాల్గొన్న శంకరన్ రాజ్యాంగ సంస్కరణల గురించి, పౌరహక్కుల గురించి తన బలమైన గళం వినిపించారు. బ్రిటిష్ ఇండియా ఆంతరంగిక వ్యవస్థలో భాగంగా ఉంటూనే ఆ వ్యవస్థ అన్యాయాన్ని నిరసించిన ఆయన ధైర్యం, సూత్రబద్ధమైన జీవితం మనకు ఆదర్శనీయం' అన్నారు, తన ఎక్స్ ఖాతాలో బీజేపీ నాయకుడు అమిత్ మాలవీయ. ★

## మిత్రవిభూషణుడు

కాపాడటంలోనూ ఆయన చేసిన అనిర్వచనీయమైన సేవలను శ్రీలంక గుర్తు చేసుకుంది. భారత్ శ్రీలంకకు ప్రధానమైన వాణిజ్య భాగస్వామిగా కొనసాగుతూనే ఉంది. 2024లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 5.5 బిలియన్ డాలర్లను దాటింది. భారత ప్రధాని పర్యటన సందర్భంగా మోదీ, దిస్సనాయకే సమక్షంలో పలు పరస్పర అవగాహన ఒప్పందాలు–ఎంవోయూలు కుదిరాయి. వాటిలో విద్యుచ్ఛక్తి ఎగుమతి, దిగుమతి కోసమని అంతర్గత అనుసంధానానికి హై వోల్టేజీ డైరెక్ట్ కరెంట్–హెచ్‌వీడీసీ అమలు, డిజిటల్ పరివర్తనం, ఆరోగ్యం, వైద్యంలో సహకారం, ఎనర్జీ హబ్‌గా ట్రింకోమలీ అభివృద్ధి లాంటివి ఉన్నాయి. భారత్ గ్రాంట్ రూపేణా చేస్తున్న సాయం ట్రింకోమలీలో త్రికోణేశ్వర దేవాలయం, నువారా ఎలియాలో సీతా ఎలియా దేవస్థానం, అనురాధపురాలో పవిత్రమైన సిటీ కాంప్లెక్స్ ప్రాజెక్టు అభివృద్ధికి, మహో–ఓమన్‌తాయి రైల్వే లైను ప్రాజెక్టు ఉన్నతీకరణకు ఉపయోగపడుతుంది. ★







## దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల దోషులకు ఉరిశిక్ష ఖరారు

తెలంగాణ హైకోర్టు ఏప్రిల్ 8న 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో చోటు చేసుకున్న జంట పేలుళ్ల కేసుకు సంబంధించి ఇండియన్ ముజాహిదీన్ –ఐఎంకు చెందిన ఐదుగురు నిందితులు మహ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్, అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డీ, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ మోను, ఐజాజ్ షేక్, జియావుర్ రెహ్మాన్, మహ్మద్ అహ్మద్ సిద్దిబాప అలియాస్ యాసిన్ భత్కల్‌కు ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఈ సందర్భంగా ఇది అత్యంత అరుదైన కేసు అని హైకోర్టు వ్యాఖ్యానించింది. కోర్టు హత్య, నేరపూరితమైన కుట్ర, ఉగ్రవాద కార్యకలాపాలు, దేశానికి వ్యతిరేకంగా యుద్ధం అభియోగాలతో సంబంధిత ఐపీసీ సెక్షన్లు, ఆయుధాల నిరోధక చట్టం, ఉపా కింద ఐదుగురు నిందితులను దోషులుగా నిర్ధారించింది. దాడుల వెనుక ముందస్తు ప్రణాళిక, వాటిని దుర్మార్గంగా అమలు చేసిన తీరు, దారుణమైన మారణ హోమాన్ని ప్రేరేపించేలా నిందితుల పాశవిక లక్ష్యాన్ని హైకోర్టు ప్రధానంగా ప్రస్తావించింది. ఫిబ్రవరి 21, 2013 సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్‌లో జనసమ్మర్ధంగా ఉండే దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతంలో రెండు పేలుళ్లు సంభవించిన దుర్ఘటనలో 18 మంది మరణించారు. మరో 131 మంది తీవ్రంగా గాయపడ్డారు. అత్యంత అధునాతనమైన పదార్థాలతో మొదటి పేలుడు బస్ స్టాప్‌లో చోటు చేసుకోగా, రెండవ పేలుడు ఏ1 మిర్చి సెంటర్ వద్ద జరిగింది. యావత్ నగరాన్ని, దేశాన్ని వణికించింది. ★

# అక్టోబరు నాటికి రామమందిర నిర్మాణం పూర్తి



ఈ ఏడాది అక్టోబరు నాటికి అయోధ్యలో రామమందిర దేవస్థాన సముదాయ నిర్మాణం పూర్తవుతుందని శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఏప్రిల్ 11న మీడియాతో అన్నారు. రామమందిర నిర్మాణం ఒక ధార్మిక మైలురాయి మాత్రమే కాదని జాతీయ ఐక్యత, భక్తికి ఒక చిహ్నమని, అది అయోధ్యను ఒక అంతర్జాతీయ ఆధ్యాత్మిక, సాంస్కృతిక గమ్య స్థానంగా మారుస్తున్నదని చెప్పారు. ఏప్రిల్ 30న అక్షయ తృతీయను పురస్కరించుకొని అయోధ్యలోని రామమందిరం తొలి అంతస్తులోని గర్భగుడిలో రామదర్బార్‌కు చెందిన పవిత్రమైన విగ్రహాల ఏర్పాటు క్రమమైన ఉపచారాలతో జరుగుతుందని ఆయన తెలిపారు. ఆ తర్వాత జూన్‌లో జలవాస్, అన్నవాస్, ఔషధవాస్, శయ్యావాస్ లాంటి పవిత్రమైన క్రతువుల మధ్య విగ్రహాలకు మూడు రోజులపాటు ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుందని తెలిపారు. మందిర ప్రాంగణంలో సూర్య భగవానుడు, భగవతి, అన్నపూర్ణ, శివలింగం, గణపతి, హనుమాన్‌కు విడివిడిగా ఆరు మందిరాలను ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. శేషావతార మందిరంలో లక్ష్మణ స్వామి విగ్రహాన్ని, సప్త మండపంలో వాల్మీకి మహర్షి, వశిష్ట, విశ్వామిత్ర, అగస్త్యముని, నిషిద రాజు, శబరి, అహల్య విగ్రహాల ప్రతిష్ఠాపన జరుగుతుందని తెలిపారు. తులసీదాస్ విగ్రహాన్ని ఇప్పటికే యాత్రీ సువిధ కేంద్రం వద్ద నెలకొల్పినట్టు చెప్పారు.

భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు గురుతుల్యులైన రామానుజాచార్య, శంకరాచార్య, మాధవాచార్య, రామానుజాచార్య పేరిట అయోధ్యకు నాలుగు అతి పెద్ద ప్రవేశ ద్వారాల నిర్మాణం జరుగుతోందని రాయ్ తెలిపారు. పురందరదాసు, ప్రయాగరాజ్‌కు చిహ్నమైన ఉడుత, పౌరాణిక సంబంధితమైన రామసేతు వృత్తాంతాన్ని తెలియజేసే విగ్రహాలను మందిరం ప్రాంగణంలో నెలకొల్పు తున్నట్టు చెప్పారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ పర్యవేక్షణలో నిర్మాణ పనులు శరవేగంగా



# మహోబలికి 56 వంటకాలతో మహోథాలి

చైత్ర పౌర్ణమి నాడు హనుమాన్ విజయోత్సవం పురస్కరించుకొని మధ్యప్రదేశ్ లోని జబల్‌పూర్‌కు చెందిన పచ్‌మాత మందిర్ నిర్వాహకులు దేశవ్యాప్తంగా నోరూరించే 56 సంప్రదాయ వంటకాలతో కూడిన మహా థాలిని మహాబలికి నైవేద్యంగా పెట్టారు.

ఈ మహాథాలి కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారతీయుల భక్తి భావన, ఐక్యత, భారత్ ఘనమైన సాంస్కృతిక వైవిధ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. మందిర్ రజతోత్సవాన్ని పురస్కరించుకొని హనుమాన్ మందిర్ సేవాసమితి, మహిళా మండల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మూడు రోజుల వేడుకల్లో భాగంగా హనుమయ్యకు మహాథాలితో పాటుగా 5,000 కేజీల అతి పెద్ద లడ్డును సమర్పించుకున్నారు. మహాథాలిలో ఉంచిన వాటిలో కశ్మీర్ నుంచి ఎండు ఫలాలు, గుజరాత్ నుంచి ఫాఫ్డా జిలేబీ, ఉత్తరప్రదేశ్ నుంచి లయియా, బనారస్ నుంచి కిల్లీ, లస్సీ, బేల్ షర్బత్, బీహార్ వంటకాలకు పెట్టింది పేరైన లిట్టి-చొఖ్కా లాంటివి ఉన్నాయి.

ఈ మహాథాలి రూపకల్పనలో ఒకరైన శ్రద్ధ మాట్లాడుతూ మహాథాలిలో వంటకాలన్నీ కూడా ఎంతో భక్తి, ప్రేమలతో వండి వడ్డించినవే అని తెలిపారు. మందిర్ నిర్వాహకుల్లో ఒకరైన రాఘవ్ దేవాచార్య మాట్లాడుతూ "హనుమాన్‌జీ అపారమైన శక్తి మనం ఎవరనేది గుర్తు చేస్తుంది. ఆయన రామచంద్ర భగవానుడితో నాలుగు అడుగులు వేయడం ద్వారా తన జీవిత పరమార్థాన్ని ఎలాగైతే తెలుసుకున్నాడో మనం కూడా హనుమాన్‌జీ స్ఫూర్తితో అనుసంధానమై ఉండటం ద్వారా మన హిందూ అస్తిత్వాన్ని అర్థం చేసుకుంటూ పదుగురి ఎదుట దానిని వ్యక్తీకరించాలి" అని అన్నారు. ★

# జపాన్‌లో పిల్లల్ని కనడా...



జపాన్‌లో జననాల రేటు నానాటికి రికార్డు స్థాయిలో పడిపోతోంది. అదేసమయంలో వయోవృద్ధుల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోంది. దీంతో భవిష్యత్తులో తమ దేశం యువతరం లేని దేశంగా మిగిలిపోతుందేమోననే బెంగ అక్కడి ప్రభుత్వాలను పట్టిపీడిస్తోంది. దీనికి విరుగుడు అన్నట్టుగా టోక్యో మెట్రోపాలిటన్ ప్రభుత్వం తన ఉద్యోగులకు వారానికి పనిదినాలను నాలుగు రోజులకు కుదిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. తీసుకున్నదే తడవుగా ఆ నిర్ణయాన్ని వెంటనే అమల్లోకి పెట్టేసింది. దీంతో పాటుగా పిల్లల బాగోగులు చూసుకోవడానికి పాక్షిక సెలవు విధానాన్ని కూడా తీసుకొచ్చింది. ఈ విధానంలో ప్రభుత్వ ఉద్యోగులైన తల్లిదండ్రులకు రోజువారీ పనిగంటల్లో రెండు గంటలు తగ్గిస్తారు. తద్వారా తల్లిదండ్రులకు రోజూ రెండుగంటల పాటు వారి పిల్లల యోగక్షేమాలను చూసుకునే అవకాశం ఉంటుంది. దీనిపై టోక్యో గవర్నర్ యురికో కొయికే టోక్యో మెట్రోపాలిటన్ అసెంబ్లీలో మాట్లాడుతూ కొత్తగా తీసుకొచ్చిన విధానాలతో ఇకపై ప్రభుత్వ మహిళా ఉద్యోగులు వృత్తిపరమైన ఆకాంక్షలు, కుటుంబ బాధ్యతల్లో ఏదో ఒక దానిని మాత్రమే ఎంచుకునే పరిస్థితి ఉండదని అన్నారు. అంతేకాకుండా మహిళా ఉద్యోగులు పిల్లల్ని



జరుగుతున్నాయని, ఈ ఏడాది అక్టోబరు నాటికి యావత్ మందిర నిర్మాణం పూర్తవుతుందని ఆకాంక్షిస్తున్నట్టు చంపత్ రాయ్ తెలిపారు. ★



## నికి పనిదినాల కుదింపు

కనడానికి, వారి బాగోగులను చూసుకోవడానికని వారి ఉద్యోగాలను త్యాగం చేయాల్సిన అవసరం ఉండదని గవర్నర్ తెలిపారు.

జపాన్ ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం పోయిన సంవత్సరం జనవరి నుంచి జూన్ మధ్య కాలంలో కేవలం 3 లక్షల 50 వేల 74 జననాలు నమోదు అయ్యాయి. ఇది అంతకు ముందు ఏడాది పోలిస్తే 5.7 శాతం తక్కువ. ఇక జాతీయ సంతానోత్పత్తి రేటు సగటున మహిళకు 1.2 పిల్లలుగా ఉంది. జపాన్ సుస్థిరమైన జనాభాను కలిగి ఉండాలంటే సంతానోత్పత్తి రేటు 2.1 ఉండాలి. ★

# కోటిమొక్కల వనజీవి కన్నుమూత



తన 87 ఏళ్ల జీవితంలో 50 ఏళ్లకు పైగా కాలాన్ని మొక్కల పెంపకానికి, పచ్చదనాన్ని పెంచి పోషించడానికి అంకితం చేసి 'వనజీవి' అని అంటూ ప్రజలు పెట్టిన పేరును తన ఇంటి పేరుగా మార్చుకున్న పద్మశ్రీ పురస్కార గ్రహీత, సామాజిక కార్యకర్త, పర్యావరణవేత్త దరిపల్లి రామయ్య ఏప్రిల్ 12న కన్నుమూశారు. ఆయన సొంత ఊరు రెడ్డిపల్లి. ఈ ఊరు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో ఉంది. రామయ్య మెడకు ఎప్పుడూ కూడా 'వృక్షోరక్షతి రక్షితః' అని రాసి ఉన్న ఆకుపచ్చటి గుండ్రటి పళ్లెం వేలాడుతూ ఉంటుంది. చొక్కా జేబుల్లో విత్తనాలు లేకుండా ఆయన ఇంట్లో నుంచి అడుగు బైటపెట్టరు. అలా బైటకు వచ్చినప్పుడు ఎక్కడైనా ఖాళీగా ఉన్న నేల కనిపిస్తే అక్కడ తన జేబులో ఉన్న విత్తనాలు చల్లుతారు. సైకిల్ మీద వస్తున్నా కానీ, మోపెడ్ వస్తున్నా కానీ ఆ వాహనానికి అన్ని వైపులా మొక్కలు ఉండాల్సిందే. వాటిని ఎక్కడో ఒక చోట నాటాల్సిందే. వాటి ఆలనాపాలనా చూసుకోవాల్సిందే. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమం నుంచి రామయ్యకు ఎంతగానో మద్దతు లభించింది.

అలా వనజీవి రామయ్య తన జీవితకాలంలో మొత్తంగా ఒక కోటికి పైగా మొక్కలు నాటారు. పర్యావరణం పట్ల, పచ్చదనం పట్ల రామయ్యకు ఉన్న ప్రేమను, బాధ్యతను, మక్కువను గుర్తించిన సమాజం ఆయన్ను 1995లో సేవా పురస్కారం, 2005లో వనమిత్ర పురస్కారం, 2015లో నేషనల్ ఇన్నోవేషన్స్ అండ్ అవుట్‌స్టాండింగ్ ట్రెడిషినల్ నాలెడ్జ్‌తో సత్కరించుకుంది.

పచ్చదనాన్ని పెంచి పోషించడంలో రామయ్య పాత్రను గుర్తించిన భారత ప్రభుత్వం 2017లో ఆయనకు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రదానం చేసింది. ప్రధాని నరేంద్రమోదీ, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు, తదితరులు 'వనజీవి' రామయ్య మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం రామయ్య అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించింది. ★

# రోదసిలో మానవ వ్యర్థాల రీసైక్లింగ్‌కు 3 మిలియన్ డాలర్లు



రోదసిలో చేస్తున్న ప్రయోగాల కారణంగా అంతరిక్షంలో నానాటికి పెరిగిపోతున్న మానవ వ్యర్థాలను ఉన్నచోటనే రీసైక్లింగ్ చేయడంపై నాసా దృష్టి పెట్టింది. ఈ మేరకు లూనారీసైకిల్ చాలెంజ్ పేరిట ఓ పోటీని ప్రకటించింది. అంతరిక్షంలో మానవ వ్యర్థాల రీసైక్లింగ్‌పై సరైన పరిష్కారంతో కూడిన ఐడియా ఇచ్చిన వారికి బహుమతిగా 3 మిలియన్ డాలర్లు ఇస్తామని నాసా తెలిపింది. గ్రహాలు, అంతరిక్షంలోకి మానవసహిత రోదసి నౌకలు చేరుకున్నప్పుడు అక్కడ పోగుపడే వ్యోమగాముల వాంతి, మూత్రం, మలం లాంటి వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడానికి ఒక టెక్నాలజీని అభివృద్ధి చేయాలని ఆసక్తి ఉన్నవారికి పిలుపునిచ్చింది. ప్రస్తుతం అపోలో ప్రయోగాల కారణంగా చంద్రుడిపై 96 బ్యాగుల మానవ వ్యర్థాలు పోగుపడ్డాయి. ఈ పోటీ లక్ష్యం అంతరిక్షంలో మరింత వ్యర్థాలు చేరుకోకమునుపే ఉన్న వ్యర్థాలను రీసైకిల్ చేయడానికి ఓ దారి చూడటం. ప్రకటించిన పోటీలో బహుమతి పొందిన ఐడియాను భవిష్యత్తులో అంతరిక్షంలోనూ, చంద్రుడితోపాటుగా ఇతర గ్రహాల పైన చేపట్టే మానవ సహిత ప్రయోగాల్లో వినియోగిస్తారు. ★

## కథ

ఆ విషయం విన్న దగ్గర నుంచి శ్యామల మనసు అదోలా అయి పోయింది. మధ్యాహ్నం నిద్రపట్టక అసహనంగా మంచంపై అటు ఇటూ దొర్లుతున్నంతలోనే, పావు తక్కువ నాలుగు అయిపోయింది. ఆమె భర్త సుబ్బారావు లేచి వరండాలోకొచ్చి వాలు కుర్చీలో కూర్చున్నాడు. అప్పుడే టీకి టైమయ్యిపోయిందా అని లేచి, గ్రీన్ టీ పెట్టి అతనికి ఇచ్చింది శ్యామల. అతను కప్పు అందుకోవడమే తరువాయి, తాగటం మొదలుపెట్టాడు.

ఎన్నడూ ఉండే రుచి తాగుతున్న టీలో లేకపోయేసరికి, పెదాలు విరుస్తూ "ఏంటి శ్యామల! ఈరోజు టీ ఇలా కాచావ్?" అనడిగాడు.

"ఏవండీ బాగు లేదా?" అని తన టీ రుచి చూసింది. రోజూలా లేదు. తనకూ నచ్చలేదు. సుబ్బారావుకైనా, తనకైనా టీ అంటే ఎంతో ప్రీతి! ఎంత ఇష్టమంటే, సాయంత్రం టీ టైం ఎప్పుడవు తుందాని వాళ్లు ప్రతిరోజూ ఎదురు చూస్తుంటారు. అలాగే తెల్లవారైతే చాలు... బ్లాక్ టీ తాగాలని తహతహలాడతారు.

టీ నాలుక్కి చిక్కగా తగలకపోయేసరికి "మంచి రంగు కూడా లేదు; సరిగ్గా మరగనిచ్చావా?" అంటూ విసుక్కున్నాడు సుబ్బారావు. శ్యామల మాట్లాడలేదు. ఆమె మౌనంగా ఉండిపోవడం చూసి "ఇంకా సునీల్ విషయమే ఆలోచిస్తూ కూర్చున్నట్టున్నావ్.. నీకు చెప్పానా.. ఆ విషయం గురించి అంతగా ఆలోచించ వద్దని.." కాస్త విసుక్కున్నాడు.

"ఏమోనండీ మీరు చెప్తున్నారుగానీ.. నా మనసుని ఎంతకీ సముదాయించు కోలేకపోతున్నాను.. నాకదంత కరెక్ట్ కాదని అనిపిస్తోంది.." ముఖం చిట్లించింది శ్యామల. సుబ్బారావు తనతో అన్న మాటలే ఆమె చెవుల్లో పదే పదే ప్రతి ధ్వనిస్తున్నాయి.

"...ఏవే.. మనవాడు ఎవరో అమ్మాయితో సహజీవనం చేస్తున్నాడట.. తన కొలీగట.. మంచి అమ్మాయట.. తను కూడా మనవాడు పనిచేసే కంపెనీలోనే పనిచేస్తోందట.. ఇద్దరికీ కిందటేడాది నుంచి పరిచయమట.. ఒకరినొకరు ఇంకా బాగా అర్థం చేసుకోవాలని డేటింగ్‌లో ఉంటున్నారట.. అదే సహజీవనం చేస్తున్నారట.. ఆ అమ్మాయిని మనకు పరిచయం చేస్తాడట.. మనల్ని వారం పదిరోజుల్లో వీలుచూసుకుని రమ్మంటున్నాడు..'' ఆమెకు కర్ణకఠోరంగా అనిపిస్తున్నాయి ఆ మాటలు! ఏం పనులివి? అబ్బాయి ఇలాంటి పని చేశాడేమిటి? ఇంటావంటా లేని పని! నలుగురికీ తెలిస్తే ఏమనుకుంటారు? అసలే బీపీ మనిషి కావడంతో అది కాస్తా ఎక్కువైపోయింది. నిన్న కొడుకు సునీల్ నుంచి ఫోన్ వచ్చినప్పటి నుంచి ఆమె ఎడతెరపి లేని ఆలోచనలతో సతమతమై పోతోంది.

"అది కాదు శ్యామలా! ఈ రోజుల్లో అదంతా కామన్ అయి పోతోంది.. కాలం వేగంగా మారి పోతోంది. ఆ మార్పులను మనం ఒప్పుకోవాలి శ్యామలా... తప్పదు.."

"ఏంటండీ కాలంలో మార్పు!.. ఇదం చెడిపోయిన మనుషులు తెస్తున్న మార్పుల్ని మనం అంగీకరించాలా?"

"ఇందులో ఇదం చెడిపోవడమేముంది?.. నేటితరం స్వేచ్ఛను కోరుకుం టోంది. వారి హక్కును మనం కాదనలేం.. కాదన్నా వారు వినిపించు కోరు.."

ఏమిటండీ హక్కు.. మరీ దిగజారిపోతున్నారు.. స్వేచ్ఛకి ఓ హద్దూపద్దూ ఉండొద్దూ? అద్దెకు స్నేహితుడిని తెచ్చుకునే వరకూ వెళ్లింది అమ్మాయిల స్వేచ్ఛ! గంటకింత అని వారు పంచే స్నేహానికి అద్దె చెల్లిస్తారట! అది నాకు స్నేహం అనిపించడం లేదు...వ్యభిచారం అనిపిస్తోంది. ఈ రోజుల్లో పెళ్లి, పిల్లలు, కుటుంబ బాధ్యతలను ఎంతోమంది అమ్మాయిలు ఒక గుదిబండగా భావిస్తున్నారండీ! పెళ్లి చేసుకుంటే బిడ్డకి జన్మనివ్వాల్సి వస్తుందనీ, ఆ బిడ్డకి పాలివ్వాల్సివస్తుందనీ, ఆ బాధను భరించడం తమ వల్లకాదనీ పెళ్లి వద్దనుకుంటున్నారట. సుఖజీవనం కోసం దర్జాగా సహజీవనం పేరు చెప్పి కాపురాలు వెలగబెడుతున్నారు.. సహజీవనం పేరుతో ఎన్నెన్ని



**భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది**

మోసాలు జరగడంలేదూ.. భార్యాభర్తల మధ్యనుండే స్వచ్ఛమైన అనురాగం, ఆప్యాయతలు సహజీవనం చేసేవాళ్ల మధ్య ఎక్కడ ఏడుస్తున్నాయండీ.. కేవలం అవసరాలు తీర్చుకోవడం కోసమే వాళ్ల అనుబంధాలు. చిన్నపాటి కలహాలకే నూరేళ్ల కాపురాలను కాల్చేసుకుని పరాయి పంచలకు పోతున్నారు.. లేకపోతే ఒకళ్ల మీద ఒకళ్లు పగలు తీర్చుకుంటున్నారు.. మీరేమైనా అనండి, నీచమైన వాంఛలు తీర్చుకోవడానికే ఈ తంతంతా..” చీదరించుకుంది శ్యామల.

“ప్రతి దాంట్లో మనం చెడునే కాదు, మంచిని కూడా చూడాలి శ్యామలా.. పెళ్లికి ముందు ఒకరి నొకరు అర్థం చేసుకోవాలనే ఉద్దేశంతో సహజీవన మన్నది పనికి వస్తుందంటున్నారు. సహజీవనం చేసేవాళ్లందరూ చెడ్డవాళ్లు కారు. చెడ్డవాళ్లేనని అనుకుంటే, మనవాడూ చెడ్డవాడే అవుతాడు; వాడిని కనిపెంచిన దానివి.. నువ్వే చెప్పు... మనవాడు తాను.. వాతావరణం చూద్దాం.. మనకి నచ్చకపోతే నచ్చలేదని చెప్పేద్దాం.. వెంటనే తిరిగొచ్చేద్దాం.. సరేనా..” అని శ్యామలకు నచ్చజెప్పాడు సుబ్బారావు.

ఆమె మౌనంగా ఉండిపోయింది. సుబ్బారావు అర్థం చేసుకుని “మనం శనివారం బయలుదేరుదాం.. వాళ్లు ఆదివారం ఇంట్లోనే ఉంటారట..” చెప్పాడు. వెంటనే ఫ్లయిట్‌కి రెండు టిక్కెట్లు రిజర్వేషన్ చేయించాడు.

* * *

ఆదివారం తెల్లారే సరికి బెంగుళూరులోని కొడుకు ఇంటికి చేరారు. రేష్మి ఎదురెళ్లి వాళ్లని ఇంట్లోకి రమ్మనమని తెల్లని అందమైన, నవ్వు ముఖంతో సాదరంగా



# బ్లాక్ టీ

## వెంకట మణి

చెడ్డవాడా? చెడ్డవాడు కాదు కదా! మనవాడు మంచి కారణంతోనే ఏ పనైనా చేస్తాడు.. వాడు మనల్ని మోసపుచ్చలేదు. మన దగ్గర ఏ విషయమూ దాయలేదు... తను ఒకమ్మాయితో సహజీవనం చేస్తున్నానని నిజాయతీగా చెప్పాడు; ఆ అమ్మాయిని మనకు పరిచయం చెయ్యడానికి స్వయంగా వాడే పిలిచాడు కూడా..”

సుబ్బారావు మాటలు ఆపనే లేదు. అతడికి అడ్డుపడి “నేను రానండీ! మీరు వెళ్తే వెళ్లండి.. నాకు కంపరంగా ఉంది..” అని ఖరాకండీగా చెప్పేసింది.

“అలా అంటే ఎలా శ్యామలా! రోజుల్ని బట్టి పోక తప్పదు..”

“మీరు ఎన్నయినా చెప్పండి.. నేను రాను.. మీరూ మీ అబ్బాయి మీ ఇష్టమొచ్చినట్టు ఊరేగండి..” అని అక్కడ్నుంచి లేచి విసురుగా వెళ్లిపోయింది.

రెండు రోజులు భారంగా గడిచాయి. “కొడుకు పిలిచాడు కదా.. వెళ్లకపోతే బాగోదు.. నువ్వు కూడా రా.. అక్కడ నువ్వేం మాట్లాడొద్దు.. నేను మాట్లాడ

ఆహ్వానించింది. “ఈమే కాబోలు నా కోడలు కాని కోడలు..” అని అనుకుంటూ అయిష్టంగానే ఇంట్లో అడుగుపెట్టింది శ్యామల.

రేష్మిని పరిచయం చేశాడు కొడుకు సునీల్. శ్యామల ముఖం జేవురించుకునిపోయింది. మామూలుగా ఉండమని తనకి మాత్రమే అర్థమయ్యే భాషలో నొక్కి చెప్పాడు సుబ్బారావు. వారి స్నానపానాలకు చకచకా ఏర్పాట్లు చేసింది రేష్మి. వేడి వేడి ఫలహారం చేసి పెట్టింది. శ్యామలకు తినబుద్ధి కాలేదు. సుబ్బారావు మళ్లీ తన భాషలో నొక్కి చెప్పాడు. కొడుకు కోసం తినక తప్పలేదు. ఈలోపు వంట ఇంటిలోంచి ఒకటే ఘుమఘుమ వాసన వారి ముక్కుపుటాలను అదిరించింది. అది వారికెంతో ఇష్టమైన వాసన! పక్క ఫ్లోర్‌లో ఎవరో టీ కాచుకుంటున్నారు కాబోలు అనుకుంది శ్యామల. ఇంతలో రెండు కప్పుల్లో మంచి రంగు తేలిన బ్లాక్ టీతో వచ్చింది రేష్మి.

“ఆంటీ తీసుకోండి” అని ఓ కప్పును శ్యామలకు అందించింది. “అంకుల్! మీకు షుగర్ లెస్..” అని మరో కప్పును సుబ్బారావు చేతికిచ్చింది.

టీ రుచనిపించింది శ్యామలకు. సుబ్బారావు “టీ బాగుందికదా..” అనంటే ఆమె తటాలున మొఖం తిప్పేసుకుంది.

ఇక మధ్యాహ్న భోజనంలో, నాలుగు రకాల కూరలతో మైమరపించింది రేష్మి. సుబ్బారావు కడుపునిండా తిని బ్రేవ్‌మని త్రేన్చాడు. శ్యామలకు మాత్రం కడుపు మండింది!

“మేం సాయంత్రం, నా స్నేహితుడు గోపాల రావుని కలుసుకుని అటునుంచి అటే విశాఖ ఫ్లైయిట్ ఎక్కేస్తాం..” అని చెప్పాడు సుబ్బారావు కొడుకుతో. సునీల్, రేష్మి రెండురోజులుండి వెళ్లండి అనంటే పనుంది కుదరదన్నాడు.

మధ్యాహ్నం పడుకునే అలవాటు ఉండడంతో సుబ్బారావు వెళ్లి కొడుకు బెడ్‌పైన పడుకున్నాడు. శ్యామల హాల్‌లోని సోఫాలోనే నడుంవాల్చింది. ఆమె కళ్లు మూతలు పడలేదు. రేష్మి ఆలోచనలు దోమల్లా

ముఖం చుట్టూనే తిరుగుతున్నాయి. ఏమిటీ కొత్త కొత్త బంధాలు?! ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి పెళ్లికి ముందు ఒక ఆడ, మగ ఒక గదిలో కలిసుండాలా? ఏంటో ఈ వైపరీత్యాలు?! తన కొడుకు తప్పు చేస్తున్నాడా? రేష్మిని చూస్తే మంచి అమ్మాయిలాగానే ఉంది. సంప్రదాయంగానే కనిపిస్తోంది. ఆలోచనలు మధించగా.. మధించగా శ్యామల మనసు కాస్త మెత్తబడింది.

సుబ్బారావు ఠంచనుగా పావుతక్కువ నాలుగుకి లేచి కొడుకు గదిలోంచి బయటకు వచ్చాడు. "అమ్మో! ఈ మనిషి లేచాడు.. గ్రీన్ టీ అడుగుతాడు.. ఇక్కడ గ్రీన్ టీ ఉందో లేదో.." అని శ్యామల లేచి వంటగదిలోకి వెళ్లబోయింది. ఇంతలో గ్రీన్ టీతో రేష్మి ఎదురొచ్చింది. ఆమె అలా తమ అలవాట్లను తెలుసుకుని ఠంచనుగా గ్రీన్ టీ అందించేందుకు ఆ వేళకు వచ్చేసరికి శ్యామల, సుబ్బారావు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యి ఆమె వైపు విస్మయంగా చూశారు. "అదేమిటి నావైపు అలా చూస్తున్నారు.. తాగండి అంకుల్.. తాగండి ఆంటీ.." అంటూ ప్రేమగా టీ కప్పులు అందించింది రేష్మి. అమ్మాయి తమ మనసు తెలుసుకుని మసలుతోందని శ్యామల మనసు మరికాస్త మెత్తబడింది.

"మమ్మీ! నేనూ రేష్మి ఏడాదిగా కలిసుంటున్నాం.." వివరాలు చెప్పాడు సునీల్.

తన భార్య ఎలా స్పందిస్తుందా అని సుబ్బారావు ఆమె వైపు సాలోచనగా చూస్తూ "టీ బాగుంది కదా.." అని అన్నాడు. శ్యామల చిన్నపాటి చిరునవ్వుతో రేష్మి వైపు చూసి, తన కొడుకు సెలక్షన్ బాగానే ఉంది అని మనసులో అనుకుంటూ పైకి టీని ఉద్దేశించి అన్నట్లుగా "పరవాలేదు.." అంది. తమ బంధాన్ని అమ్మ అంగీకరించినట్లేనని అర్థమైంది సునీల్‌కి.

* * *

శ్యామలకు అర్థమైంది. జీవితం కూడా వ్యాపారమై పోయిందన్నమాట! అయితే బంధాలు కూడా వస్తు సేవల్లాంటివే. బాగుందనుకుంది. ఈలోపు బ్లాక్ టీ పెట్టి తెచ్చి "ఆంటీ మీకిష్టమైన టీ... అంకుల్! మీకు షుగర్ లెస్.." అని అందించింది లిల్లీ. శ్యామల టీ కప్పు అందుకోలేదు. "తను టీ బాగా పెడుతుంది మమ్మీ.. అచ్చం నువ్వు పెట్టినట్లే పెడుతుంది.. నా మాట మీద నమ్మకం లేకపోతే ఒకసారి తాగి చూడు.." అన్నాడు సునీల్.



బెంగుళూరు నుంచి తిరిగొచ్చిన దగ్గర్నుండి రేష్మితో కొడుక్కి పెళ్లి చేసెయ్యాలని ఇంట్లో శతపోరు పెడుతోంది శ్యామల.

"పెళ్లీ పెటాకులు లేకుండా ఎన్నాళ్లని పెళ్లికాని వాళ్లిద్దరూ ఒక ఇంట్లో ఉంటారు చెప్పండి.. వాళ్ల విషయం మన బంధువులకి తెలియక ముందే వాళ్లకి పెళ్లి చేసేస్తే బాగుంటుంది.. ఎంత చెప్పినా వినిపించుకోరేం..! మీరు చెప్తున్నట్లుగా ఒకపక్క ప్రపంచం ఎంత మారుతున్నా, మారని ప్రపంచం కూడా మరోపక్క ఉంది కదండీ.. పల్లెల్లో వున్న మనవాళ్లకి ఈ విషయాలేం అర్థంకావు.. నా మాట వినండి.." అంది.

"నువ్వు చెప్పిందీ నిజమేననుకో.." అని వీలు చూసుకుని సునీల్‌తో మాట్లాడతానన్నాడు సుబ్బారావు.

సంవత్సరం గిర్రున తిరిగిపోయింది.

సందర్భం వచ్చినప్పుడల్లా కొడుకుతో మాట్లాడమని గుర్తుచేస్తూనే ఉంది శ్యామల. అతడు "అలాగే.. అలాగే.." అని ఊకొడుతున్నాడుగానీ కొడుకుతో మాట్లాడలేదు. శ్యామల చూసి చూసి "అబ్బాయి దగ్గరకు వెళదాం..పెళ్లి మాటలు ఫోన్లో ఎందుకు.. నేరుగా వాడితోనే మాట్లాడదాం.." అని సుబ్బారావుని బయలు దేరదీసింది.

ఒకరోజు చెప్పాపెట్టకుండా సునీల్ దగ్గరకు వెళ్లారు శ్యామల, సుబ్బారావు. కొడుకు ఫ్లాట్ కాలింగ్ బెల్ నొక్కాడు సుబ్బారావు.

ఎండ కన్నెరుగక తెల్లబడిన కోమలమైన చేతులతో తలుపు తెరిచి వారిని లోపలికి అచ్చం రేష్మిలా ఆహ్వానించింది ఓ అమ్మాయి.

"మమ్మీ! తను లిల్లీ.. తనూ నేనూ నాలుగు నెలలుగా కలిసుంటున్నాం.. రేష్మి కంటే ఎన్నో రెట్లు బెటర్ మమ్మీ తను.."

మరి రేష్మి సంగతేమిటన్నట్టు విస్తుపోయి చూసింది శ్యామల.

కొడుకు ఆమె భుజంపై ఆప్యాయంగా చెయ్యివేసి "ఎవరైనా బెటర్‌మెంటే కదా చూసుకుంటారు. తనూ అదే చేసింది. ఇప్పుడు, మార్కెట్‌లో మనమైనా బెటర్ క్వాలిటీ సరుకు ఏదైతే ఉందో దానినే కదా కొంటాం.. జీవితంలో కూడా అంతేనమ్మా.." అని జంకుగొంకూ లేకుండా చెప్పాడు.


శ్యామలకు అర్థమైంది. జీవితం కూడా వ్యాపారమైపోయిందన్నమాట! అయితే బంధాలు కూడా వస్తు సేవల్లాంటివే. బాగుందనుకుంది.

ఈలోపు బ్లాక్ టీ పెట్టి తెచ్చి "ఆంటీ మీకిష్టమైన టీ... అంకుల్! మీకు షుగర్ లెస్.." అని అందించింది లిల్లీ. శ్యామల టీ కప్పు అందుకోలేదు. "తను టీ బాగా పెడుతుంది మమ్మీ.. అచ్చం నువ్వు పెట్టినట్లే పెడుతుంది.. నా మాట మీద నమ్మకం లేకపోతే ఒకసారి తాగి చూడు.." అన్నాడు సునీల్. ఆమె కప్పు అందుకుంది. తాగకపోతే బాగోదన్నట్లు సుబ్బారావు తన భాషలో చెబితే అప్పుడు తాగింది. కొడుకు చెప్పినట్లుగానే ఉంది టీ!

"ఎలా ఉంది మమ్మీ.. నేను చెప్పినట్టే ఉంది కదూ!.." ఆత్రుతగా అడిగాడు సునీల్.

"అస్సలు.. ఇదేం బాగులేదురా అబ్బాయ్!.." అని చివాలున లేచి బయటకు నడిచింది శ్యామల.

ఆమె వెనుకే సుబ్బారావు...




వచ్చేవారం కథ..

**దృక్పథం**

– వి. శాంతిప్రబోధ



భారత టేబుల్ టెన్నిస్ చరిత్రలో తెలుగుతేజం శరత్ కమల్ అధ్యాయం ముగిసింది. రెండున్నర దశాబ్దాల అరుదైన రికార్డుల ప్రస్థానానికి తెరపడింది. 42 ఏళ్ల వయసులో రిటైర్మెంట్ ప్రకటించాడు.



# శరత్ 'కమల్'ను మరువగలమా!

ఆచంట శరత్ కమల్.. భారత క్రీడాభిమానులకు.. ప్రధానంగా టేబుల్ టెన్నిస్ ప్రియులకు ఏ మాత్రం పరిచయం అవసరం లేని పేరు. భారత టేబుల్ టెన్నిస్‌కు గత రెండున్నర దశాబ్దాల కాలంగా అసమానసేవలు అందించడంతో పాటు పలు అరుదైన రికార్డులు, ఘనతలతో తనకంటూ ఓ చరిత్ర సృష్టించుకొన్నాడు. చెన్నై వేదికగా జరిగిన 2025 డబ్ల్యుటిటి స్టార్ కంటెండర్ టోర్నీ ప్రీ–క్వార్టర్ ఫైనల్ రౌండ్లో హైదరాబాద్ కుర్రాడు స్నేహిత్ చేతిలో పరాజయంతో ఓ ఆటగాడిగా తన ప్రస్థానం ముగిసినట్లు అధికారికంగా ప్రకటించాడు.

**రాజమహేంద్రవరం నుంచి ప్రపంచస్థాయికి...**

ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరం నుంచి జాతీయ టీటీలోకి, చెన్నై నగరం నుంచి అంతర్జాతీయ టీటీలోకి దూసుకొచ్చిన శరత్ పురుషుల సింగిల్స్, మిక్సిడ్ డబుల్స్, పురుషుల డబుల్స్ అంశాలలో డజనుకు పైగా పతకాలు, పలు అరుదైన రికార్డులతో తనకుతానే సాటిగా నిలిచాడు. గతంలో భారత టీటీ దిగ్గజాలుగా పేరుపొందిన కమలేశ్ మెహ్తా, చంద్ర శేఖర్, మంజిత్ దువా సాధించలేని ఘనతలను శరత్ దక్కించుకొన్నాడు.

**ఐదు ఒలింపిక్స్- పది జాతీయ టైటిల్స్....**

ఒక్కో ఆటతో ఒక్కో ఆటగాడి పేరు ముడిపడి పోవడం, చిరునామాగా మారడం మన క్రీడా రంగంలో మామూలు విషయమే. చదరంగం అంటే విశ్వనాథన్ ఆనంద్, ఫుట్ బాల్ అంటే సునీల్ చెత్రీ, క్రికెట్ అంటే సచిన్ టెండుల్కర్, బ్యాడ్మింటన్ అంటే పీవీ సింధు, అథ్లెటిక్స్ అంటే నీరజ్ చోప్రా ఎలానో.. భారత టేబుల్ టెన్నిస్ అనగానే ఆచంట శరత్ కమల్ పేరు వినిపిస్తుంది.

జాతీయ టేబుల్ టెన్నిస్ చరిత్రలో అత్యధికంగా పదిసార్లు జాతీయ టైటిల్ నెగ్గిన, అత్యుత్తమంగా ప్రపంచస్థాయిలో 36వ ర్యాంకులో నిలిచిన, గత రెండుదశాబ్దాల కాలంలో ఐదుసార్లు ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన.. ఈ తెలుగుతేజం గురించి.. మన తెలుగురాష్ట్రాల క్రీడాభిమానులకు తెలిసింది చాలా తక్కువే. ఆంధ్రప్రదేశ్‌లో జన్మించినా, చెన్నై నగరాన్ని నివాసంగా చేసుకొని టేబుల్ టెన్నిస్ క్రీడలో ఘనమైన ఎన్నో రికార్డులు సాధించిన శరత్ గతేడాది ముగిసిన పారిస్ ఒలింపిక్స్ ప్రారంభవేడుకల్లో భారత బృందానికి పీవీ సింధుతో కలసి పతాకధారిగా అవతరించాడు.

**టీటీనే శ్వాసగా...**

1982 ఆసియాక్రీడలకు భారత్ ఆతిథ్యమిస్తున్న సమయంలో జన్మించిన శరత్ కమల్.. టేబుల్ టెన్నిస్ గేమ్‌ను జీవితంగా మార్చుకొని, ఆ క్రీడకే అంకితమై పోయాడు. చైనా, జపాన్, హాంకాంగ్, కొరియా, ఫ్రాన్స్, నైజీరియా, ఇంగ్లండ్ లాంటి దేశాల ఆధిపత్యం ఉన్న ప్రపంచ టీటీలో శరత్ కమల్ కేవలం తన ఆటతీరుతోనే భారత్‌కు సైతం ఓ గుర్తింపు తెచ్చిపెట్టాడు. అంతర్జాతీయంగా భారత టీటీ మనుగడను కాపాడుతూ వచ్చాడు.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో అధికారిగా పనిచేస్తూనే జాతీయ టీటీలో ప్రస్థానం కొనసాగిస్తూ వచ్చాడు. భారత టీటీ చరిత్రలో అత్యధికంగా జాతీయ పురుషుల సింగిల్స్ టైటిల్ నెగ్గిన కమలేశ్ మెహ్తా రికార్డును పదోసారి నెగ్గడం ద్వారా శరత్ అధిగమించాడు. 2003లో తన తొలి జాతీయ సింగిల్స్ టైటిల్ నెగ్గిన శరత్ 2022లో 10వ జాతీయ టైటిల్ సాధించాడు.

ఆసియా క్రీడలు,కామన్వెల్త్ గేమ్స్‌లో దేశానికి ఎన్నో పతకాలు సాధించి పెట్టిన ఘనత శరత్ సొంతం. 2006 మెల్బోర్న్ కామన్వెల్త్ గేమ్స్ నుంచి 2022 బర్మింగ్ హామ్ కామన్వెల్త్ గేమ్స్ వరకూ వివిధ విభాగాలలో ఏడు స్వర్ణాలు సహా మొత్తం 13 పతకాలు సాధించిన రికార్డు శరత్‌కు ఉంది. అంతేకాదు.. 2018 జకార్తా ఆసియాక్రీడల పురుషుల టీమ్, మిక్సిడ్ డబుల్స్ విభాగాలలో కంచు పతకాల మోత మోగించాడు.

**2004 నుంచి 2024వరకూ...**

2004 ఏథెన్స్ ఒలింపిక్స్‌కు తొలిసారిగా అర్హత సాధించిన శరత్.. ఆ తర్వాత 2008 బీజింగ్, 2016 రియో ఒలింపిక్స్, 2021 టోక్యో ఒలింపిక్స్, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో సైతం పాల్గొనడం ద్వారా సరికొత్త రికార్డు నెలకొల్పాడు.

2019లో తన కెరియర్‌లోనే అత్యుత్తమంగా ప్రపంచ 30వ ర్యాంక్ సాధించి 37 ఏళ్ల లేటు వయసులో ఒమాన్ ఓపెన్ అంతర్జాతీయ టైటిల్ గెలుచుకొన్నాడు. జాతీయ అత్యున్నత క్రీడాపురస్కారం మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున పురస్కారాలు సైతం శరత్‌ను వరించాయి.

ఓ ఆటగాడిగా రిటైర్మెంట్ ప్రకటించినా భారత టేబుల్ టెన్నిస్ ఉన్నతి కోసం తాను జాతీయ టీటీ సంఘం పాలకుడిగా పాటుపడతానని, తాను జీవితంగా భావించిన టీటీ క్రీడతోనే తన అనుబంధం కొనసాగిస్తానని శరత్ ప్రకటించాడు.

భారత టేబుల్ టెన్నిస్‌కు ఎనలేని ఖ్యాతి తెచ్చిన శరత్ కమల్ ఓ తెలుగువాడు కావడం మన ఉభయతెలుగు రాష్ట్రాలు చేసుకొన్న అదృష్టమని చెప్పకతప్పదు.



కృష్ణారావు చొప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

# నిష్కామ కర్మయోగి కొల్లిమర్ల

**గుంటూరు :** ఆంధ్ర ప్రాంతంలో ఆర్ఎస్ఎస్, భారతీయ జనసంఘ్, భారతీయ జనతా పార్టీల తొలి తరం నాయకులు, నిరాడంబరులు, నిష్కామ కర్మ యోగి కొల్లిమర్ల వెంకటేశ్వర్లు శతజయంతి కార్యక్రమం ఏప్రిల్ 7న గుంటూరులో హిందూ ఫార్మసి కళాశాల ఆడిటోరియంలో జరిగింది. ఆయన కుటుంబసభ్యులు ఒక సమితిగా ఏర్పడి దీనిని నిర్వహించారు. కొల్లిమర్ల మనుమరాలు సౌందర్య అతిథులను వేదిక పైకి ఆహ్వానించగా, ఆయన మేనల్లుడు పోలం రాజు రాము ఆహ్వానితులను సభకు పరిచయం చేశారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ సంస్థాగత పూర్వ కార్యదర్శి వేణుగోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ కుటుంబం కోసం ఆయన తగినంత సమయాన్ని కేటాయించ నప్పటికీ, వారి కుటుంబ సభ్యులు ఆయన ఆదర్శాన్ని గౌరవిస్తూ, ఆయన మార్గంలో నాలుగు తరాలుగా కొనసాగటం ముదావహమన్నారు. శత జయంతి కమిటీ గౌరవాధ్యక్షుడు, విహింప రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షుడు పోలంరాజు ప్రసాదరావు కొల్లిమర్ల తనకు ఏవిధంగా స్ఫూర్తినిచ్చారో జ్ఞాపకం చేసు కున్నారు. కొల్లిమర్ల ప్రథమ సంతానం, రంగ నాయకమ్మ తన తండ్రితో






తమకున్న అనుబంధాన్ని, ఆయన తన సంస్థాగత పనుల పరిమితుల మధ్య తమపై ఎంత ప్రేమాను రాగాలను ప్రదర్శించారో వివ రించారు. మోక్షం కన్నా భారతమాత సేవే తనకు ప్రీతిపాత్రమని తమ తండ్రి చెప్పారని గుర్తు చేసు కున్నారు. సామాజిక సమరసతా వేదిక జాతీయ సంయోజకుడు శ్యామ ప్రసాద్ తన ప్రసంగంలో కొల్లిమర్ల సంస్థాగత జీవనంలోని స్ఫూర్తిదాయక సంఘటనలను వివరించారు. నిరాడంబరమైన వారి వ్యక్తిత్వాన్ని, భాజపాలో రాజకీయ శిక్షణా తరగతుల నిర్వహణ తీరును, ఏకాత్మ మానవతా వాదాన్ని వివరించటంలో వారి సామర్థ్యాన్ని ప్రస్తుతించారు.

ఆ తరువాత కొల్లిమర్ల కుటుంబం నుంచి, వారి స్వగ్రామమైన కొల్లిమర్ల నుంచి అత్యయిక పరిస్థితి సమయంలో అరెస్టైన వారిని శాలువా, జ్ఞాపికలతో సమితి సత్కరించింది. సత్కారం అందుకున్న వారిలో ఆయన చెల్లెలు, తమ్ముడు, మేనల్లుడు కూడా ఉండటం విశేషం. ఈ కార్యక్రమాన్ని కృష్ణమోహన్ నిర్వహించారు.

జ్యేష్ఠ కార్యకర్తలు వనమా పూర్ణచంద్రరావు, లక్ష్మీపతి, జూపూడి రంగరాజు, కిడాంబి దేవరాజన్ కొల్లిమర్ల ఏ విధంగా నేటి కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తారో వివరించారు.

విహింప జాతీయ కార్యదర్శి కోటేశ్వరశర్మ ప్రసంగిస్తూ కొల్లిమర్ల వ్యక్తిత్వం ఏ విధంగా అనేక మంది కార్యకర్తలను, వారి కుటుంబం నుంచి కూడా, ఇప్పటికీ నిర్మాణం చేస్తోందో వివరించారు. క్లిష్టమైన విషయాలను కూడా ఎలా తేలికపాటి ఉదాహరణలతో ఆయన వివరించేవారో గుర్తు చేసుకున్నారు. అటువంటి వ్యక్తులు "జయంతి తే సుకృతినో" అని చెపుతూ కొల్లిమర్ల వెంకటేశ్వర్లు తమ సుత్ఫలతో జరా, మరణ భయాలను జయించారు అంటూ ముగించారు.

కేసానుపల్లి ఆదిత్య, కేసానుపల్లి శ్రీరామ్, పొన్నెకంటి ఫణికిరణ్ తదితరులు వివిధ పనులను చక్కగా పర్యవేక్షించి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. పోలంరాజు అమరేశ్వర రావు వందన సమర్పణ చేయగా జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. ★

# చిరస్మరణీయులు కోట వెంకటాచలం

**భాగ్యనగర్ :** భారతీయ చారిత్రక కాలగణన, పాశ్చాత్య వక్రీకరణ, సవరణలు గురించి అలనాటి చరిత్రకారుడు కోట వెంకటాచలం అందించిన సేవ గణనీయమైనదని రామస్వామిశాస్త్రి (మేరీల్యాండ్, అమెరికా) కొనియాడారు. ఇతిహాస సంకలన సమితి, భాగ్యనగర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న కేశవమెమోరియల్ విద్యాసంస్థలో జరిగిన సమావేశంలో రామస్వామిశాస్త్రి ప్రసగించారు. శాస్త్రి కోట వెంకటాచలం మనవడు. చరిత్ర పరిశోధకుడు.

ఈ కార్యక్రమంలో సమితి తెలంగాణ అధ్యక్షుడు ఆచార్య కిషన్‌రావు, ప్రాంతసంఘటనా మంత్రి వేదుల నర్సింహం, కార్యదర్శి వీరేందర్, రామచంద్రరావు, అఖిల భారత మహిళాప్రముఖ్ అనూరాధ, భాగ్యనగర్ శాఖ అధ్యక్షుడు సాయివరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# కడపలో ఆది జాంబవ పరియోజన సమావేశం

**కడప:** ఆది జాంబవ పరియోజన సమావేశం ఏప్రిల్ 9న కడప జిల్లా, బ్రహ్మంగారిమఠంలో ఏపి టూరిజం విశ్రాంతి భవనంలో జరిగింది. భారత మాతకు పూలమాల అలంకరణ తర్వాత, బాబుజగజ్జీవనరామ్ జీవితంపై ఒక చిన్న పుస్తకం, ఉగాది నుండి ఉగాది వరకు కేలండర్ ఆవిష్కరణ జరిగింది.

స్వామి విరజానంద వారి ఆశీఃప్రసంగం చేస్తూ "జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సన్నిధిలో ఆదిజాంబవ సమావేశం జరుపు కుంటున్నాము. ఆనాడే "మతం నీతిరా, కులం మాదిగరా" అని శిష్యుడు కక్కయ్యతో చెప్పించారు. అదే ఈ ఆదిజాంబవ కుల ప్రత్యేకత. హిందూ సమాజం కులరీత్యా ఏనాడూ హెచ్చు తగ్గులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. కాలక్రమంలో






పొలంలో కలుపులాగా, ఇంట్లో దుమ్ములాగ, వంటికి పట్టే మలినంలాగా ఈ హెచ్చుతగ్గులు, అంటరానితనం, అస్పృశ్యత వచ్చాయి. వీటిని ఎప్పటికపుడు తీసివేయాలి, శుభ్రంచేయాలి. ఆ పనినే నేడు సమరసత సేవా ఫౌండేషన్ చేస్తున్నది. మనమందరం హిందూ ధర్మపరిరక్షణలో భాగస్వాములు అవుదాం. ధర్మాన్ని ఆచరిద్దాం. ధర్మాన్ని కాపాడుకుందాం" అని అన్నారు.

దక్షిణ మధ్య క్షేత్ర ధర్మజాగరణ ప్రముఖ్ అమర లింగన్న మాట్లాడుతూ ఈ దేశంలో హిందువులకు జరిగిన నష్టం, హిందువులను మతం మార్చిన తీరు, అందుకు హిందువులు చేసిన ప్రాణ త్యాగాలు మరిచిపోలేని సంఘటనలు అని తెలుపుతూ, ఆది జాంబవ పరియోజన పని గూర్చి వివరాలు తెలియచేసారు.

వంశ తిలక్ మాట్లాడుతూ ఆది జాంబవ కులాన్ని కాపాడుకోవడం భారతీయ ధర్మమని, దేశంలో మతకల్లోలం జరిగినప్పుడు ఆదిజాంబవులే ప్రాణాలను ఎదురొడ్డి నిలిచారు అని తెలిపారు. ఆది జాంబవులలో మత మార్పిడి తగ్గాలి అంటే ప్రతీ ఆదివారం ఆది జాంబవ పూజ ప్రతీ ఇంట్లో జరిగేలా చూడాలి అని చెప్పారు.

ఈ సమావేశంలో ప్రాంత ఎస్ఎస్ఎఫ్ సంయోజక్ కొండారెడ్డి, సహ సంయోజక్ తులసిసూర్యప్రకాశ్‌లతోపాటు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో నెల్లూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం విభాగ్‌లలోని 9 జిల్లాల నుండి జిల్లా ధర్మప్రచారకులు, 3 జిల్లాల పరియోజన ప్రముఖులు, 2 జిల్లాల నుంచి జిల్లా కన్వీనర్లు, సహ కన్వీనర్లు మొత్తం 105 మంది పాల్గొన్నారు.

## ఆదర్శ రైతు కసిరెడ్డి సంజీవరెడ్డి

**కరీంనగర్ :** సౌమ్యుడు, ఆత్మీయత, క్రమశిక్షణతో జీవనాన్ని కొనసాగించిన కసిరెడ్డి సంజీవరెడ్డి ఏప్రిల్ 6న మరణించారు. వారికి భార్య ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. అక్టోబరు, 1943లో కరీంనగర్ జిల్లా పచ్చునూరు గ్రామం,



వీణవంక మండలంలో జన్మించారు. విద్యాభ్యాసం కరీంనగర్‌లో కొనసాగిస్తున్నప్పుడు ఆర్ఎస్ఎస్‌తో, రామచంద్రమిషన్ సంస్థలతో పరిచయం. పదవీవిరమణ తర్వాత ఆదర్శ రైతుగా తుదిశ్వాసవరకు వ్యవసాయం కూడా చేశారు. వ్యవసాయ అనుబంధ రైతు కూలీలతో సమరసతో వ్యవహరించేవారు. అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ జీవితం చాలా నిరాడం బరంగా గడిపారు. గోదావరి ఖని జిల్లా ఏర్పడినప్పుడు సంఘ జిల్లా వ్యవస్థా ప్రముఖ్‌గా, కరీంనగర్ విభాగ్ వ్యవస్థాప్రముఖ్‌గా బాధ్యత నిర్వహిం చారు.

ఎల్లప్పుడు చిరునవ్వుతో ఉండేవారు. బాల స్వయంసేవక్ నుండి మొదలుకొని ప్రౌఢస్వయంసేవక్‌తో సులభంగా కలసిపోయే మనస్తత్వం వారిది. ధర్మపత్ని భారతిని రాష్ట్ర సేవికాసమితికి పరిచయం చేసి కరీంనగర్ జిల్లాలో మొట్టమొదటి శాఖను గోదావరిఖనిలో ప్రారంభింపజేశారు. భారతి సేవికా సమితికి జిల్లా కార్యవాహిక.

## వాడరేవులో సామూహిక సాగర హారతి



**చీరాల :** ఏప్రిల్ 12న బాపట్ల జిల్లా, చీరాలమండలం, వాడరేవు (సముద్ర తీర ప్రాంతం) గ్రామంలో పౌర్ణమి సందర్భంగా హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ తాడివలస దేవరాజు పర్యవేక్షణలో సామూహిక సాగర హారతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు ప్రధాన వక్తగా హిందూ చైతన్య వేదిక బాపట్ల జిల్లా సహ సంయోజక్ బండారు జ్వాలా నరసింహ పాల్గొని ప్రసంగిస్తూ హైందవ సనాతన ధర్మం, ప్రాచీనసంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు వాటి ఆనవాళ్లు ప్రారంభంలో ఎలాఉన్నవో ఇప్పటికీ అలాగేఉన్నవి. భారతదేశ వ్యాప్తంగా విలసిల్లుతున్న హిందూ నాగరికత, హిందూ జీవన విధానము లక్షల సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ చెక్కుచెదరలేదనేది వాస్తవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాడరేవు గ్రామ ధార్మిక జట్టు సంయోజక్ పవన్ కుమార్‌తోపాటు అనేకమంది కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. ★

# బాల జాగృతి

బాల భక్తులు

## సిరియాళుడు



సిరియాళుడు కాంచీపురానికి చెందిన వైశ్య ప్రముఖుడు చిరు తొండనంబి, తిరువెంగనాచి దంపతుల కుమారుడు. పరోపకారార్థమై తన శరీరమే దానమొనర్చిన శైవభక్తులలో అగ్రగణ్యుడు, నిత్యాన్నదానశీలి. చిరు తొండనంబికి ఒకరోజు ఒక శివయోగి కూడా కనిపించలేదు. సమీపంలోని శివాలయంలో వృద్ధదంపతుల (శివపార్వతులు)ను ఆహ్వానించాడు. ఏడు రోజులుగా చేస్తున్న నిరాహార వ్రతం విరమణకు యాగపశువుగా సుందరుడు, సంపూర్ణ ఆరోగ్యవంతుడైన బాలుడి మాంసం వండిపెట్టి, మీరూ తినాలని వృద్ధుడు షరతు పెట్టాడు. చిరుతొండనంబి దంపతులు దానిని అంగీకరించి, కుమారుడిని బలి ఇవ్వడానికి నిర్ణయించారు. మాయా జంగమదేవర ద్వారా ఆ సంగతి తెలిసినా సిరియాళుడు వెనుకాడలేదు. పంచాక్షరి జపిస్తున్న కుమారుడి తల తెగనరికి తొండనంబి అతిథులకు భోజనం సిద్ధం చేశారు. అయితే యజమాని కుమారుడు వస్తేనే భుజిస్తామనడంతో తొండనంబి దంపతులకు దిక్కుతోచలేదు. ఆ వృద్ధుని సూచన మేరకు వారు కుమారుడిని బిగ్గరగా పిలవగా, మరుక్షణమే సిరియాళుడు భోజన పాత్రలలోని శాకపాకాల నుంచి లేచి నిలిచాడు. నిజరూపంతో సాక్షాత్కరించిన పరమశివుడు వారు సశరీరంగా కైలాసానికి చేరేలా అనుగ్రహించాడు.

## కథ | వాగ్దానం - వాస్తవం

గౌరీపురంలో హేమంతుడు అనే ధనికుడు ఉండేవాడు.

అతనికి పెద్ద భవంతి, డబ్బు, బంగారం, వస్తువులు, వాహనాలు లెక్కలేనన్ని ఉండేవి.

అయితే దానధర్మాల విషయంలో మాత్రం అతను పరమ పిసినారి.

ఎవరైనా ఏదైనా సహాయం అడగటానికి వస్తే ఏవో సాకులు చెప్పి తర్వాత రమ్మనేవాడు. తర్వాత వెళితే మళ్లీ ఇంకేదో కారణం చెప్పేవాడు. అంతేగానీ పైసా కూడా ఇచ్చేవాడు కాదు. ఆ విధంగా హేమంతుడికి ఊర్లో చెడ్డపేరు వచ్చింది.

అదే ఊరిలో ప్రసన్నుడు అనే మరొక వ్యక్తి ఉండేవాడు. అతడు ధనవంతుడు కాకపోయినా ఉన్నంతలో ఇతరులకు తనకు తోచిన సాయం చేస్తుండేవాడు. అడిగినవారికి లేదనకుండా తృణమో పణమో ఇస్తుండటంతో ప్రసన్నుడిని అందరూ మెచ్చుకునేవారు.

ఇది చూసి హేమంతుడికి ఈర్ష్య కలిగింది. హేమంతుడు ఒక ఉపాయం ఆలోచించాడు. “కొంతకాలం ఆగండి. నేను నా ఆస్తి మొత్తాన్నీ ఈ ఊళ్లో బడి, గుడి కట్టించడానికి, దానధర్మాలకు ఇచ్చేస్తాను” అని అందరినీ పిలిచి చెప్పడం ప్రారంభించాడు. అయినా ఎవరూ పట్టించుకోలేదు.



## పద్యము

**నిండు నదులు పారు నిల్చి గంభీరమై**
**వెఱ్ఱివాగు పారు వేగబొర్లి**
**అల్పుడాడు రీతి నధికుండు నాడునా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**భావం :** ఓ వేమనా! గొప్ప నదులు నిదానంగానూ, గంభీరంగానూ ప్రవహించును. కానీ చిన్న వాగు, అతి వేగంగా గట్లుదాటి పొర్లి ప్రవహించును. అట్లే యోగ్యుడు నిదానంగా, గంభీరంగా మాట్లాడును. నీచుడు వాగుచూ ఉండును

## శ్లోకము

**శ్వః కార్య మద్య కుర్వీత**
**పూర్వాహ్ణేచ అపరాహ్ణికమ్**
**న హి మృత్యుః ప్రతీక్షేత**
**కృతం వ్యాప్యధవాకృతమ్**

**భావం :** రేపటి పనిని ఈరోజే చేయాలి. మధ్యాహ్నం చేయవలసిన పనిని ఉదయమే చేయాలి. ఆ పని చేశావా? లేదా? అని మృత్యువు వేచి ఉండదు కదా!

## జత పర చండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| సెరికల్చర్ | రేడియో ధార్మికత |
| రేడియోలజీ | ధ్వని |
| పోమాలజీ | వర్షపాతం |
| ఫొనెటిక్స్ | పండ్లు, పండ్ల తోటలు |
| హైటోలజీ | పట్టుపురుగులు |

**సమాధానాలు :** సెరికల్చర్–పట్టుపురుగులు; రేడియోలజీ–రేడియో ధార్మికత; పోమాలజీ – పండ్లు, పండ్ల తోటలు; ఫొనెటిక్స్–ధ్వని; హైటోలజీ–వర్షపాతం.

## శాస్త్రవేత్తలు

### మేఘానంద్ షా
### (1893-1956)



మేఘానంద్ భౌతికశాస్త్రంలో అనేక పరిశోధనలు చేశారు. మూలకాల ఉష్ణ అయనీకరణాన్ని జరిపి, దాని ద్వారా 'సాహా సమీకరణాన్ని' ప్రతిపాదించారు. దీన్ని నక్షత్ర భౌతికశాస్త్రంలో ముఖ్యమైందిగా, నక్షత్రాల వర్ణపట రచనలో కీలకమైందిగా భావిస్తారు. మేఘానంద్‌ను భారతీయ నదుల అనుసంధానకర్తగానూ పేర్కొంటారు. దామోదర్ నదీ లోయ ప్రమాణ ప్రణాళిక రచయిత ఈయనే. భారతదేశమంతా శాస్త్రీయ విజ్ఞాన సంస్థల ఏర్పాటుకు ఈయన ప్రణాళికలు రచించారు. దేశ ఆర్థిక ప్రణాళికకు శాస్త్రీయ దృక్పథాన్ని జోడించి, దేశాభివృద్ధికి పాటు పడాలని సూచించారు.

## జనరల్ నాలెడ్జ్

1. సముద్రాల లోతును కనుగొనటానికి ఉపయోగించే పరికరాన్ని ఏమంటారు?
2. వ్యావహారిక భాషా పితామహుడు అని ఎవరిని పిలుస్తారు?
3. ఐ.పి.ఎల్.ను విస్తరించండి?

సమాధానాలు : 1. పాథో మీటర్; 2. గిడుగు రామ్మూర్తి; 3. ఇండియన్ ప్రీమియర్ లీగ్.



ప్రసన్నుడు మాత్రం ఎప్పటిలాగానే అందరికీ సాయం చేస్తూ బడికి వెళ్లే పేదపిల్లలకు పలకలు, బలపాలు ఉచితంగా ఇవ్వసాగాడు. అలాగే గుడికి వెళ్లే భక్తులకు ఉచితంగా ప్రసాదాలు పంచిపెట్టసాగాడు.

ఒకరోజు ప్రసన్నుడికి ఊర్లో ఘనసన్మానం జరిగింది. "నా ఆస్తిని బడికి, గుడికి ఇస్తానంటే నాకు గాక ఇతనికి సన్మానం చేస్తారా?" అని హేమంతుడు అందరినీ అడిగాడు.

"మీరు ఎప్పుడో ఇస్తానంటున్నారు. ఆయన ఇప్పుడే ఇస్తున్నారు. అదీ తేడా" అన్నారు ప్రజలు. దాంతో తన తప్పు తెలుసుకుని అప్పటి నుంచి ఉదారంగా ఉండసాగాడు హేమంతుడు. ★

## మెదడుకు మేత

అడ్డగోడమీద చెంబు, తోసినా ఇటుపక్క పడదు. అటు పక్క పడదు?

జవాబు : ఆబోతు మూపురం


## మంచిమాట

స్నేహాన్ని నటించే మోసగాడికన్నా ద్వేషాన్ని వెలిగక్కే శత్రువు మేలు



# వారఫలాలు

**21-27 ఏప్రిల్ 2025**




సింహంభట్ల సుబ్బారావు

6300674054


**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

సమాజంలో పలుకుబడి పెరుగుతుంది. ఇంతకాలంపడిన ఆర్థిక ఇబ్బందులు తీరతాయి. రావలసిన డబ్బు అందుతుంది. కుటుంబ సభ్యులు మీపై మరింత ప్రేమ చూపుతారు. వివాహాది శుభకార్యాలు నిర్వ హిస్తారు. ఆరోగ్యం కొంత మెరుగుదల. రాజకీయవేత్తలు, కళాకారులు అనుకున్న అవకాశాలు సాధిస్తారు. రచయితలు మంచి గుర్తింపు పొందుతారు. 25,26 తేదీల్లో స్నేహితులతో తగాదాలు. పంచముఖ ఆంజనేయ స్తోత్రాలు పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

సమాజంలో విశేష గౌరవం పొందుతారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. వ్యాపారులు మరింత లాభాలు అందుకుంటారు. ప్రారంభంలో కొంత నత్తనడకన సాగినా క్రమేపీ పుంజుకుంటాయి. ఉద్యోగులకు కొన్ని మార్పులు. పైస్థాయి వారి నుంచి అనుకూల సందేశం. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు నూతనోత్సాహం.క్రీడాకారులు అనుకున్నది సాధిస్తారు. 21,22 తేదీల్లో స్నేహితులతో తగాదాలు. విష్ణుసహస్రనామ పారాయణం చేయండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం. దూరప్రాంతాల నుంచి శుభవార్తలు అందుతాయి. పరిచయాలు పెరుగుతాయి. కుటుంబంలో అందరి ఆదరణ పొందుతారు. వ్యాపారులు క్రమేపీ లబ్ధి పొందుతారు. ఉద్యోగులకు ప్రత్యేక హోదాలు రాగలవు. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు అంచనాలు నిజం కాగలవు. రచయితలు, క్రీడాకారులకు శుభవార్తలు. 22,23 తేదీల్లో వృథాఖర్చులు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

విద్యార్థులకు ఆశాజనకంగా ఉంటుంది. ఆస్తుల వ్యవహారాలలో చిక్కులు తొలగి లబ్ధి పొందుతారు. కుటుంబంలో పెద్దల సూచనలు, సలహాలు పాటిస్తారు. కొత్త పెట్టుబడులకు అనుకూల సమయం. ఉద్యోగులు అంచనాలు నిజం చేసుకుంటారు. పారిశ్రామిక వేత్తలు, కళాకారులకు మరింత ఉత్సాహం. రచయితలకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 24,25 తేదీలలో బంధువులతో తగా దాలు. ఆరోగ్యభంగం. గణేశ్ స్తోత్రాలు పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

సమాజంలో పలుకుబడి పెరుగుతుంది. వివాహయత్నాలు కలిసివస్తాయి. వ్యాపారాలలో అనుకూలమైన పరిస్థితులు ఉంటాయి. లాభాలవైపు సాగుతారు. ఉద్యోగులకు సమస్యలు తీరి మనశ్శాంతి చేకూరుతుంది. రాజకీయవేత్తలకు కొత్త ఆశలు. కళాకారులు, క్రీడాకారులు సమర్థతను చాటుకుంటారు. 24,25 తేదీలలో దూరప్రయాణాలు. ఆరోగ్య సమస్యలు. శ్రీరామస్తోత్రాలు పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

రావలసిన సొమ్ము అందుకుంటారు. బంధువుల మధ్య వివాదాలు సర్దుబాటు కాగలవు. వ్యాపారులకు అనుకున్న లాభాలు దక్కుతాయి. పెట్టుబడులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులకు హోదాలు ఉత్సాహాన్నిస్తాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు అప్రయత్న కార్యసిద్ధి. రచయితలకు శుభవార్తలు. 26,27 తేదీల్లో వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. రాఘవేంద్రస్వామి స్తోత్రాలు పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

కుటుంబంలో కొన్ని వేడుకలు నిర్వహణలో బిజీగా గడుపుతారు. వ్యాపారులకు ఊహించని లాభాలు అందుతాయి. కొత్త ఒప్పందాలు చేసుకుంటారు. ఉద్యోగులకు కోరుకున్న మార్పులు ఉండవచ్చు. పారిశ్రామికవేత్తలకు ఒత్తిడులు తొలగుతాయి. క్రీడాకారులు, పరిశోధకుల యత్నాలు సఫలం. 21, 22 తేదీలలో అనారోగ్యం. కుటుంబంలో ఒత్తిడులు. శివారాధన మంచిది.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

గృహ నిర్మాణయత్నాలు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. నిరుద్యోగులకు అనుకూల ఫలితాలు రావచ్చు. భూముల క్రయవిక్రయాల సొమ్ము సమకూరుతుంది. ఉద్యోగులు కొత్త హోదాలు. విధి నిర్వహణలో ఆటంకాలు అధిగ మిస్తారు. రాజకీయ వేత్తలు, కళాకారులకు ప్రోత్సాహం. రచయితలకు నూతనోత్సాహం. 23, 24 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం.ఆదిత్య హృదయం పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

అనుకున్న కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురవుతాయి. శారీరక రుగ్మతలు కొంత ఇబ్బంది పెట్టవచ్చు. వ్యాపారులకు నిరాశాజనకం. ఉద్యోగులకు బాధ్యతలు మరింత పెరుగుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులకు సమస్యలు తప్పకపోవచ్చు. క్రీడాకారులు, రచయితల యత్నాలు ముందుకు సాగవు. 22,23 తేదీల్లో శుభవార్తలు. ఆకస్మిక ధనలబ్ధి. వాహనయోగం. అన్నపూర్ణాష్టకం పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

ఆశించిన సొమ్ము అంది అవసరాలు తీరతాయి. శుభకార్యాలు జరుగుతాయి. వ్యాపారులు అనుకున్న లాభాలు రాబట్టుకుంటారు. పెట్టుబడులు ఊహించని విధంగా అందుతాయి. ఉద్యోగులు ఎంతటి బాధ్యత అప్పగించినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. పారిశ్రామిక, రాజకీయవేత్తలు సత్తా చాటుకుంటారు. కళాకారులు, క్రీడాకారుల సేవలు విస్తృతమవుతాయి. 26,27 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. అప్పులు చేస్తారు. శివాష్టకం పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

సోదరుల నుంచి సమస్యలు తీరి ఉపశమనం పొందుతారు. నూతన పెట్టుబడులు అందుకుంటారు. ఉద్యోగులకు అనుకున్న హోదాలు రాగలవు. రాజకీయవేత్తలు, కళాకారులకు అవకాశాలు పెరుగుతాయి. రచయితలు అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. 21,22 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. ఇంటిలో అకారణ వైరం. హనుమాన్ ఛాలీసా పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

విద్యార్థులు మరిన్ని అనుకూల ఫలితాలు సాధిస్తారు. తండ్రి తరఫు నుంచి ధనలాభం. కుటుంబంలో మీ ప్రతిభను అంతా గుర్తిస్తారు. సంతానపరంగా ఇబ్బందులు తొలగుతాయి. వ్యాపారాలు క్రమేపీ లాభించి వృద్ధి. భాగస్వాములతో తగాదాల పరిష్కారం. ఉద్యోగులకు కోరుకున్న హోదాలు. క్రీడాకారులు, పరిశోధకుల కృషిఫలిస్తుంది. 24,25 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. స్వల్పఅనారోగ్యం. శ్రీ రామరక్షా స్తోత్రాలు పఠించండి.

# పదరసం - 510

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | ■ | 4 | | 5 | |
| | ■ | | ■ | 6 | | | ■ | | ■ |
| 7 | | | | | ■ | 8 | | | 9 |
| ■ | ■ | | ■ | 10 | | | ■ | ■ | |
| 11 | | ■ | 12 | | ■ | | ■ | 13 | ■ |
| | ■ | 14 | ■ | ■ | 15 | | | | |
| 16 | | | | 17 | ■ | | ■ | | ■ |
| | ■ | | ■ | | ■ | 18 | 19 | | 20 |
| 21 | 22 | ■ | 23 | | 24 | ■ | | ■ | |
| ■ | 25 | | | ■ | 26 | | | | |

## ఆధారాలు

**అడ్డం**

1) అభిప్రాయభేదాలు, మనస్పర్థలు (5)
4) చిత్రం, బొమ్మ (4)
6) అటునించి వచ్చిన పెద్ద అల (3)
7) ఇతరులకు పనులు అప్పగించు (5)
8) చేయడం కుదరదు (4)
10) ఇవి తీరినవాడంటే మంచి అనుభవజ్ఞుడు (3)
11) దీనిలో పడటమంటే సరైన మార్గంలో ఉన్నట్లు (2)
12) దీనిని చేత్తో పట్టుకు వెళ్లడమంటే ఉపాధికోసం మరో ప్రాంతానికి వెళ్లడం(2)
15) శిరోరత్నం, గొప్పదైనది (5)
16) సరస్వతీనది ఇలాప్రవహిస్తూ ఉంటుంది (5)
18) తిరగబడ్డ కష్టాలు (4)
21) ఇంటగెలిచి ఇక్కడ గెలవాలట (2)
23) ఇళ్లలో దుస్తులు, పుస్తకాలు, డబ్బు దాచేచోటు (3)
25) మోసపు ఎత్తుగడ (3)
26) ప్రవర్తన (5)

**నిలువు**

1) రేపటికోసం దాచుకోవడం (3)
2) కొరబోవు (4)
3) బంధుత్వాలు సరిగాలేవు (5)
4) ఇలాచేసి చెప్పడమంటే ఉన్నవి లేనివి కల్పించి చెప్పడం (8)
5) చెదరిన వదంతి (3)
9) అత్త మీద కోపం దీనిమీద చూపడమని సామెత (2)
11) కుజుడు సరిగాలేడు (5)
13) బాగా డబ్బుకలవాడు (4)
14) భారతీయ మతాల ప్రకారం ....అంటే మోక్షం(3)
17) బూడిద (3)
19) తాతమ్మ (3)
20) ఇంటి నిర్మాణానికి వాడేది (3)
22) ఒక రత్నం తలక్రిందులైంది (2)
23) తలుపులు మొదలైన వాటికి వేసే తాళం (2)
24) వర్షం (2)

## పదరసం - 509 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ[1] | తి | ధీ[2] | దే | వో | భ[3] | వ | ■ | ■ | ట[4] |
| ల్లా | ■ | ర | ■ | ■ | ద్ర | ■ | బా[5] | ధ | లు |
| ట[6] | సా | ట | బా[7] | ■ | కా[8] | లా | ప | ■ | సా |
| ప్పా | ■ | ■ | జా[9] | వ | ళి | ■ | తు[10] | బ్ర[11] | కు |
| ■ | చిం[12] | దు | లు | ■ | ■ | ఛీ[13] | ■ | హ్మ | ■ |
| ■ | ద | ■ | ■ | నా[14] | టు | ■ | క్కి[15] | చె | లి |
| చి[16] | ర | స్థా | యి[17] | గా | ■ | ల[18] | ■ | ము | ■ |
| ■ | వం | ■ | బా | ■ | వ[19] | డ్డూ | పో[20] | డు | గు[21] |
| ఆ[22] | ద | రా | బా | ద[23] | ర | ■ | దు | ■ | రు |
| ■ | ర | ■ | ■ | రి | ■ | రు[24] | గు | దు | ప |

సినిమా

# జాక్, వీడికి చాలానే 'క్రాక్!'



**సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ చిత్రాలు యువతను ఆకట్టుకున్నాయి. కథగా చెప్పుకోవడానికి ఏమీ లేకపోయినా... ఎంటర్‌టైన్‌మెంట్ బేస్‌తో రూపుదిద్దుకున్న ఆ సినిమాలతో అతనికి మంచి గుర్తింపు వచ్చింది. కమర్షియల్ హీరోగానూ పేరొచ్చింది. దాంతో అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి. వాటిలోంచి సెలెక్టివ్‌గా ఎంపిక చేసుకుని ముందుకు సాగుతున్నాడు. అలా ఇటీవల జనం ముందుకు వచ్చిన సినిమా జాక్. ప్రముఖ నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్... బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో దీనిని నిర్మించారు. వరుస విజయాలతో ఊపు మీద ఉన్న సిద్ధు జర్నీకి జాక్ ఫలితం ఊహించని బ్రేక్ వేసింది.**

**కథ విషయానికి వస్తే...** తల్లిలేని పిల్లాడు పాబ్లో నెరూడా (సిద్ధు జొన్నలగడ్డ). ఇది చిలీ దేశానికి చెందిన కవి, రాజకీయ నాయకుడి పేరు. అతని రచనల ప్రభావం కారణంగా హీరో తల్లి తన కొడుక్కి ఆ పేరు పెడుతుంది. చిన్నప్పట్నించి పాబ్లో వేలు పెట్టని రంగం ఉండదు. అన్నింటిలోనూ చేతులు పెట్టి, చివరకు తనవల్ల కాదని తప్పుకుంటూ ఉంటాడు. అతని గురువులు కూడా ఓ నమస్కారం పెట్టేస్తారు. కానీ అతని తల్లికి మాత్రం కొడుకు అందరూ గుర్తించేంత గొప్పవాడు అవుతాడనే నమ్మకం ఉంటుంది. ఒకరోజున కొడుకును స్కూటర్ మీద ఎక్కించుకుని బజారు వచ్చిన ఆమె టెర్రరిస్టుల దాడిలో హఠాన్మరణం చెందుతుంది. తల్లి ప్రాణాలను కాపాడుకోలేకపోయాననే బాధ పాబ్లోను వేధిస్తుంది. దాంతో పెద్దయ్యాక తల్లిలాంటి దేశాన్ని ఉగ్రవాదుల బారి నుంచి కాపాడుకోవాలని అనుకుంటాడు. అందుకోసం రాలో చేరటానికి ప్రయత్నిస్తాడు. ఇంటర్వ్యూకూ వెళతాడు. అయితే... అతనికి ఉద్యోగం వచ్చేలోపే వ్యక్తిగత స్థాయిలో కొందరు ఉగ్రవాదులు ఈ దేశంలో అరాచకం సృష్టిస్తున్నారని తెలుసుకుంటాడు. రా కంటే ముందు తనే రంగంలోకి దిగి వారి కుట్రను భగ్నం చేయాలని పాబ్లో భావిస్తాడు. మరోపక్క ఉగ్రవాదుల కుట్రకు సంబంధించిన సమాచారం అందడంతో 'రా'కు చెందిన ఉన్నతాధికారి మనోజ్ తన టీమ్‌తో వేట మొదలుపెడతాడు. ఇటు అధికారికంగా మనోజ్, అటు అనధికారికంగా పాబ్లో ఉగ్రవాదులను ఎలా ఎదుర్కొన్నారు? ఆ క్రమంలో ఎలాంటి పొరపాట్లు జరిగాయి? చివరకు ఉగ్రవాదుల కుట్రను వీరు ఎలా భగ్నం చేశారు? అనేది ఇందులోని ప్రధానాంశం.

డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ చిత్రాల కథలతో పోల్చితే... ఇది చాలా మంచి కథ. హీరోకు ఓ సామాజిక బాధ్యతను అప్పగించాడు దర్శకుడు. కానీ దీనిని కామెడీ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కించాలని అతను భావించడంతో ఆ సీరియస్‌నెస్ గాలికి కొట్టుకుపోయింది. దేశాన్ని రక్షించాలనే తపనతో హీరో రా అధికారులనే టార్గెట్ చేయడం, వారిని కీలుబొమ్మలుగానూ, చేతగాని వారుగానూ చూపడంతో ఈ వ్యవస్థ మీద ప్రేక్షకులకు గౌరవం కలగని పరిస్థితి ఏర్పడింది. హీరోను ఎలివేట్ చేయడం కోసం రా అధికారులను బఫూన్స్‌గా దర్శకుడు భాస్కర్ మార్చేశాడు. హీరో దుందుడుకు చర్యల కారణంగా అతను ఎలివేట్ కాకపోగా, రా అధికారులతోనూ ప్రేక్షకులు కనెక్ట్ కాలేని పరిస్థితి ఏర్పడింది.


కేవలం వినోదాన్ని అందించి ఊరుకోకుండా... ఓ చక్కని సందేశాన్ని కూడా 'జాక్'తో అందించాలనుకున్న దర్శకుడు భాస్కర్ ప్రయత్నం నెరవేరలేదు. తన కొడుకు ఏం చేస్తున్నాడో తెలుసుకోవడం కోసం హీరో తండ్రి ఓ ప్రైవేట్ డిటెక్టివ్‌ను ఆశ్రయించడం, ఆ డిటెక్టివ్ ఏజెన్సీ నిర్వాహకుడి కుమార్తె రంగంలోకి దిగడం, ఆమెతో హీరో సాగించే ప్రేమాయణం ఇవన్నీ ప్రేక్షకులకు వినోదాన్ని అందించకపోగా చికాకును కలిగిస్తాయి. ఈ ఎపిసోడ్స్‌ను కథలో బలవంతంగా చొప్పించినట్టు అయ్యింది. తల్లిని కోల్పోయిన కొడుకుకు, అతని తండ్రికి మధ్య ఉండాల్సిన బంధాన్ని కూడా దర్శకుడు అంత ఎఫెక్టివ్‌గా చూపించలేకపోయాడు. టిల్లు పాత్రతో వరుసగా రెండు విజయాలను అందుకున్న సిద్ధు అందులోంచి పూర్తి స్థాయిలో బయటకు రాలేదేమో అనిపిస్తోంది. పాబ్లో నెరూడా పాత్రను అప్పుడప్పుడూ టిల్లు ఆవహించినట్టుగా ఉంది. ఇటు హీరో, అటు డైరెక్టర్ ఎవరికి వారు తమ డామినేషన్‌ను చూపించుకునే ప్రయత్నం చేశారేమో అనిపిస్తోంది.

నటీనటుల విషయానికి వస్తే సిద్ధుకు ఇలాంటి పాత్రలు చేయడం నల్లేరు మీద బండి నడకే. అలానే ఈ పాత్రనూ చేసేశాడు. యాక్షన్ ఎపిసోడ్స్‌ను కాస్తంత కొత్తగా చూపించే ప్రయత్నం చేశారు. విశ్రాంతికి ముందు వచ్చే ఫైట్‌లో హిందీ పాటను పెట్టడం బాగుంది. చిన్న చిన్న పాత్రలు చేసి 'బేబి'తో ఓవర్ నైట్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య ఆ తర్వాత నటించిన 'లవ్ మీ'తో హిట్ అందుకోలేకపోయింది. ఇప్పుడీ సినిమా కూడా అదే బాట పట్టింది. ఇలాంటి అర్థం పర్థం లేని పాత్రలు చేయడం వల్ల ఆమె కెరీర్ గ్రాఫ్ పడిపోయే ఆస్కారం ఉంది. ఇతర ప్రధాన పాత్రలను ప్రకాశ్‌రాజ్, సుబ్బరాజు, నరేశ్, బిందు చంద్రమౌళి, బ్రహ్మాజీ, సంజయ్ స్వరూప్, రవిప్రకాశ్, రాహుల్ దేవ్ తదితరులు పోషించారు. ఇంతమంది పేరున్న వారు చేసినా... ఎవరిదీ అంత చెప్పుకునే పాత్ర కాదు.


సురేశ్ బొబ్బిలి, అచ్చు రాజమణి స్వరాలు సమకూర్చిన ఈ సినిమాకు సామ్ సీ.ఎస్. నేపథ్య సంగీతం అందించాడు. ఎడిటింగ్, ఫోటోగ్రఫీ బాగానే ఉన్నాయి. కానీ కొత్తదనం లేని కథ, ఆసక్తి కలిగించని కథనం... ట్యాగ్ లైన్‌కు తగ్గట్టు హీరో పాత్ర క్రాక్‌గా ప్రవర్తించడంతో సినిమా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. సిద్ధు తన తదుపరి చిత్రాన్ని స్టైలిస్ట్ నీరజ కోన డైరెక్షన్‌లో చేస్తున్నాడు. తెలుసు కదా అనే ఆ ముక్కోణ ప్రేమకథా చిత్రమైనా హిట్ అవుతుందేమో చూడాలి!

**అరుణ** : సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




వెల : ₹.300/-




వెల : ₹.300/-




వెల : ₹.100/-




వెల : ₹.160/-




వెల : ₹.200/-




వెల : ₹.499/-




వెల : ₹.300/-




వెల : ₹.120/-




వెల : ₹.300/-




వెల : ₹.180/-




వెల : ₹.350/-




వెల: PB ₹.550/-



వెల :₹.450/-



వెల : ₹.549/-



వెల : ₹.150/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722.

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 26

# GPRDCH

## G. PULLA REDDY DENTAL COLLEGE & HOSPITAL

**(Sponsored & Managed by GUNAMPALLI PULLA REDDY CHARITIES TRUST)**

Recognized by Dental Council of India & Govt. of India
Affiliated to Dr. N.T.R. University of Health Sciences, A.P.
Accredited by NAAC-B+ Grade of UGC

D.No. 4-181/2, G.P.R.Nagar, Nandyal Road, Kurnool - 518 007.
Ph: 08518 - 274074, 273360 & Fax No. 08518 - 273360



- **The college offers under Graduation (BDS) & Post Graduation Programmes**

**Annual Intake in Post Graduation :**

**Dept. of Orthodontics and Dentofacial Orthopaedics : 3**
**Dept. of Conservative Dentistry & Endodontics : 6**
**Dept. of Prosthodontics and Crown & Bridge : 3**
**Dept. of Periodontology : 3**
**Dept. of Oral Pathology & Microbiology : 3**
**Dept. of Oral Medicine and Radiology : 2**
**Dept. of Pediatric & Preventive Dentistry : 3**

- **Highly experienced full time faculty**
- **Well equipped ultra modern sophisticated laboratories**
- **Separate Hostel Blocks for Boys & Girls**

**Sri P. SUBBA REDDY**
Chairman / Secretary
G. Pulla Reddy Educational Institutions

**Dr. Y. MURALIDHAR REDDY**
Principal
G. Pulla Reddy Dental College & Hospital

Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyd-01